

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

ప్రజాసేవకులు,
దోపిడీదారుల మధ్య
## పోరాటం
- తణుకు ప్రజాగళం సభలో చంద్రబాబు

4

ఎదిరించే వాడు లేకపోతే
బెదిరించేవాడిదే రాజ్యం
- నిడదవోలు సభలో పవన్ కల్యాణ్

తుఫాన్‌లను మించిన
విపత్తు జగన్ పాలన
- పురందేశ్వరి

5

# మూడు పార్టీల సింహగర్జన ఇది
# జైత్రయాత్ర ఖాయమే! ... జయం మనదే!



నిడదవోలు ప్రజాగళం సభలో చంద్రబాబు ఉద్ఘాటన

- జగన్ సింగిల్‌గా రావడం లేదు...శవాలతో వస్తున్నాడు
- దుర్మార్గ పాలన పోవాలి... ఎన్డీఏ పాలన రావాలి
- కూటమి ప్రభుత్వం వచ్చాక సంపద సృష్టించి ప్రజలకు పంచుతాం
- నిజ జీవితంలోనూ పవన్ హీరోనే
- సూపర్-6ను సూపర్-10గా మారుస్తాం
- జగన్ గొడ్డలి వేటుకు ప్రతి ఒక్కరూ బలయ్యారు
- రాష్ట్రాన్ని పాలించేది జగన్, మరో నలుగురు రెడ్లే
- విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల రెడ్డి, పెద్దిరెడ్డి... బాగుపడిందీ ఈ నలుగురే
- సైకిల్‌కు అడ్డొస్తే తొక్కుకుంటూ పోతుంది..
- పగలగొట్టాలని చూస్తే గ్లాస్ పదునెక్కుతుంది
- బురద వేయాలని చూస్తే కమలం వికసిస్తుంది

- వివరాలు 2 పేజీలో..

## భువనమ్మ పరామర్శ... కొండంత భరోసా!



- 194 కుటుంబాలకు అండగా నిలిచిన భువనమ్మ
- గతేడాది అక్టోబర్ 25న చంద్రగిరిలో ప్రారంభమైన నిజం గెలవాలి
- ఇప్పటికి 8,478 కి.మీ. మొత్తం ప్రయాణం 9,080 కి.మీ
- ప్రతి కార్యకర్త కుటుంబాన్ని నేరుగా కలిసి, వారిని ఓదార్చుతున్న భువనమ్మ
- 13న తిరువూరులో ముగియనున్న నిజం గెలవాలి

- వివరాలు 7 పేజీలో..



## సంక్షేమంపై చర్చకు మేం రెడీ...
# జగన్ సిద్ధమా?
### సవాల్ విసిరిన యువనేత లోకేష్

- అడ్డగోలు అబద్ధాలు చెప్పడంలో జగన్‌ది పీహెచ్‌డీ
- చంద్రబాబు వస్తే పెట్టుబడులు... జగన్ వస్తే దాడులు!

6

ముస్లిం సోదరులకు
చంద్రబాబు, అచ్చెన్నాయుడు
## రంజాన్ శుభాకాంక్షలు

5



## జగన్ అంటే
అబద్ధాల పుట్ట
దోపిడీల దిట్ట
నేరాల దుష్ట
మోసాల భ్రష్ట
ఏపీకి అరిష్ట
- గురజాల

## హైకోర్టు తప్ప అన్నింటినీ జగన్ తాకట్టు పెట్టారు!

10 లో

## అభివృద్ధి అంటే 'మంగళగిరి మోడల్' అనేలా చేసిచూపిస్తా!

9 లో

## పోలీసు స్టేషన్‌పై దాడి చేస్తే పెట్టీ కేసులా
సీఈఓకు టీడీపీ సీనియర్ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమా ఫిర్యాదు

- వివరాలు 11 పేజీలో..

## పేదల ఆరోగ్యంతో జగన్‌రెడ్డి చెలగాటం
- ఆనంద్ సూర్య

- వివరాలు 11 పేజీలో..

## జగన్‌రెడ్డి లూటీతో ప్రజలపై రూ.27,442 కోట్ల భారం
- బ్రహ్మం

- వివరాలు 13 పేజీలో..

చైతన్యరథం

## మూడు పార్టీల సింహగర్జన ఇది

# జయం మనదే!

## నిడదవోలు ప్రజాగళం సభలో చంద్రబాబు ఉద్ఘాటన

- జగన్ సింగిల్‌గా రావడం లేదు...శవాలతో వస్తున్నాడు
- దుర్మార్గ పాలన పోవాలి...ఎన్డీఏ పాలన రావాలి
- కూటమి ప్రభుత్వం వచ్చాక సంపద సృష్టించి ప్రజలకు పంచుతాం
- నిజ జీవితంలోనూ పవన్ హీరోనే
- సూపర్-6ను సూపర్-10గా మారుస్తాం
- జగన్ గొడ్డలి వేటుకు ప్రతి ఒక్కరూ బలయ్యారు
- రాష్ట్రాన్ని పాలించేది జగన్, మరో నలుగురు రెడ్లే
- విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జలరెడ్డి, పెద్దిరెడ్డి...బాగుపడిందీ ఈ నలుగురే
- సైకిల్ కు అడ్డొస్తే తొక్కుకుంటూ పోతుంది..
- పగలగొట్టాలని చూస్తే గ్లాస్ పదునెక్కుతుంది
- బురద వేయాలని చూస్తే కమలం వికసిస్తుంది



నిడదవోలు (చైతన్యరథం): నిడదవోలు ప్రజల స్పందన చూస్తే..గెలుపు ఖాయమనిపిస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో బుధవారం రాత్రి జరిగిన ప్రజాగళం సభలో జనసేనాని పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పాల్గొన్నారు. వేలాదిగా జనం పోటెత్తిన ఈ సభలో చంద్రబాబు మాట్లాడుతూ ప్రజలను చైతన్యం చేయడానికి వారాహి బయలుదేరింది.. మూడు పార్టీల తరపున సింహగర్జన మొదలైంది.. ప్రజాగళం వినిపిస్తాం.. జయం మనదే అన్నారు. నిడదవోలు సభకు హాజరైలన జనవాహినిని చూస్తే జగన్ రెడ్డికి నిద్రపట్టక గుండె పగిలిపోవడం ఖాయం. జగన్ రెడ్డిని ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కూటమిని అడ్డుకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నించి సైకిల్‌ను అడ్డుకుంటే తొక్కుకుంటూ పోతాం. గ్లాసును పగలగొట్టాలని చూస్తే గాజు గ్లాసు జగన్ రెడ్డి గుండెల్లో గుచ్చుకుంటుంది. కమలానికి బురద అంటించాలని చూస్తే..వికసిస్తుంది.. ఆ బురద జగన్ రెడ్డికే అంటుకుంటుంది. మూడుపార్టీల కూటమిగా ఏర్పడింది రాష్ట్ర భవిష్యత్తు కోసమే. 2014 లోనూ కలిసి పోరాడాం. ఎన్డీఏకు బేషరతుగా మద్దతు ఇచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్. కూటమి కాంబినేషన్ సూపర్ హిట్. మేం అధికారం కోసం కలవలేదు. పవన్ కళ్యాణ్ వృత్తిపరంగా కోట్లాది రూపాయల ఆదాయాన్ని వదులుకుని మీ కోసం వచ్చారు. సినిమాల్లో హీరోలను చూశాను. కానీ, పవన్ కళ్యాణ్ నిజజీవితంలో హీరో. ఆయనను వైసీపీ నేతలు వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. అక్రమ కేసులు పెట్టారు. కానీ ఏనాడు మడమ తిప్పలేదు. ఆటుపోట్లు అలవాటు లేకపోయినా ఎంతో శ్రమించి మీ కోసం నిలబడ్డాడని చంద్రబాబు కొనియాడారు.

### రాష్ట్రాన్ని గాడిలో పెడతాం

కూటమి అభ్యర్థులుగా రాజమండ్రి పార్లమెంటుకు పురందేశ్వరీ, నిడదవోలు ఎమ్మెల్యేగా కందుల దుర్గేష్ లు నిలబడ్డారు. వారిని ఆశీర్వదించండి. నిడదవోలులో ఈ ఎలక్షన్ కు తెలుగుదేశం పార్టీ సింబల్ లేదు. అయినా మేం వారికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం. 2014 కూటమిలో కంటే నేడు తక్కువ సీట్లతో బీజేపీ పోటీ చేస్తోంది. జెండాలు వేరైనా అజెండా ఒక్కటే. అభివృద్ధి, సంక్షేమమే మా అజెండా. తెదేపా సింబల్ లేదని అధైర్యపడవద్దు. ఇతర నియోజకవర్గాలలో జనసేన, బీజేపీ సింబల్స్ లేవని అధైర్యపడొద్దు. అధైర్యం చెందితే మనకే నష్టం. గాడితప్పిన పరిపాలనను దారిలో పెట్టే శక్తి, యుక్తి ఎన్డీఏ కూటమికి మెండుగా ఉంది. నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 కి భారతదేశం ప్రపంచంలోనే సూపర్ పవర్‌గా నిలవబోతోంది. ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థల్లో దేశం ఒకటో, రెండో స్థానాల్లో ఉండబోతుంది. అటువంటి తరుణంలో ఆంధ్రప్రదేశ్ కూడా వెనకబడకూడదు. దేశంతో పాటు రాష్ట్రం కూడా సూపర్ పవర్ గా ఎదగాలి. అందుకు మీరందరి సహకారం కావాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### అందరూ బాధితులే

జగన్ రెడ్డి గొడ్డలి వేటుకు రాష్ట్రంలో బలవ్వని వర్గం లేదు. రైతులు ఎంతో ఆవేదనలో ఉన్నారు. కాలువల్లో పూడికలు తీయలేదు. దీంతో గత ఐదేళ్లలో రాష్ట్రంలో వచ్చిన వరదల్లో రైతులు పంటలు కోల్పోయారు. దేశంలోనే రైతులు అప్పులు ఎక్కువ ఉన్న రాష్ట్రంగా ఏపీని దిగజార్చారు. కౌలు రైతుల ఆత్మహత్యలో రెండో స్థానం, రైతుల ఆత్మహత్యల్లో మూడో స్థానంలో ఉండటం బాధాకరం. యువతకు ఉద్యోగాలు లేవు. డీఎస్సీ ఇవ్వలేదు. జాబ్ కేలండర్ ఇవ్వలేదు. యువతకు జాబ్ రావాలంటే కూటమి గెలవాలి. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే చేస్తాం. ఆడబిడ్డలు కుటుంబాలను నడిపించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరలు, కరెంటు ఛార్జీలు పెరిగాయి. ఐదేళ్లలో తెలుగుదేశం ప్రభుత్వం కరెంటు ఛార్జీలు పెంచలేదు. కానీ నేడు జగన్ హయాంలో బాదుడే బాదుడని చంద్రబాబు దుయ్యబట్టారు.

### బాంబులకే బయపడలేదు..

జగన్ రెడ్డి అహంకారి. వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేస్తే ఆయనను సమర్థించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. నేను అనుకుని ఉంటే 2019 కి ముందు జగన్ రెడ్డి పాదయాత్రలో ఒక్క అడుగు వేసేవాడే కాదు. కానీ, నేడు జగన్ రెడ్డి ప్రతిపక్ష నాయకులను అడ్డుకుంటున్నారు. పవన్ కళ్యాణ్‌ని విశాఖకు రానివ్వలేదు. మా జీవితంలో చూడనన్ని కేసులు పెట్టారు. నా జీవితంలో బాంబులకే బయపడలేదు. అలాంటిది అక్రమ కేసులకు బయపడతానా? జగన్ రెడ్డి సింగిల్ గా వస్తున్నానని చెబుతున్నాడు. సింగిల్ గా కాదు.. జగన్ రెడ్డి శవాలతో వస్తున్నాడు. 2014 లో తండ్రిలేని బిడ్డనంటూ వచ్చాడు. 2019లో బాబాయి లేని బిడ్డనంటూ వచ్చాడు. నేడు వృద్ధులకు పింఛన్లు ఇవ్వకుండా వారు చనిపోతే వారిని అడ్డంపెట్టుని వస్తున్నాడు. శవరాజకీయాలు చేసి లబ్ధి పొందాలనుకుంటున్నాడని చంద్రబాబు విమర్శించారు.

### సొంత పార్టీ ఎమ్మెల్సీలే పారిపోతున్నారు

జగన్ రెడ్డిని చూసి అందరూ పారిపోతున్నారు. ఆయన పార్టీ శాసనమండలి సభ్యులు నాలుగేళ్ళ పదవీకాలం ఉన్నా బయటకు వస్తున్నారు. మాకు రాష్ట్ర భవిష్యత్తు ముఖ్యమంటూ మనతో కలుస్తున్నారు. ఎమ్మెల్సీ ఇక్బాల్, రామచంద్రయ్య, వంశీకృష్ణ లాంటి వారు బయటకు వచ్చారు. ఐదు కోట్ల ఆంధ్రలను సర్వనాశనం చేసి ఈ రాష్ట్రంలో బాగుపడిన వ్యక్తి కేవలం జగన్ రెడ్డే. రాష్ట్రాన్ని విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెదిరెడ్డి లాంటి నలుగురు రెడ్లకు అప్పగించాడు. కూటమి అన్యోన్యంగా ముందుకు వెళుతుంటే జగన్ రెడ్డి కులాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నాడు. ఆ చిచ్చులో జగన్ రెడ్డే దగ్ధం అవుతాడు. బీజేపీతో పొత్తు పెట్టుకున్నామని మత రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నాడు. జగన్ రెడ్డి తస్మాత్ జాగ్రత్త. మత విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తే ప్రజలే బుద్ధి చెబుతారు. జగన్ రెడ్డి తప్పుడు ప్రచారాన్ని ప్రజటు ఓటుతో తిప్పి కొట్టాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

ఎన్డీఏ ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలు తీసేస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించిన నాయకుడు ఎన్టీఆర్. 1983లోనే పేదలకు రూ.2 లకే కిలో బియ్యం, సగం ధరకే దుస్తులు, పక్కా ఇళ్లు, రైతులకు రూ.50 కే హెచ్.పీ పవర్ కరెంటు ఇచ్చారు. దేశంలోనే పేదలకు పింఛన్లు ఇచ్చిన మొదటి నాయకుడు ఎన్టీఆర్. ఇప్పుడు అమలవుతున్న సంక్షేమ పథకాల కంటే ఇంకా మెరుగైన సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కూటమి తరపున చంద్రబాబు హామీ ఇచ్చారు

### వికలాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇస్తాం

వికలాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇస్తాం. జగన్ రెడ్డి వాలంటీర్లతో రాజకీయాలు చేయాలని చూశాడు. వాలంటీర్లను ఆదుకుంటాం. వారి జీతాన్ని రూ.10 వేలుకు పెంచుతాం. వాలంటీర్లలో అనేక మంది ఉన్నత చదువులు చదివినవారు ఉన్నారు. వారి ఆదాయాన్ని పెంచి లక్షలు సంపాదించే మార్గం చూపుతాం. నేడు వాలంటీర్లు కూడా ఎన్డీఏకు మద్దతు తెలిపే పరిస్థితి వచ్చింది. రాష్ట్రం కోసం పనిచేసే వాలంటీర్లకు అండగా ఉంటాం. వాలంటీర్లను మేం ఎప్పుడూ వ్యతిరేకించలేదు. వారు వైసీపీకి సేవ చేస్తే ఊరుకోం అని మాత్రమే చెప్పాం. ప్రజావేదిక కూల్చి విధ్వంస పాలన ప్రారంభించిన వ్యక్తి జగన్‌రెడ్డి. జగన్‌రెడ్డి అధికారంలోకి వస్తే రాష్ట్రం సర్వనాశనమే. రాష్ట్రం బాగుండాలని కోరుకునే ప్రతీ వాలంటీర్ ఆలోచించి పనిచేయాలని కోరుతున్నాం. రాబోయే రోజుల్లో మూడు పార్టీలు కలిసి సమావేశాలు పెడితే ఆ జోరులో వైసీపీ కొట్టుకుని పోవడం ఖాయం. బూరుగపల్లి శేషారావు పార్టీకి చాలా బాగా పనిచేసిన నాయకులు. కూటమి పొత్తులో బాగంగా వారికి సీటు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. అయినా శేషారావు ముందుకొచ్చి జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. ఇలాంటి సంకల్పం ప్రతీ నియోజకవర్గంలోని నాయకుల్లో రావాలి. రాజమండ్రి ఎంపీగా పోటీ చేస్తున్న పురందేశ్వరిని, కందుల దుర్గేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి. అందుకు మీ సంపూర్ణ మద్దతు కావాలి. రాబోయేది ఎన్డీఏ ప్రభుత్వమే. అనుమానం లేదు. ఆలోచించి ఓటేసి ఎన్డీఏ కూటమిని అఖండ మెజార్టీతో గెలిపించండి. మీ రుణం నేను తీర్చుకుంటానని చంద్రబాబు అన్నారు.

### సూపర్ - 10 గా మార్చబోతున్నాం

పవన్ కళ్యాణ్ సూచన మేరకు సూపర్-6కి బదులు మరికొన్ని అంశాలుచేర్చి సూపర్-10గా మార్పు చేయాలని చూస్తున్నాం. ఆడబిడ్డ నిధి కింద ప్రతీ ఒక్కరికీ నెలకు రూ.1500 ఇస్తాం. ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమంది ఆడబిడ్డలకు ఇస్తాం. జగన్ రెడ్డి పది ఇచ్చి వంద దోచాడు. మేం ఆదాయం పెంచి సంక్షేమం ఇస్తాం. తల్లికి వందనంలో బిడ్డకు రూ.15వేలు ఇస్తాం. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఇస్తాం. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. కానీ, ఆదాయం పెరగలేదు. అందుకే ఏడాదికి ఇంటికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తాం. ఉచిత బస్సు ప్రయాణంతో నష్టపోతామని ఆటో డ్రైవర్లను భావించాల్సిన అవసరం లేదు. వారికి ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి వారిని ఆదుకుంటాం. అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం. రైతును రాజు చేస్తాం. ఆక్వాను అభివృద్ధి చేస్తాం. ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50కే కరెంటు ఇస్తాం. కాలువల్లో పూడికలు తీస్తాం. నిడదవోలు సమస్యలన్నీ పరిష్కరిస్తాం. మెగా డీఎస్సీ ఇస్తాం. ఏడాదికి 4 లక్షల ఉద్యోగాల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. జాబ్ క్యాలెండర్, పరిశ్రమలు తీసుకొస్తాం. నిడదవోలును అభివృద్ధి చేస్తాం. యువకులకు వర్క్ ఫ్రం హెూం విధానం తీసుకొస్తాం. వారు ఇంటి దగ్గర కూర్చుని ప్రపంచ కంపెనీలలో పనిచేసే విధంగా చేస్తాం. మండల హెడ్ క్వార్టర్‌లలో వర్క్ స్టేషన్లు పెడుతాం. ఉద్యోగాల కోసం ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేదు. వర్చువల్ విధానం తీసుకొస్తామని చంద్రబాబు చెప్పారు.

### భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటాం

భవన నిర్మాణ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వైసీపీ నాయకులు ఇసుకను దోచుకున్నారు. భారతి సిమెంటు ధరలు పెంచడం కోసం భవన నిర్మాణ కార్మికులను బలి చేశాడు జగన్ రెడ్డి. ఎన్ఏసీ ద్వారా భవన నిర్మాణ కార్మికులకు నిధి ఏర్పాటు చేస్తే.. ఆ నిధులు కూడా జగన్ రెడ్డి దోచుకున్నాడు. 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటాం. ఉదయం లేవగానే 'హలో ఏపీ' తో ప్రతీ ఒక్కరూ సంబోధించుకోవాలి రాష్ట్రం కోసం 'హలో ఏపీ' నినాదాన్ని ప్రతీ ఒక్కరు నినదించాలి. ఉదయం నిద్రలేచిన వెంటనే ఒకరినొకరు హలో ఏపీ అంటూ అభివాదించుకోవాలి. హలో ఏపీని ప్రతీ ఒక్కరికీ తీసుకెళ్లాలి. హలో ఏపీ అని గట్టిగా చెప్పాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

# ఎన్నికల వేళ అంతా ఒకటే!

## పార్టీలు, అభ్యర్థుల ప్రవర్తనా నియమావళి

అమరావతి, చైతన్యరథం: దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న తరుణంలో అన్ని పార్టీలకు సమాన అవకాశాలు కల్పించేలా, ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూసేందుకు ఎన్నికల సంఘం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలుచేస్తుంది. వివిధ రాష్ట్రాల్లో వివిధ పార్టీలు అధికారంలో ఉన్ననేపథ్యంలో అధికార పార్టీలు తమ అధికారాన్ని దుర్వినియోగంచేయకుండా ఉండడానికి, ఎన్నికల్లో పాల్గొనే అన్ని పక్షాలు అవకతవకలకు పాల్పడకుండా నిరోధించేందుకు ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తారు. గత నెల 16వతేదీన ఎన్నికల ప్రకటనవచ్చిన నాటి నుండి ప్రవర్తనా నియ మావళి అమల్లోకి వచ్చింది. ఎన్నికల కాలంలో ఎవవెరు ఏమేమీ చేయవచ్చు... ఏఏ పనులు చేయదకూడదో ఈ ప్రవర్తనా నియమావళిలో సమగ్రంగా వివరించారు.

### ఎన్నికల కమిషన్ నిబంధనలు

- ప్రభుత్వ భవనాలు, ఆస్థులపై ఏ రాజకీయ పార్టీ పోస్టర్లు, బ్యానర్లు, జెండాలు కటౌట్లు ఉండ కూడదు. వెబ్‌సైట్లలో మంత్రుల ఫోటోలు తొలగించాలి.
- కొత్త పనులు చేపట్టుట, కొత్త లబ్దిదారులను కార్యక్రమాలలో ఎంపిక చేయుట నిషిద్ధం.
- ఎన్నికల విధులలో ఉన్న అధికారులను బదిలీ చేయకూడదు. మంత్రులకు పైలెట్ కార్లు, సైరెన్‌లు కొనసాగించకూడదు.
- ఎన్నికల ప్రచారంలో ఉన్న వారికి ప్రభుత్వ అతిథి గృహాలు కేటాయించకూడదు. ఆ ప్రాంగణంలో ఏ రకమైన మీటింగ్‌లు, రాజకీయ కార్యక్రమాలు నిర్వహించకూడదు.
- ప్రభుత్వ ఉద్యోగస్తులు నిష్పాక్షికంగా వ్యవహరించాలి. ఎన్నికల ప్రచారంలో కానీ, మీటింగ్‌లో కానీ పాల్గొనకూడదు. ఏ రకమైన బహుమతులు పార్టీల నుండి తీసుకొనకూడదు. ఉల్లంఘించిన వారిపై క్రమశిక్షణా చర్యలు మరియు ఐపిసి (సెక్షన్ 171) ప్రజా ప్రాతినిధ్య చట్టం(సెక్షన్‌లు 123, 129, 134, 134ఏ) క్రింద చర్యలు తీసుకోవాలి.
- ప్రభుత్వ శాఖలకు, సంస్థలకు, కార్పోరేషన్‌లకు ముఖ్యంగా మోడల్ కోడ్ వర్తిస్తుంది. పోటీ చేసే అభ్యర్థులకు, పార్టీలకు వర్తిస్తుంది.
- నామినేషన్ వేసిన రోజు నుండి మాత్రమే ఎన్నికల ఖర్చు అభ్యర్థి తరఫున నమోదు చేయడం జరుగుతుంది.
- ప్రకృతి వైపరీత్యాలు (కరవు లాంటివి) వచ్చినప్పుడు సడలింపు ఇస్తారు.
- గత 4 సంవత్సరాలలో 3 సంవత్సరములు ఒకే జిల్లాలో పనిచేసిన ఆఫీసర్లు, సొంత జిల్లాలో పనిచేయుచున్న వారు అక్కడ కొనసాగుటకు అనర్హులు.
- గత 4 సంవత్సరాలలో 3 సంవత్సరములు ఒకే డివిజన్‌లో పనిచేసిన పోలీసు ఆఫీసర్లు(సబ్ ఇన్స్ పెక్టర్ మరియు ఆపైన) సొంత జిల్లాలో పని చేయుచున్నవారు అక్కడ కొనసాగుటకు అనర్హులు. వారిని ఆ అసెంబ్లీ పరిధిలోకి రాని వేరొక డివిజన్‌కు లేదా వేరొక జిల్లాకు బదిలీ చేయాలి.
- అధికార వాహనాలను ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా చూడాలి (ప్రభుత్వం, ప్రభుత్వ కార్పోరేషన్‌లు, ప్రభుత్వ సహాయం పొందిన స్థానిక సంస్థలు, సహకార సంస్థలు మొదలగునవి) ఇంటికి, ఆఫీసుకు మధ్య మాత్రమే వాటిని వినియోగించాలి.
- అధికారులు మంత్రులను వారి ప్రైవేటు విజిట్ సందర్భంలో కలవకూడదు. ప్రభుత్వ అతిథి గృహాల ను నిబంధనలను పాటిస్తూ అన్ని పార్టీలకు వాడుకునే అవకాశం ఇవ్వాలి.

### అభ్యర్థులు/రాజకీయ పార్టీలు

#### చేయవలసిన పనులు

- సమావేశం నిర్వహించే ముందు మీటింగ్ స్థలం, ఎంత మంది పాల్గొంటారనే వివరాలను పోలీసు శాఖకు తెలియజేయాలి.
- వాహనం మీద కానీ లేదా స్థిరమైన ఒక ప్రదేశంలో కానీ లౌడ్ స్పీకర్‌ను వాడటానికి తప్పనిసరిగా రిటర్నింగ్ అధికారి అనుమతిని తీసుకోవాలి. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల మధ్య లౌడ్ స్పీకర్ వాడరాదు.
- ఎవరైనా రాజకీయ సమావేశాలను భగ్నం చేయాలని ప్రయత్నిస్తే పోలీసుల సహాయం తీసుకోవాలి.
- ఎన్నికల ఊరేగింపు జరపాలంటే ప్రారంభమయ్యే స్థలం, పాల్గొనే ప్రజల సంఖ్య, వాహనముల వివరములు ఇచ్చి రిటర్నింగ్ ఆఫీసర్ నుండి అనుమతి తీసుకుని పోలీసులకు తెలియజేయాలి. ఊరేగింపు రోడ్డుకు సగాన్ని మించి విస్తరించ కూడదు. సెలవు రోజులలో, ట్రాఫిక్ తక్కువగా ఉన్న ప్రాంతాలలో మాత్రమే వీటిని నిర్వహించాలి. ప్రజా జీవితానికి భంగం కలిగించకూడదు.

#### చేయకూడని పనులు

- ప్రభుత్వ ఖర్చుతో ప్రకటనలు ఇవ్వకూడదు. ఎన్నికల ప్రచారం మరియు అధికారిక పనులను కలిపి నిర్వహించకూడదు.
- ఓటర్లకు ఏ రకమైన ప్రలోభాలను చూపకూడదు. కులం, మతము పేరుతో ఓటర్లకు అభ్యర్థన చేయకూడదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తల/ నాయకుల వ్యక్తిగత జీవితాల గురించి విమర్శలు చేయకూడదు.
- ప్రార్థనా స్థలాలలో (దేవాలయాలు, చర్చిలు, మసీదులు) ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదు.
- యజమానుల అనుమతులు లేకుండా వారి ఆస్తులపై పోస్టర్లు, గోడ రాతలు రాయకూడదు. తీసుకున్న అనుమతులను ఎన్నికల అధికారులకు చూపించాలి. ప్రత్యర్థి పార్టీల మీటింగ్ లను భగ్నం చేయకూడదు.
- ఎన్నికల ఓటింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు ఎన్నికల ప్రచారాన్ని, సమావేశాలను ఆపి వేయాలి. (సైలెన్స్ పీరియడ్)
- ప్రత్యర్థి పార్టీల పోస్టర్లను పాడు చేయకూడదు. రిటర్నింగ్ ఆఫీసరు నుండి: వ్రాతపూర్వక అనుమతి లేకుండా లౌడ్ స్పీకర్లను వాడకూడదు.
- ప్రభుత్వ ఖర్చుతో కానీ/ ప్రైవేటుగా కానీ సెక్యూరిటీ గార్డులు ఉన్న వ్యక్తి ఎన్నికల ఏజెంట్ గా కానీ, పోలింగ్ ఏజెంట్ గా కానీ, కౌంటింగ్ ఏజెంట్ గా కానీ నియమించ బడకూడదు.
- ప్రభుత్వ ఖర్చుతో ప్రింట్ / ఎలక్ట్రానిక్ మీడియాలలో అధికార పార్టీకి లబ్ధి చేకూరేలా ప్రచారం నిర్వహించకూడదు.
- రైల్వే స్టేషన్‌లు, బస్టాండ్లు, ఎయిర్ పోర్టులు, వంతెనలు, ఫ్లై ఓవర్‌లు, ఎలక్ట్రిక్ స్థంభాలు, బస్సులు మొదలగు వాటిపై ఉన్న అన్ని రాజకీయ ప్రకటనలను వెంటనే తొలగించాలి. కొత్త వాటికి అనుమతి ఇవ్వకూడదు. ప్రకటనల కోసం ఎవరికైనా కాంట్రాక్టు ఇచ్చినా దానిని అధిగమించి ప్రకటనలను తుడిచి వేయాలి.
- ప్రైవేటు వ్యక్తులు, సంస్థల అధీనంలో ఉన్న వాణిజ్యపరమైన ప్రకటన స్థలాలు/హోర్డింగ్‌లను ఒక పార్టీ చేతిలో గుత్తాధిపత్యం లేకుండా ఎన్నికల అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎన్నికల ముగింపు సమయానికి 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుంది. ఈ సమయంలో ఏ రకమైన ప్రకటనలు, ప్రచారాలు చేయరాదు.
- విద్యుత్, నీరు, బస్ టిక్కెట్లు, సర్టిఫికెట్లు మొదలగు వాటిపై ఏ నాయకుడి చిత్రాలు, పార్టీల ప్రకటనలు ప్రచురించకూడదు..
- బైక్: ప్రచారానికి బైక్ లను వాడవచ్చును. బైక్‌పై ఒక అడుగు / అర అడుగు సైజులో ఉన్న ఒక జెండా మాత్రమే మూడు అడుగుల కంటే తక్కువ ఉన్న కర్రకు కట్టి పెట్టవచ్చును.
- రోడ్ షో: ప్రభుత్వ వాహనాలు పాల్గొనకూడదు. కాన్వాయ్ ఎవరిదైనా 10 వాహనాలను మించి (బైక్ లతో సహా) ఉండకూడదు. అలా ఉంటే 100 మీటర్ల ఖాళీ ఉంచి వాటిని బ్రేక్ చేయాలి. రోడ్ షో కు తప్పనిసరిగా రిటర్నింగ్ ఆఫీసర్ నుండి పర్మిషన్ తీసుకోవాలి. టపాసులు కాల్చకూడదు. బ్యానర్ సైజు 6బ4 అడుగుల సైజుకు మించకూడదు. అనుమతి లేకుండా లౌడ్ స్పీకర్ ను ఉపయోగించకూడదు. పిల్లలు పాల్గొనకూడదు. అనుమతి పొందిన వాహనాలపై అడుగు/అర అడుగు సైజు జెండాలు మాత్రమే ఉండాలి. వాహనాల సంఖ్యను ముందుగానే తెలియజేసి అనుమతులు తీసుకోవాలి.
- లౌడ్ స్పీకర్ వాడటానికి అనుమతి కోరుతున్నప్పుడు ఏ వాహనం మీద వాడతారో ఆ వాహనం వివరాలను స్పష్టంగా తెలియచేయాలి. ఒక ప్రదేశంలో ఉంచి వాడే విషయంలో ఆ వివరాలను పొందు పరచాలి. అనుమతి లేకుండా వాడితే లౌడ్ స్పీకర్ సామాగ్రిని స్వాధీన పరచుకుంటారు. రిటర్నింగ్ అధికారి అనుమతిని పొంది పోలీసు వారికి తెలియజేయాలి. సైలెన్స్ పీరియడ్‌లో లౌడ్ స్పీకర్ లు వాడకూడదు.
- జెండాల వాడకం: అభ్యర్థులు వారి ఏజెంట్లు, కార్యకర్తలు, పార్టీ సానుభూతి పరులు వారి ఇళ్ళపై బ్యానర్ లు, బంటింగ్స్, జెండాలు కట్టుకొనవచ్చును. కానీ వారిపై దీని కోసం ఏ రకమైన ఒత్తిడి ఉండకూడదు. ఇతరులకు ఇబ్బంది కలగకూడదు.
- జెండాలు, బ్యానర్లు, బంటింగ్ లు ఒక అభ్యర్థికి ఓటు వేయమని కోరుతూ ఉంటే ఐపిసి 171 ప్రకారం ఆ ఆస్తి యజమాని నుండి పోటీ చేయుచున్న అభ్యర్థి అనుమతి పత్రం తీసుకుని ఎన్నికల అధికారులకు అందజేయాలి. దీనిపై పెట్టిన ఖర్చును కూడా ఎన్నికల ఖర్చు పుస్తకంలో నమోదు చేయాలి.
- ఎవరైనా తన ఇంటిపై 3 జెండాల వరకు కట్టుకొనవచ్చును. 3 పార్టీల పొత్తు ఉన్న సమయంలో ప్రతి పార్టీ యొక్క ఒక్కొ జెండాను ఇంటికి కట్టుకొనవచ్చును.
- వాహనాలపై బ్యానర్ లు మరియు జెండాలు - ఎన్నికల ప్రచార వాహనాలపై స్పాట్ లైట్ లు బిగించకూడదు. పెద్ద సైజు బ్యానర్ లు మరియు స్టిక్కర్లు వాహనాల మీద ఉంచడానికి ముందస్తు అనుమతి తీసుకోవాలి.
- రెండు చక్రాల వాహనాలపై మూడు అడుగుల కంటే తక్కువ సైజు కర్రకు కట్టిన అడుగు/అర అడుగు సైజు జెండాలు ఉంచవచ్చును.
- మూడు/నాలుగు చక్రాల వాహనాలపై అదే సైజులో ఒక జెండా మరియు రెండు చిన్న స్టిక్కర్లు అతికించవచ్చును. మూడు పార్టీల పొత్తు ఉన్నప్పుడు ఒక్కొక్క పార్టీ తరఫున ఒక్కొక్క జెండా కట్టవచ్చును.
- తాత్కాలిక పార్టీ ఆఫీసు: నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో ఎన్నికల కోసం తాత్కాలిక ఆఫీసును నెలకొల్పినప్పుడు వాటిపై ఒక జెండాను, 4బ8 అడుగుల బ్యానర్ ను ఉంచవచ్చును. ఈ ఖర్చును అభ్యర్థి ఖాతాలో చూపాలి.
- ఈ తాత్కాలిక ఆఫీసులపై ఆంక్షలు ఉన్నాయి. ప్రభుత్వ స్థలాలలో అనుమతి లేని ప్రైవేటు స్థలాలలో పెట్టకూడదు / ప్రార్థనా స్థలాలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులకు దగ్గర ఉండకూడదు. పోలింగ్ స్టేషన్ లకు 200 మీటర్లు దాటి ఉండాలి.
- సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరించి ఎన్నికల కమిషన్ ఎన్నికల ప్రచారంపై కొన్ని నిబంధనలను రూపొందించింది కులం, మతము ప్రాతిపదికగా ఓట్లను అడగకూడదు/వర్గాల మధ్యన ఉన్న విభేదాలను రెచ్చగొట్టే విధంగా ద్వేషాన్ని రగిలించే విధంగా ఉండకూడదు/ ఆధారాలు లేని ఆరోపణలతో అభూత కల్పనలతో ప్రత్యర్థులపై దుష్ప్రచారం చేయకూడదు. మత సంబంధమైన స్థలాలలోనూ, మందిరాలలో ప్రచారం నిర్వహించకూడదు / మహిళల గౌరవాన్ని భంగపరిచే భాషను, భావాన్ని వాడకూడదు.
- ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ/ ప్రభుత్వ సంస్థల / కార్పోరేషన్ల స్థానిక సంస్థల వాహనాలను వాడకూడదు. - అసాంఘిక శక్తులను తీసుకువెళ్ళే వాహనాలపై నిఘా నిరంతరం ఉండాలి. అట్టి వాహనాలను స్వాధీనం చేసుకోవాలి కాన్వాయ్ లో 10కి మించి వాహనాలు ఉండకూడదు. -
- అభ్యర్థికి / ఎన్నికల ఏజెంట్ కు పార్టీ కార్యకర్తలకు ఒక్కక్కటి చొప్పున 3 వాహనాలను రిటర్నింగ్ అధికారి వారి అనుమతితో ప్రచారానికి ఉపయోగించు కోవచ్చును. ఈ ఖర్చును అభ్యర్థి ఖాతాలో చూపాలి. అనుమతి లేకుండా ప్రచారంలో పాల్గొనే వాహనాలను అధికారులు స్వాధీన పర్చుకుని కేసులు నమోదు చేయాలి.
- పార్టీలకు చెందిన జిల్లా స్థాయి నాయకులు తమ పర్యటన కోసం జిల్లా ఎన్నికల అధికారుల నుండి ఒక వాహనానికి అనుమతి పొందవచ్చును. దాని ఖర్చును వారు ప్రచారం నిర్వహించిన నియోజకవర్గ అభ్యర్థుల జాబితాలో వేస్తారు.
- మోడల్ కోడ్ అమలులో ఉన్న కాలంలో మంత్రులు అధికారిక పర్యటనలు చేయకూడదు. ఏ అధికారిని తమ హోదాను ఉపయోగించి చర్యలు జరపరాదు.
- మంత్రులకు ముందు సైరెన్ మోగిస్తూ వెళ్ళే పైలెట్ కార్లు, కార్ల మీద ఉండే వివిధ రంగుల బల్బులు వెంటనే నిలిపి వేయాలి. అధికారిక వాహనాన్ని ఇంటికి, ఆఫీసుకు మధ్య మాత్రమే ఉపయోగించుకోవాలి.

### వివిధ అధికారుల నుండి ఏ ఏ అనుమతులు పొందాలంటే...

1. సిఈవో, అమరావతి: రాష్ట్ర స్థాయిలో ప్రచార సామాగ్రిని రవాణా చేయుటకు/ స్టార్ క్యాంపెయినర్ లకు/ వీడియో వాహనాలకు అనుమతి.
2. జిల్లా ఎన్నికల అధికారి: పార్టీ జిల్లా నాయకులకు వాహనాలు, హెలికాప్టర్/ హెలిప్యాడ్ నిర్మాణం/ జిల్లా స్థాయిలో వీడియో వాహనం / ఎయిర్ బెలూన్స్/ జిల్లాల మధ్య వాహనాలకు అనుమతులు
3. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి: మీటింగ్ నిర్వహణ/లౌడ్ స్పీకర్ వాడకం తాత్కాలిక ఆఫీసు నెలకొల్పుట/ వాహనాలకు అనుమతి/ స్ట్రీట్ కార్నర్ సమావేశాలను మైక్ తో నిర్వహించుట/ ఇంటింటి ప్రచారం/ అభ్యర్థి, ఎన్నికల ఏజెంట్, పార్టీ వాహనాలకు అనుమతులు/ ర్యాలీ లేదా ఊరేగింపు నిర్వహణ/ పోస్టర్లు, హోర్డింగులు నెలకొల్పుట.
4. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి: పార్టీ/ పార్టీ కార్యకర్తలకు ఒక్క వాహనానికి అనుమతి.
5. అన్ని రకాల అనుమతులను సువిధ యాప్ ద్వారా 48 గంటల ముందు దరఖాస్తు చేయాలి. అత్యవసర సందర్భాలలో డైరెక్ట్‌గా అందజేసి కూడా అనుమతులను పొందవచ్చును.

### మోడల్ కోడ్ ఉల్లంఘన-ఫిర్యాదు

సి విజిల్ యాప్‌ను గుగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్ లోడ్ చేసుకుని ఏ పౌరుడైనా ఫిర్యాదు చేయవచ్చును. ఫిర్యాదుదారు వివరములు రహస్యంగా ఉంచుతారు. ఫోటోలు కూడా జత చేయవచ్చును. ఇది సులభంగా చేయవచ్చును.

చైతన్యరథం

# ప్రజాసేవకులు, దోపిడీదారుల మధ్య పోరాటం

తణుకు (చైతన్యరథం): అధికారమంటే ప్రజలకు సేవచేసే అవకాశంగా తాము భావిస్తామని, అదే జగన్ రెడ్డి మాత్రం దోపిడీకి, ప్రజాసంపద లూటీకి లైసెన్స్‌గా భావిస్తాడని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు ప్రజాసేవకులకు, దోపిడీదారులకు మధ్య జరుగుతున్న పోరాటమన్నారు. అగ్నికి వాయువు తోడైనట్లు, ప్రజాగళానికి వారాహి తోడైంది.. ప్రజల నుండి పుట్టిన ఈ అగ్ని చెడును దహించబోతోంది..జగన్ అహంకారాన్ని బూడిద చేయబోతోందని ఉద్ఘాటించారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో బుధవారం జరిగిన ప్రజాగళం సభలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో కలిసిపాల్గొన్న చంద్రబాబు మాట్లాడుతూ తణుకు సభ అదిరిపోయిందన్నారు. జగన్‌రెడ్డీ గుర్తుంచుకో.. ఇది ప్రారంభం మాత్రమే. భవిష్యత్తులో వైసీపీ కొట్టుకుపోవడం తథ్యమన్నారు. నేటి తణుకు సభ సాక్షిగా చెబుతున్నా.. సైకిల్ స్పీడుకు తిరుగు లేదు. గ్లాస్ జోరుకు ఎదురు లేదు. కమల వికాసానికి అడ్డే లేదు. రాష్ట్రానికి ఇకపై అన్నీ మంచి రోజులే. భవిష్యత్తు మొత్తం యువతదే. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి టీడీపీ-జనసేన-బీజేపీ చేతులు కలిపాయి. మూడు పార్టీల జెండాలు వేరయినా.. అజెండా ఒకటే. సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణే మా అజెండా అని చంద్రబాబు స్పష్టం చేశారు.

2014లో విభజన కష్టాల నుండి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు మూడు పార్టీల నేతలం కలిశాం. నేడు జగన్ రెడ్డి కబంధ హస్తాల్లో దెబ్బతిన్న రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి కలిశాం. 40 ఏళ్ల అనుభవం గల నేను, ప్రజలకు సేవచేయాలనే తపన కలిగిన పవన్ కళ్యాణ్, దేశాన్ని ప్రపంచంలో నెంబర్ వన్ చేయాలనుకునే నరేంద్ర మోదీ కలిసి వస్తున్నాం.పవన్ కళ్యాణ్ సినిమా హీరోగా, కోట్ల ఆదాయం, సుఖమయమైన సినిమా జీవితాన్ని వదులుకుని ప్రజల కోసం వచ్చారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తూ పవన్ కళ్యాణ్ నిలబడినందుకు అభినందిస్తున్నా. ఆయనపై అనేకరకాలైన దాడులు చేశారు. అవమానించారు. అయినా ఎక్కడా తొణక్కుండా నిలబడ్డారు. నేను ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అండగా నిలవడాన్ని ఎప్పుడూ మరచిపోను.చీకటి పాలనను అంతం చేసే ఈపోరాటంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని ప్రకటించిన వ్యక్తి పవన్ కళ్యాణ్. మన సంకల్పానికి కేంద్ర సహకారం అవసరమని ఎన్డీఏతో కలిశామని చంద్రబాబు చెప్పారు.

### పశ్చిమ గోదావరిలో క్లీన్‌స్వీప్

గతంలో ఉమ్మడి జిల్లాలో 15 సీట్లకు 15 సీట్లు గెలిపించారు. ఇప్పుడు కూడా కలిసి వస్తున్నాం. ఉమ్మడి పశ్చిమ గోదావరి ప్రజానీకం ఊపు చూస్తుంటే జగన్ రెడ్డికి డిపాజిట్లు కూడా దక్కే పరిస్థితి కనిపించడం లేదు. యువత కన్నెర్ర జేస్తే జగన్‌రెడ్డి ఎక్కడికి పారిపోతాడో తెలియదు. 2014లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేశాను. అధికారాన్ని రాష్ట్రం కోసమే ఉపయోగించాం. అద్భుతమైన రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. ప్రతి ఎకరాకు నీరివ్వడమే లక్ష్యంగా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిచ్చా. యుద్ధ ప్రాతిపదికన పోలవరం ప్రాజెక్టు పనులు చేపట్టి 72శాతం పనులు పూర్తిచేశాం. 11 కేంద్ర విద్యా సంస్థలు తెచ్చాం. 100కి పైగా సంక్షేమ పథకాలు అమలు చేశాం. ప్రజలకు సాధికారత కల్పించాను. ప్రతి కుటుంబానికి బాసటగా నిలిచాం. ఐదేళ్లలో ప్రపంచ వ్యాప్తంగా తిరిగి పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించాను. జాబు రావాలంటే మళ్లీ బాబు రావాల్సిందే. వచ్చే 30 రోజులు యువత కష్టపడి పని చేయాలి. స్టేట్ ఫస్ట్ నినాదంతో ముందుకు వెళ్లాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### రాష్ట్రాభివృద్ధికి ఆక్సిజన్ ఈ కూటమి

2014-19 మధ్య రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందిందో ఆలోచించండి. 2019 తర్వాత ఎలా ఉందో చూడండి. జగన్ ఎన్నికలకు ముందు ముద్దులు పెట్టి, నెత్తిన చెయ్యి పెట్టి, బుగ్గలు నిమిరాడు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి బాదుడుతప్ప ఇంకేమైనా ఉందా? రాష్ట్రాన్ని విధ్వంసం చేశాడు. అప్పులతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వెంటిలేటర్ పైకి నెట్టాడు. కొన ఊపిరితో ఉన్న రాష్ట్రానికి ఎన్డీఏ అనే ఆక్సిజన్ అవసరం. శక్తి నిచ్చి బతికిస్తుంది. రాజధాని కట్టుకోవాలి. పోలవరం సహా..సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తిచేసుకోవాలి. రాష్ట్రానికి పరిశ్రమలు తేవాలి. యువతకు ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఇండస్ట్రియల్ కారిడార్లు అభివృద్ధి చేసుకోవాలి. అప్పుడే శిథిలమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టుకోగలం. ఈ విషయాన్ని యువత గుర్తుంచుకోవాలని చంద్రబాబు హితవు పలికారు.



- నా అనుభవం.. పవన్‌లో సేవాభావం మంచి జోడీ
- అగ్నికి వాయువులా ప్రజాగళానికి తోడైన వారాహి
- పశ్చిమలో క్లీన్‌స్వీప్ ఖాయం
- మే 13న ప్రజలు ఇచ్చే తీర్పుతో తాడేపల్లి కోట బద్దలవ్వాలి
- రాష్ట్రం కోసమే మూడు పార్టీలు కలిశాయి
- కేంద్రం మద్దతుతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం
- పొత్తును గెలిపించడం కోసం నేను, పవన్ త్యాగాలు చేశాం
- ప్రజల కోసం పోరాడుతున్న రియల్ హీరో పవన్
- గోనె సంచులు అడిగిన రైతుల్ని దుర్భాషలాడిన వ్యక్తిని చిత్తుగా ఓడించాలి



**తణుకు ప్రజాగళం సభలో చంద్రబాబు**

### ప్రతి ఇంట్లో చర్చ జరగాలి

నాకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యం కాదు. రాష్ట్ర కోసం యువత భవిష్యత్తు కోసం కలిసి వచ్చాం. ప్రతి ఇల్లు, ప్రతి పౌరుడూ ఆలోచించాలి. తణుకు గడ్డపై నుండి అడుగుతున్నా. విధ్వంస పాలన కావాలా.. అభివృద్ధి కావాలా? సంక్షోభం సృష్టించేవారు కావాలా.. సంక్షేమం అందించేవారు కావాలా? మీ బిడ్డలకు ఉద్యోగాలు కావాలా.. గంజాయి , డ్రగ్స్ కావాలా? ఆస్తులకు రక్షణ కావాలా.. భూ మాఫియా కావాలా? రూ.10 ఇచ్చి రూ.100 దోచేసే దొంగలు కావాలా.. సంపద పెంచే కూటమి కావాలా? సచివాలయాన్ని సైతం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చేవారు కావాలా.. సంపద సృష్టించేవారు కావాలా? ఆడబిడ్డలు ఆలోచించుకోవాలి. ధరల బాదుడు కావాలో.. ప్రజా పాలన కావాలో ఆలోచించాలి. జే బ్రాండ్స్ మద్యంతో ప్రాణాలు తీసి, ఆస్తులు దోచుకునే వారు కావాలో.. జే బ్రాండ్స్‌ని పూర్తిగా నిషేధించే వారు కావాలో ఆలోచించాలి. దళితుల్ని చంపి డోర్ డెలివరీ చేసేవారు కావాలో..ఇన్నోవా కార్లు ఇచ్చి ఉపాధి కల్పించేవారు కావాలో ఆలోచించుకోండి. ప్రతిఇంట్లో ఈ అంశాలపై చర్చ జరగాలి. నేడు కిరాణా కొట్టులో కూడా డిజిటల్ చెల్లింపులు ఉన్నాయి. కానీ మద్యం షాపుల్లో మాత్రం లేవు. ఎందు కు? ఆ సొమ్ము ఎటు పోతోందని చంద్రబాబు ప్రశ్నించారు.

### రైతును రాజుగా చేస్తాం

రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు మే 13న ఓటు వేయండి. రాష్ట్రంలో ఏరైతయినా సంతోషంగా ఉన్నాడా? ఇక్కడే ఒక మంత్రి ఉన్నాడు. రైతులకు కనీసం గోనె సంచులు కూడా ఇవ్వలేకపోతున్నాడు. మళ్లీ రైతుని రాజుగాచేసే బాధ్యత నేను తీసుకుంటాను.రైతులంతా ఆలోచించండి. ధాన్యం కొనుగోళ్లు చేయకుంటే..టీడీపీ,జనసేన నాయకులు రోడ్డెక్కి పోరాడాల్సి వచ్చింది. ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పిన జగన్‌రెడ్డి ఎన్ని ఉద్యోగాలిచ్చాడు? మెగా డీఎస్సీ పేరుతో దగా చేశాడు. మేము అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపై పెడతాం. ప్రతి ఒక్కరికీ ఉద్యోగం, ఉపాధి కల్పనకు ప్రత్యేక శ్రద్ధ పెడతానని చంద్రబాబు చెప్పారు.

### ఫేక్ ఫెలోని తరిమికొడదాం

జగన్‌రెడ్డి ఒక ఫేక్ ఫెలో. సోషల్ మీడియాలో పెడుతున్న ఫేక్ పోస్టులు చూస్తే ఆ విషయం అర్థమవుతుంది. టీడీపీ, జనసేన నేతల మధ్య గొడవలు పెట్టేలా సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులు షేర్ చేస్తున్నారు. మా సంతకాలు సైతం ఫోర్జరీచేసి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నాడు. సోషల్ మీడియాలో వైసీపీ వ్యాపింపజేసే తప్పుడు వార్తల్ని నమ్మొద్దు. ఎన్నికలకు ముందు జగన్‌రెడ్డి ఇంటింటికీ తిరిగాడు. కానీ, గత ఐదేళ్లు పరదాలు కట్టుకుని తిరిగాడు. బారికేడ్లు పెట్టుకున్నాడు. చెట్లు నరికాడు. ఇప్పుడు మరోసారి ప్రజల్లోకి వస్తున్నాడు. ఇలాంటి మూర్ఖుడిని నమ్మొద్దని చంద్రబాబు హితవు పలికారు.

### బాగుపడింది జగన్ రెడ్డి మాత్రమే

జగన్‌రెడ్డి తన సభల్లో పేదల మనిషినని చెబుతున్నాడు. పేదల ఆస్తులు దొంగిలించిన ఏకైక నాయకుడు జగన్‌రెడ్డి. ఐదేళ్ల పాలనలో ఏ ఒక్కరైనా బాగుపడ్డారా? ఎవరి ఆదాయం అయినా పెరిగిందా? కానీ ఖర్చులు పెరిగాయి. అప్పులు పెరిగాయి. రాష్ట్రంలో బాగుపడింది జగన్‌రెడ్డి ఒక్కడే. అధికారం అంటే ప్రజలకు సేవ చేసే అవకాశం. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలిచే బాధ్యత. కానీ, జగన్‌రెడ్డికి అధికారమంటే దోపిడీ, ప్రజల సంపద దోచుకోవడమనేలా వ్యవహరిస్తున్నాడు. ఎక్కడా లేని విధంగా ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి జీవో నెం.1 తెచ్చాడు. నేడు ఎన్నికల కమిషన్ ఉంది కాబట్టి సభలు పెట్టగలుగుతున్నాం. కానీ, గత ఐదు సంవత్సరాలుగా ఏం చేశాడో చూశాం. అహంకారి, విధ్వంసకారుడు, రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తుంటే.. తెలుగుదేశం, జనసేన రోడ్డెక్కి పోరాటం చేశాయి. ఐదేళ్లుగా ప్రతిపక్ష నేతలపై దాడులు, దౌర్జన్యాలు, కేసులు, అరెస్టులతో రాష్ట్రాన్ని రావణకాష్టం చేశాడు. ఇలాంటి రాక్షస పాలనను మే 13న వేసే ఓటుతో బూడిద చేయబోతున్నాం. మన బిడ్డల కోసం ఓటేయండి. కులం, మతం, ప్రాంతం కాదు.. రాష్ట్రమే ముఖ్యం. రాష్ట్రం బాగుకోసం ఓటు వేయండి. ప్రజలు ఇచ్చే తీర్పుతో తాడేపల్లి కోట బద్దలవ్వాలి. జగన్ రెడ్డి అహంకారం కూలిపోయేలా ప్రజల తీర్పు ఉండాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### సూపర్ సిక్స్ పథకాలతో సామాజిక విప్లవం

కూటమితరఫున నిర్దిష్టమైన అజెండాతో వస్తున్నాం. మహిళల్ని మహాశక్తిగా గుర్తించాం. ప్రతి మహిళకూ ఆడబిడ్డ నిధిగా ప్రతి నెలా రూ.1500 చొప్పున ఒకటో తేదీన మీ ఖాతాల్లో చేర్చే బాధ్యత తీసుకుంటాను. తల్లికి వందనం పథకంతో ప్రతి బిడ్డ చదువుకు ఏడాదికి రూ.15వేల చొప్పున ఇస్తాను. ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ వర్తింప జేస్తాం. గతంలో దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాను. ఇప్పుడు ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తాను. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తాను. అన్నదాతలకు ఏటా రూ.20 వేలు ఇచ్చి అండగా నిలుస్తాం. యువగళం పేరుతో ప్రతి విద్యార్థికి నిరుద్యోగ భృతిగా రూ.3000 ఇస్తా. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తా. ప్రపంచ స్థాయి పరిశ్రమల్ని ఏపీకి తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పిస్తాను. వర్క్ ఫ్రం హోం చేసుకునే వారి కోసం మండల కేంద్రాల్లో వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేస్తా. ప్రతి ఇంటికీ ఉచితంగా తాగునీరు అందిస్తా. ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.4000 పెన్షన్ ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దనే అందిస్తా. మూడు నెలల పెన్షన్ ఒకే సారి తీసుకునే వెసులుబాటు కల్పిస్తాను. బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అందిస్తాను. దివ్యాంగులకు రూ.6000 పెన్షన్ అందించి అండగా నిలుస్తా. వాలంటీర్ వ్యవస్థ కొనసాగుతుంది. వారికి రూ.10వేల గౌరవ వేతనం అందిస్తానని చంద్రబాబు చెప్పారు.

జగన్‌రెడ్డికి ఏం చేయాలో తెలియక దిక్కుతోచని విధంగా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో వాలంటీర్లు అంతా రాజీనామా చేశారని దుష్ప్రచారం చేస్తున్నారు. వాలంటీర్లు వైసీపీ కోసం పని చేయడం మానుకోండి. మంచి పనులు చేసే వారికి మద్దతిస్తాం. తప్పుడు పని చేయించి వారి జీవితాలు నాశనం చేయాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడు.యువత రాష్ట్ర అభివృద్ధికి అండగా నిలవాలి. ప్రతి వాలంటీర్‌కు వారి విద్యార్హతల మేరకు మెరుగైన ఉద్యోగాలు పొందేలా అవకాశాలు కల్పిస్తానన్నారు.

### ఖండాలు దాటిన బుజ్జికన్న మంత్రి అవినీతి

టీడీఆర్ బాండ్లలో ఏకంగా రూ.850 కోట్లు దోచుకున్న వ్యక్తిఇక్కడ ఎమ్మెల్యేగా,మంత్రిగా ఉన్నాడు. ఎప్పుడూ, ఎక్కడా చూడని స్థాయి ముదురు మంత్రి కారుమూరు నాగేశ్వరరావు.చౌకగా స్థలాలుకొని,వాటిని పేదలకు ఇళ్లస్థలాల కోసం ఇచ్చేందుకు రేట్లుభారీగా పెంచేసి ప్రభుత్వానికి అమ్ముకున్నాడు. ఇళ్ల స్థలాలిస్తామని చెబుతూ.. వారి నుండి కమీషన్లు దండుకున్నాడు. స్థలాలచదును పేరుతోనూ మరికొంత దోచుకున్నాడు. పౌరసరఫరాలశాఖ మంత్రిగా ఉండి బియ్యాన్ని బొక్కేస్తున్నాడు. తణుకులో గతంలో వారాహి యాత్ర జరిగితే జనసేన కార్యకర్తలపై దాడి చేశాడు. పవన్ కల్యాణ్ కన్నెర్ర జేస్తే ఏమైపోతాడో ఆలోచించుకో. తణుకులో చిన్న బిల్డింగు కట్టాలన్నా, వెంచర్ వేయాలన్నా కారు మూరి ట్యాక్స్ కట్టాల్సిందే. టిడ్కో ఇళ్లు పేదలకు ఇవ్వకుండా పాడు బెడుతున్నాడు.రైతులు పంట కాపాడు కోవడానికి గోనె సంచులడిగితే ఎర్రిపప్పలంటూ రైతుల్ని దుర్భాషలాడాడు. ఎర్రి పప్ప అంటే బుజ్జి కన్న అన్నాడు. ఆ ఎర్రిపప్పకు బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

సభలకు వచ్చే ప్రతి ఒక్కరూ.. జగన్‌రెడ్డి అరాచకాలపై నిలదీయాలి. తప్పుడు పనులు చేసే వైసీపీని తూర్పారబట్టాలి. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఉప్పెనలా ప్రచారం చేయాలి. మన అభ్యర్థుల్ని గెలిపించుకోవాలి. రాష్ట్రం కోసం పనిచేయాలి. మూడు పార్టీల్లోనూ చాలా మంది నాయకులు త్యాగాలు చేశారు. ప్రజల కోసం, రాష్ట్రం కోసం త్యాగాలు చేసిన వారున్నారు. కమలం గుర్తుపై ఒక ఓటు, సైకిల్ గుర్తుపై ఒక ఓటు వేయాలని కోరుకుంటున్నాను. మే 13న పోలింగ్ బూత్‌లు దద్దరిల్లేలా ఉండాలి. ఒక రోడ్ షోకి భూ కంపం వచ్చింది. తాడేపల్లి కొంప కంపిస్తోంది. ప్రజలంతా ఏకమై కూటమిని గెలిపించాలి. రాష్ట్ర కోసం 30రోజులు పని చేయండి. మీ అందరి కోసం ఐదేళ్లు పని చేసే బాధ్యత తాను తీసుకుంటానని చంద్రబాబు అన్నారు.

చైతన్యరథం

మీ అందరికీ ఎల్లప్పుడూ

## అల్లా రక్షణ, కరుణ ఉండాలి

**- ముస్లిం సోదరులకు చంద్రబాబు రంజాన్ శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): ముస్లిం సోదరులందరికీ టీడీపీ అధినేత చంద్రబాబు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలను ఆచరించి, నేడు రంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదరులందరికీ ఆ అల్లా రక్షణ, కరుణ ఎల్లప్పుడూ ఉండాలని... ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనంద, ఐశ్వర్యాలను భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నానన్నారు. ముస్లిం సోదరుల సంక్షేమానికి, అభివృద్ధికి, మనోభావాల పరిరక్షణకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల ముస్లింలకు అచ్చెన్నాయుడు రంజాన్ శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల్లోని ముస్లిం సోదర, సోదరీమణులకు పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే పవిత్ర 'రంజాన్ మాసం' అన్నారు. ఇటువంటి పవిత్ర మాస దీక్షలను ముగించుకొని రంజాన్ పండుగను జరుపుకుంటున్న మీకు, మీ కుటుంబసభ్యులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు. కొత్త నెలవంక రాకతో రాష్ట్ర ప్రజల జీవితాలు ఆనందమయం కావాలని, ప్రతీ ఒక్కరి ఇంటిలో సుఖసంతోషాలు నింపాలని ఆ 'అల్లా'ను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## అక్రమాలను ప్రశ్నిస్తే దాడులా: లోకేష్

అమరావతి (చైతన్యరథం): ఒంగోలులో టీడీపీ అభిమానులపై ఎమ్మెల్యేల బాలినేని శ్రీనివాసరెడ్డి అనుచరులు దాడికి పాల్పడటాన్ని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. దారుణ పరాజయ భయం వైకాపాని వెంటాడుతోంది..ఓవైపు ఫేక్ ప్రచారాలు, మరోవైపు దాడులకూ తెగబడుతున్నారని ఒక ప్రకటనలో లోకేష్ విమర్శించారు. వైసీపీ ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన అనుచరులు.. వాలంటీర్ల ఎన్నికల ప్రచారాన్ని నిలదీసిన టీడీపీ అభిమానులపై దాడికి దిగడం దుర్మార్గమైన చర్య. సమతానగర్ కాలనీ వాసులపై బాలినేని గ్యాంగ్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. అక్రమాలు నిలదీస్తాం, నిబంధనలు ఉల్లంఘిస్తే నిలబెడతాం.. సమాధానం చెప్పే దమ్ములేని పిరికిపందలే మహిళలు అని కూడా చూడకుండా ఇలా దాడులకు తెగబడతారు.ఎన్నికల అధికారులు బాలినేని గ్యాంగ్‌పై కేసునమోదు చేయాలి.దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని లోకేష్ డిమాండ్ చేశారు.

## వైసీపీ ప్రచారంలో వాలంటీర్లు

**నిలదీసిన టీడీపీ అభిమానులపై దాడి**

ఒంగోలు: ప్రకాశం జిల్లా ఒంగోలు సమతానగర్‌లో వైకాపా ప్రచారంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో వైకాపా అభ్యర్థి బాలినేని శ్రీనివాస్‌రెడ్డితో పాటు వాలంటీర్లు కూడా పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో వాలంటీరు పాల్గొనడంపై స్థానికులు, టీడీపీ అభిమానులు నిలదీశారు. దీంతో వారిపై వైకాపా కార్యకర్తలు దాడికి దిగారు. వైసీపీ కార్యకర్తల దాడిలో టీడీపీ నాయకుడు మోహన్ గాయపడ్డారు. విషయం తెలుసుకుని తెదేపా, జనసేన కార్యకర్తలు భారీగా అక్కడికి చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు మోహరించి ఇరువర్గాలను అదుపు చేశారు. తెదేపా నేత దామచర్ల జనార్ధన్, జనసేన నేతలు ఘటనపై ఫిర్యాదు చేసేందుకు ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు.

## 2019 తర్వాత కడప జిల్లాలో నియమితులైన హెూమ్‌గార్డులను ఇతర జిల్లాలకు బదిలీ చేయాలి

**- సీఈఓకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి ఫిర్యాదు**

అమరావతి(చైతన్యరథం):కడప జిల్లాలో 2019 తర్వాత నియమితులైన హెూంగార్డులను ఇతర జిల్లాలకు బదిలీ చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కు లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. సీఎం జగన్ ప్రతిపక్షంలో వున్నపుడు ఆయనకు ప్రైవేట్ సెక్యూరిటీగా వున్నవారిని, వారి దగ్గర పనిచేసిన వారందరినీ కడప జిల్లాలో హెూమ్ గార్డులుగా నియమించారని ఆ ఫిర్యాదులో తెలిపారు. ఆ విధంగా నియమితులైన హెూంగార్డులు పాత పరిచయాలతో అధికారులను తప్పుదారిపట్టించే అవకాశం ఉందని, అలాగే కొన్ని అంతర్గత విషయాలను వైస్సార్సీపీ నాయకులకు చేరవేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆ హెూంగార్డులను ఇతర జిల్లాలకు పంపాలి, లేకుంటే ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని సీఈఓను రామగోపాల్ రెడ్డి కోరారు.

# ఎదిరించే వాడు లేకపోతే బెదిరించేవాడిదే రాజ్యం

- నిడదవోలు సభలో పవన్ కల్యాణ్
- ఏపీలో అధికారం ఐదుగురి చేతుల్లో ఉంది
- ఏ ఒక్కరినీ వదిలేది లేదని హెచ్చరిక



నిడదవోలు(చైతన్యరథం): ఎదిరించే వాడు లేకపోతే బెదిరించేవాడిదే రాజ్యమని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన ప్రజాగళం సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఐదుగురి చేతిలో రాష్ట్రం నలిగిపోతోందన్నారు. అధికారం, పెత్తనం అంతా వారి చేతుల్లోనే ఉందని ధ్వజమెత్తారు. ఐదుగురు వ్యక్తులు ఐదు కోట్ల మంది ప్రజలను అణచివేస్తుంటే అందరూ కలిసి రావాలని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని భావించి పొత్తు పెట్టుకున్నామని పవన్ కల్యాణ్ వెల్లడించారు. ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. ఏదైనా నిలదీస్తే నాపై, చంద్రబాబుపై, పురందేశ్వరిపై బూతులు తిడతారు అని మండిపడ్డారు. ఏ ఒక్కరినీ వదిలేది లేదని, వచ్చేది కూటమి ప్రభుత్వమేనని హెచ్చరించారు. ఢిల్లీలో నరేంద్రమోదీ నాయకత్వం, ఏపీలో చంద్రబాబు అనుభవం, ఐదేళ్లుగా వైసీపీ దాడులను తట్టుకుని నిలబడిన జనసైనికులు, వీరమహిళలను కలుపుకుని వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం వచ్చామని వివరించారు. రౌడీ రాజ్యం పోవాలి, రామరాజ్యం రావాలి, ధర్మం నిలబడాలన్నదే తమ అజెండా అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగవ్వాలి, పరిశ్రమలు ఏర్పాటై అభివృద్ధి దిశగా రాష్ట్రం పయనించాలి అని పెద్ద మనసుతో ఆలోచించి సీట్ల సర్దుబాటు విషయంలో బాగా తగ్గామని, ముఖ్యంగా, సంస్థాగతంగా బలంగా ఉన్న చంద్రబాబు కూడా టీడీపీ విషయంలో బాగా తగ్గారని పవన్ వివరించారు. నిడదవోలు నుంచి ఈసారి జనసేన పార్టీ బరిలో ఉందని, కందుల దుర్గేష్ పోటీ చేస్తున్నారని వెల్లడించారు. కందుల దుర్గేష్ గెలిచిన వెంటనే నిడదవోలు నియోజకవర్గ సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని చెప్పారు. నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి జనసేన వద్ద ప్రణాళికలు ఉన్నాయని అన్నారు. వివేకా హత్య కేసు నిందితులను జగన్ వెనకేసుకుని వస్తున్నాడు. సొంత చెల్లెళ్లకే గౌరవం ఇవ్వని వ్యక్తికి సగటు ఆడపిల్లలు ఓ లెక్కా? 3 వేల మంది ఆడబిడ్డలు ఆచూకీ లేకుండా పోతే, ఈ సీఎం ఇప్పటివరకు మీడియా సమావేశం ఏర్పాటు చేయలేదు. 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. పార్లమెంటు ఉభయ సభల్లో 30కి పైగా సభ్యులు ఉండి కూడా రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో కానీ, అసెంబ్లీలో కానీ చర్చ జరపలేదని పవన్ విమర్శించారు.

# తుఫాన్‌లను మించిన విపత్తు జగన్ పాలన

- నిడదవోలు ప్రజాగళం సభలో పురందేశ్వరి



నిడదవోలు (చైతన్యరథం): తుఫాన్‌లను మించిన వైపరీత్యం ఈ వైసీపీ పాలన అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో బుధవారం రాత్రి నిర్వహించినప్రజాగళం సభకు చంద్రబాబు, పవన్ కల్యాణ్ తో పాటు పురందేశ్వరి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ, ఏపీలో వైసీపీ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు సాగనంపుదామా అన్న బలమైన కోరికతో ప్రజలు ఇవాళ ఈ సభకు జనసాగరంలా తరలివచ్చినట్టు కనిపిస్తోందని అన్నారు. ఐదేళ్ల కిందట వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రం కుదేలైందని అన్నారు. ఏపీ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, అభివృద్ధి అనే పదానికి తావు లేకుండా పోయిందని, పరిశ్రమల రాక మన బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయని పురందేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకానొక దశలో అభివృద్ధికి మారుపేరుగా ఉన్న ఏపీ ఇవాళ తలలేని మొండెంలా మిగిలిపోయిందని అన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోవడం ఎంత దౌర్భాగ్యమో మనందరం గుర్తించాలని, అలాంటి వేళ మనమందరం నడుం బిగించాల్సిన అవసరం ఆసన్నమైందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నాణ్యత లేని మద్యాన్ని పేదలతో తాగించి, మహిళల పుస్తెలు తెగినా ఫర్వాలేదు, మా జేబులు నిండితే చాలు అనే పరిస్థితులు చూస్తున్నాం... అని వివరించారు. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గానికి న్యాయం చేసే పరిస్థితి లేదని విమర్శించారు. బీసీ కమిషన్ కు కేంద్రం చట్టబద్ధత ఇస్తే, రాష్ట్రంలోని బీసీ కమిషన్ కు చట్టబద్ధత ఇవ్వకుండా బీసీ వర్గాలకు వైసీపీ ఏ విధంగా అన్యాయం చేస్తోందో ఒక్కసారి గమనించాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గానికి చెందిన డ్రైవర్ ను చంపి ఎమ్మెల్సీ అనంతబాబు డోర్ డెలివరీ చేస్తే ఆ కుటుంబానికి ఇప్పటివరకు న్యాయం జరగలేదని పురందేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే కచ్చితంగా మార్పు అవసరం ఉందని అన్నారు. ఇవాళ ప్రజల్లో కనిపిస్తున్న ఉత్సాహం చూస్తుంటే... నరేంద్ర మోదీ స్ఫూర్తి, చంద్రబాబు యుక్తి, పవన్ కల్యాణ్ శక్తి ఈ సభా ప్రాంగణంలో కనిపిస్తోందని వివరించారు. ఈ సమరోత్సాహాన్ని ఇదే విధంగా కొనసాగించాలని, మే 13న మన సత్తా ఏంటో వైసీపీ నాయకులకు చూపించాలి అని పురందేశ్వరి పిలుపునిచ్చారు.

## ▪ టీడీపీలో చేరిన ఇక్బాల్



వైసీపీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో హైదరాబాద్‌లో బుధవారం టీడీపీలో చేరారు. ఇక్బాల్‌కు కండువా కప్పి చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు.

## నేడు పీ గన్నవరం, అమలాపురంలో ప్రజాగళం సభలు

అమరావతి (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పీ గన్నవరం, అమలాపురం నియోజకవర్గాల్లో జరిగే ప్రజాగళం సభల్లో పాల్గొంటారు. బుధవారం రాత్రి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలులో బస చేసిన చంద్రబాబు గురువారం ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు పార్టీ నాయకులతో సమావేశమవుతారు. అనంతరం నిడదవోలు నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 3.25కి పీ గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట చేరుకుంటారు. సాయంత్రం 4 గంటల నుండి 5.30 వరకు అంబాజీపేట నాలుగురోడ్ల కూడలిలో జరిగే ప్రజాగళం సభలో పాల్గొంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గంలో సాయంత్రం 6.30కి అమలాపురం చేరుకుంటారు. అమలాపురం క్లాక్‌టవర్ సెంటర్‌లో రాత్రి 7 గంటల నుండి 8.30 వరకు ప్రజాగళం సభలో పాల్గొని రాత్రికి పట్టణంలోని కిమ్స్ మెడికల్ కాలేజీలో బస చేస్తారు.

# సంక్షేమంపై చర్చకు మేం రెడీ... జగన్ సిద్ధమా?

## సవాల్ విసిరిన యువనేత లోకేష్

- అడ్డగోలుగా అబద్ధాలు చెప్పడంలో జగన్ పీహెచ్‌డీ
- చంద్రబాబు వస్తే పెట్టుబడులు... జగన్ వస్తే దాడులు!



మంగళగిరి(చైతన్యరథం): సంక్షేమం పేరుతో పేదల ఖాతాల్లో రూ.10 వేసి రూ. 100 లాగేయడం జగన్ కు వెన్నతో పెట్టిన విద్య.. 5ఏళ్లలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్, కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందనే సాకుతో సంక్షేమ పథకాల్లో కోత విధిస్తున్నారు.. ఎవరి హయాంలో ఎక్కువ సంక్షేమం జరిగిందో చర్చించడానికి మేం రెడీ...మీరు సిద్ధమా అని యువనేత నారా లోకేష్ సీఎం జగన్‌రెడ్డికి సవాల్ విసిరారు. మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా చినకాకాని జూపిటర్ అపార్ట్‌మెంట్ వాసులతో బుధవారం యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... చరిత్రలో 100 సంక్షేమ పథకాలను రద్దుచేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని విమర్శించారు. కన్నార్పకుండా అబద్ధాలు చెప్పడంలో జగన్ పీహెచ్‌డీ చేశారు, ఎన్నికల సమయంలో ఎడపెడా హామీలిచ్చి ప్రజలు నిలదీస్తారని పరదాలు కట్టుకుని తిరుగుతున్నాడు. పేదవిద్యార్థుల ఉన్నత విద్య కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన విదేశీవిద్య పథకాన్ని నిర్వీర్యం చేశాడు. జగన్ ఇద్దరు కుమార్తెలు విదేశాల్లో చదువుతున్నారు, పేదపిల్లలు విదేశాలకు వెళ్లి మంచి చదువులు చదవకూడదా? విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎగనామం పెట్టాడు. మేం అధికారంలోకి వచ్చాక పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం తెస్తాం. ఫీజు బకాయిల కారణంగా యూనివర్సిటీలు, విద్యాసంస్థల్లో చిక్కుకుపోయిన 6 లక్షలమంది సర్టిఫికెట్లను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేసి విద్యార్థులకు అందజేస్తాం. జగన్ ఇచ్చిన హామీలపై ఎవరైనా నేరుగా లేదా సోషల్ మీడియాలో నిలదీస్తే తప్పుడు కేసులు బనాయించి వేధిస్తున్నారు. గత అయిదేళ్లుగా ఏపీ సమాజం భయంతో బతుకుతోంది. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదు. జగన్‌ను అరెస్టు చేస్తే వేలకోట్ల రూపాయల అవినీతి బయటకు వచ్చింది, చంద్రబాబుని అరెస్టు చేస్తే ఆయన చేసిన అభివృద్ధి గుర్తుకు వచ్చింది.

తప్పుడు కేసులతో చంద్రబాబును 53రోజులు జైలులో పెడితే ప్రపంచవ్యాప్తంగా 80 దేశాల్లో తెలుగుప్రజలు రోడ్లపైకి వచ్చిన ఆందోళనలు చేశారు. 5కోట్లమంది ప్రజల ఆశీస్సులతో ఆయన సింహంలా బయటకు వచ్చారు. చంద్రబాబు వస్తే రాష్ట్రానికి రోజుకో పెట్టుబడి వస్తుంది, జగన్ మళ్లీ వస్తే ప్రతిరోజూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై దాడుల వార్తలే కన్పిస్తాయి. అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధానికి మద్దతు తెలిపిన జగన్... అధికారంలోకి వచ్చాక మాటతప్పి మడమతిప్పారు. జగన్ ఒక విధ్వంస పాలకుడు... ప్రజావేదిక విధ్వంసంతో పాలన ప్రారంభించాడు. పోలవరం, అమరావతిని నాశనంచేసి మూడుముక్కలాట ఆడారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, జై అమరావతి మా నినాదం, అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో అమరావతి పనులు ప్రారంభిస్తాం. భూములిచ్చిన రైతులకు చెల్లించాల్సిన బకాయిలన్నీ వడ్డీతో సహా చెల్లిస్తామని యువనేత లోకేష్ స్పష్టం చేశారు.

# పట్టాలు రిజిస్ట్రేషన్ చేయిస్తానని ఆర్కే మోసం చేశారు!

*- లోకేష్ ఎదుట యార్లగడ్డ సుబ్బారావు కాలనీ వాసుల గోడు*



మంగళగిరి(చైతన్యరథం): పింఛన్ల విషయంలో టీడీపీపై జగన్ దుష్ప్రచారాన్ని నమ్మవద్దు, రాబోయే ప్రజా ప్రభుత్వంలో వాలంటీర్ల ద్వారా పింఛన్లతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలను ఇంటి వద్దే అందిస్తామని యువనేత నారా లోకేష్ చెప్పారు. చినకాకాని యార్లగడ్డ సుబ్బారావు కాలనీ వాసులతో యువనేత బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ప్రభుత్వ చేతగానితనం వల్లే ఈనెలలో సకాలంలో పింఛన్ అందక 32మంది చనిపోయారు. మా ప్రభుత్వం వచ్చాక పింఛన్‌ను 4వేల రూపాయలకు పెంచడంతోపాటు వాలంటీర్ల ద్వారా ఇతర సంక్షేమ పథకాలను అమలుచేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు సమస్యలను చెబుతూ... మా ప్రాంతంలో 400 కుటుంబాలు ఉన్నాయి, గత ఎన్నికల సమయంలో ఇళ్లపట్టాలు రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తానని చెప్పిన ఆర్కే ఐదేళ్లుగా కన్పించకుండా పోయారు. మా ప్రాంతంలో అంగన్ వాడీ భవనం, వాటర్ ట్యాంక్ నిర్మించాలి. స్కూలు, వీధిదీపాలు ఏర్పాటుచేయాలి. 1999లో చంద్రబాబు హయాంలో ఇచ్చిన ఇళ్లపట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి, శ్మశాన వాటిక ఏర్పాటుచేయాలి. యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. యువనేత లోకేష్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే ఆర్కేకు పనిచేసే మనసులేదు. ఆయన అద్భుతమైన నటుడు. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే కాలనీవాసులు కోరిన విధంగా ఇళ్లపట్టాలు రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తామని లోకేష్ హామీ ఇస్తారు. కాలనీవాసులు నా దృష్టికి తెచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పాటు, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు.





### యువగళం పాదయాత్రను కళ్లకు కట్టిన

# ‘శకారంభం’!

**యువనేత నారా లోకేష్ చేతులమీదుగా పుస్తకావిష్కరణ**



ఉండవల్లి (చైతన్యరథం): రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక యువగళం పాదయాత్రకు అక్షర రూపమిస్తూ సీనియర్ జర్నలిస్టు పెమ్మరాజు కృష్ణకిషోర్ రచించిన “శకారంభం” పుస్తకాన్ని టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష్ ఆవిష్కరించారు. ఉండవల్లి నివాసంలో బుధవారం ఉదయం పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాలచెంత 2023, జనవరి 27న ప్రారంభమైన యువగళం పాదయాత్ర... 97 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 2300 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు కొనసాగి గాజువాక పరిధిలోని అగనంపూడి వద్ద జనవరి అదే ఏడాది డిసెంబర్ 18న ముగిసింది. 5 కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ తొలి రోజు నుంచి ముగింపు వరకూ యువగళం జరిగిన తీరు, ఎన్ని అడ్డంకులు ఎదురైనా లోకేష్ పట్టుదలతో ముందుకు సాగిన విధానాన్ని శకారంభం పుస్తకంలో కళ్లకు కట్టారు. జగన్ పాలనలో బాధితులుగా మారిన వివిధవర్గాల ప్రజలకు నేనునాన్నని భరోసా ఇస్తూ లోకేష్ చేపట్టిన పాదయాత్రలో ప్రతి ఘట్టాన్ని ఈ పుస్తకంలో పొందుపరిచారు.

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... ప్రజాచైతన్యమే లక్ష్యంగా జైత్రయాత్రలా సాగిన యువగళం రాష్ట్ర రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసిందన్నారు. చారిత్రాత్మక పాదయాత్రకు అక్షరరూపమిచ్చిన మిత్రుడు కృష్ణకిషోర్ అభినందనీయులని, యువగళం ప్రధాన ఘట్టాలను రైజ్ యువర్‌వాయిస్ యూ ట్యూబ్ ఛానల్ ద్వారా ఆయన ప్రజలకు చేరవేశారని గుర్తుచేశారు. శకారంభం పుస్తక ప్రచురణకర్త బొద్దు వెంకటరమణ చౌదరితోపాటు ఇందులో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ యువనేత లోకేష్ అభినందనలు తెలిపారు.

## నవ్యాంధ్ర అభివృద్ధికి సీఐఐ విజన్ డాక్యుమెంట్

*- టీడీపీ యువనేత లోకేష్‌కి అందజేసిన ప్రతినిధులు*

అమరావతి (చైతన్యరథం):నవ్యాంధ్ర అభివృద్ధికి తాము రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సీఐఐ) ఏపీ ఛైర్మన్ డాక్టర్ వి మురళీకృష్ణ, వైస్ ఛైర్మన్ జి.మురళీకృష్ణల బృందం అందజేసింది. ఉండవల్లి నివాసంలో బుధవారం టీడీపీ యువనేతని కలిసిన సీఐఐ బృందం ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన మొదటి 100 రోజులలో చేపట్టాల్సిన చర్యలపై నివేదిక అందజేసింది. అభివృద్ధి, ఆదాయం పెంపు, ఉపాధి కల్పన వంటి కీలక అంశాలు ఈ విజన్ డాక్యుమెంటులో ఉన్నాయి. 2028 నాటికి భారత ఆర్థిక వ్యవస్థని బలోపేతం చేసే విధంగా సృజనాత్మకమైన అంశాలు ఈ పాలసీలో పొందుపరిచారు.



చైతన్యరథం

# భువనమ్మ పరామర్శ...

# కొండంత భరోసా!

- 194 కుటుంబాలకు అండగా నిలిచిన భువనమ్మ
- చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక ఆగిన 203 గుండెలు
- గతేడాది అక్టోబర్ 25న చంద్రగిరిలో ప్రారంభమైన నిజం గెలవాలి
- ఇప్పటికి 8,478 కి.మీ. మొత్తం ప్రయాణం 9,080 కి.మీ
- ప్రతి కార్యకర్త కుటుంబాన్ని నేరుగా కలిసి, వారిని ఓదార్చుతున్న భువనమ్మ
- 13న తిరువూరులో ముగియనున్న నిజం గెలవాలి



అమరావతి(చైతన్యరథం): నీతి.. నిజాయితీల కలబోత, విజనరీ, భావితరాల భవిష్యత్తు రూపకర్త, ఐటీ రంగానికి ఐకాన్, అగ్రదేశాధినేతల అభిమానాన్ని చూర గొన్న వ్యక్తి, పేద-బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, సంక్షేమం-అభివృద్ధితో కూడిన డబుల్ ఇంజిన్ సర్కార్ ను నడిపిన దార్శనికుడు, నిస్వార్థ సేవకుడు... నారా చంద్రబాబునాయుడు. రాష్ట్రాన్ని పీక్కుతింటున్న తోడేళ్లు తమకు అడుగడుగునా అడ్డొస్తున్నాడనే అక్కసుతో... అధికారాన్ని అడ్డు పెట్టుకుని, అధికారులను జేబులో పెట్టుకుని, చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి, సాక్ష్యాధారాలు లేకుండానే అరెస్టుచేసి జైలులో పెట్ట డమే ఏకైక లక్ష్యంగా పెట్టుకుని నిలువెత్తు నిజాయితీని గత ఏడాది సెప్టెంబర్ 9న చెరసాలలో అక్రమంగా బంధించాయి. నేటికీ సాక్ష్యాధారాల కోసం తలకిందులుగా తపస్సు చేస్తున్నాయి. నిజాయితీని బంధించడమేంటనే బాధ, ఆక్రోశం, ఆవేదనను తట్టుకోలేని 203 మంది కార్యకర్తల గుండెలు ఆ నాయకుడి కోసం ఆగి పోయాయి. రాష్ట్ర భవిష్యత్తును తీర్చి దిద్దే నాయకుడు ఓ వైపు చెరసాలలో బందీ కావడం... ఆ నాయకుడికి జరిగిన అన్యాయాన్ని తట్టు కోలేక తమ కుటుంబాలకు అన్యాయం చేస్తూ 203 మంది కార్యకర్తల ఆకస్మిక మరణం.అటు చెరసాలలో భర్తను.. ఇటు ఆ భర్తకోసం తల్లడిల్లి మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను చూసి భువనమ్మ చలించి పోయింది. కార్యకర్తల కుటుంబాలను తన కుటుంబంగా భావించి... ఆ కుటుంబ సభ్యు లను నేరుగా కలిసి, వారి కష్టాల్లో పాలుపంచుకోవాలని నిర్ణయించింది. నిజం గెలవాలి అనే కార్యక్రమాన్ని తన భుజస్కంధాలపైకి ఎత్తుకుని ఓ వైపు నిజాన్ని గెలిపిం చాలి... మరోవైపు పార్టీ బిడ్డల కుటుంబాలకు ఓదార్పు నివ్వాలి అనేది తన ప్రథమ కర్తవ్యంగా భావించింది. 2023 అక్టోబర్ 25న చేపట్టిన భువనమ్మ నిజం గెలవాలి కార్యక్రమం యావత్ రాష్ట్రాన్ని ఆలోచింప జేస్తోంది. ఈ నిజం గెలవాలి కార్యక్రమం ఈనెల 13న పూర్తికా నుంది. నిజం గెలవాలి పూర్తి వివరాలు....."

చంద్రబాబు అక్రమ అరెస్టుతో యావత్ భారతదేశం ఉలిక్కిపడింది. ఆయన గురించి తెలిసిన వివిధ రాష్ట్రా ల ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు షాక్‌కు గురైఆశ్చర్యంలో కొట్టుమిట్టాడుతున్న సమయం అది. వైసీపీ పాలనలో రాష్ట్రం నాలుగు తరాలు వెనక్కి పోయిందనే బాధలో ఉన్న రాష్ట్ర ప్రజలు, రానున్న ఎన్ని కల్లో చంద్రబాబుకే పట్టం కట్టాలని రాష్ట్రమంతా మాట్లాడుకుంటున్న కాలం. విషయాన్ని పసిగట్టిన బులుగురంగు తోడేళ్లు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో నిర్బంధించాలని తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతో నిర్ణయించుకున్నాయి. ఎలాంటి సాక్ష్యాధా రాలు లేకుండా, అసంబద్ధమైన వాదనలతో, కోర్టులకు అబద్ధపు సాక్ష్యాలు,ఆధారాలు చూపించి, న్యాయమూర్తులను ఏమార్చి నిజాన్ని 2023 సెప్టెంబర్ 9న రాజ మండ్రి జైల్లో నిర్బంధించారు. ఈచేదు నిజాన్ని జీర్ణించు కోలేని పార్టీ కార్యకర్తలు 203మంది ప్రాణాలొదిలారు. ఓ వైపు కటకటాల్లో నిర్బంధించబడిన నిజాన్ని గెలిపిం చడం... మరోవైపు పుట్టెడు దుఃఖంలో మునిగిన పార్టీ బిడ్డల కుటుంబాలను ఓదార్చడం ఈ రెండు కార్యక్రమాలను ఏక కాలంలో నిర్వహించడానికి నిజం గెలవాలి అనే కార్య క్రమాన్ని చేపట్టాలని భువనమ్మ సంకల్పించారు. 2023 అక్టోబర్ 25న చిత్తూరుజిల్లాలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో చంద్రగిరి నియోజకవర్గంలో భువనమ్మ నిజం గెలవాలి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కుటుంబ సభ్యులను పోగొట్టుకుని, ఎలాంటి ఆధారం లేక, దిక్కుతోచని పరిస్థితుల్లో మౌనంగా రోదిస్తున్న పార్టీ కార్యకర్తల కుటుంబాలకు మీకు నేనున్నానంటూ భువనమ్మ వారి ఇళ్లకు నేరుగా వెళ్లారు. వారి కన్నీరు తుడిచి, అధైర్య పడుతున్నవారికి ధైర్యాన్నిచ్చి, కుటుంబ పెద్దలను కోల్పోయి నిరాధారమైన కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూతనిచ్చి భరోసానిచ్చారు. మీ కష్టాల్లో, కన్నీటిలో పాలుపంచుకుంటానని హామీఇచ్చారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రారంభమైన భువనమ్మ నిజం గెలవాలి కార్యక్రమం రోజురోజుకీ ఓ ప్రభంజనంలా మారింది. మహిళలు, యువకులు పెద్దఎత్తున భువనమ్మకు బ్రహ్మరథం పట్టారు. తనకు సంఘీభావం తెలిపేందుకు వందలు, వేల సంఖ్యలో వచ్చిన కార్యకర్తలు, అభిమానులు, స్థానికులనుద్దేశించి భువనమ్మ మాట్లాడి రాష్ట్రానికి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ఎండగడుతున్నారు. వైసీపీ ప్రభుత్వ దోపిడీ విధానాలు, దుర్మార్గాలపై భువనమ్మ తనదైన శైలిలో రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు, మహిళలు, భావితరాల భవిష్యత్తుపై వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న దుర్మార్గపు విధానాలు, చేస్తున్న అరాచకాలను ప్రజల్లో ఎండగడుతున్నారు. తోటి తెలుగురాష్ట్రం సస్యశ్యామలంగా ఉండడం... అభివృద్ధిలో ముందు వరుసలో నిలబడాల్సిన మన రాష్ట్రం గంజాయి, డ్రగ్స్ మత్తులో మునిగిపోవడం పట్ల భువనమ్మ ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రజల్లో అవిశ్రాంతంగా అవగాహన కల్పిస్తున్నారు. మహిళల మాంగల్యాలు కల్తీ మద్యానికి బలికావడాన్ని భువనమ్మ తీవ్రంగా ఆక్షేపిస్తూ..మహిళలను చైతన్యవంతులను చేస్తున్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మహిళలపై దాడులు, అకృత్యాలు పెరిగిపోవడం మహిళల ఉనికికే ప్రమాదమనే విషయంపై మహిళల్లో అవగాహన పెంచుతున్నారు. రాష్ట్రం బాగుండాలంటే, మహిళలు సురక్షితంగా ఉండాలంటే, యువత భవిష్యత్తు బాగుండాలంటే, రాష్ట్రం సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలంటే అరాచకపాలన అంతమే ఏకైక తారకమంత్రమని ప్రజలకు వివరిస్తున్నారు. దుర్మార్గపు పాలనను ఈ రాష్ట్రంలో అంతం చేయడానికి రాష్ట్ర ప్రజలు తమ ఓటు హక్కును ఆయుధంగా మలచుకోవాలని, ప్రజలు ఓటును సక్రమంగా వినియోగించుకోవడం వల్లనే తమ హక్కులను సాధించుకోగలరని భువనమ్మ ప్రతి మీటింగ్ ప్రాంతంలో వివరిస్తున్నారు. రాష్ట్రంలో ఓటు కలిగిన ప్రతి పౌరుడు తమ బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తప్పకుండా రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని, ఎవరూ బద్ధకించకూడదని, వచ్చే ఎన్నికలు చాలా కీలకమని రాష్ట్ర ప్రజలకు గట్టిగా చెబుతున్నారు.

## రోడ్లు ఎలా ఉన్నా..

వైసీపీ పాలనలో రాష్ట్రంలో రోడ్లు కనిపించని పరిస్థితి. ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గుంతలు, రాళ్లు పైకి తేలిన రోడ్లు, రోడ్డు మీదకు వస్తే తిరిగి ప్రాణాలతో ఇళ్లకు వెళతామో లేదో చెప్పలేని పరిస్థితులు నెల కొన్నాయి. ఇలాంటి రోడ్లపై భువనమ్మ సాహసోపేతమైన ప్రయాణం చేయడం చెప్పుకోదగిన అంశం. ఒళ్లు ఎన్నివిధాలుగా కుదుపులకు గురైనా... పార్టీ బిడ్డలను కలుసుకోవడమే ప్రధానమంటూ భువనమ్మ కంకణం కట్టుకున్నారు. ఎంతటి కష్టతరమైన ప్రయాణాలనైనా లెక్కచేయకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని, పార్టీ బిడ్డలను కలిసి, వారిని ఓదార్చడంలో భువనమ్మ తనదైన ముద్ర వేశారనడంలో అతిశయోక్తి లేదు.

- (మిగతా వివరాలు 8లో)

## కార్యకర్తల పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్టులో ఉచిత విద్య

చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనస్తాపానికి గురై చనిపోయిన పార్టీ కార్యకర్తల బిడ్డలకు భువనమ్మ విద్యను వరంగా ఇస్తున్నారు. కార్యకర్తల కుటుంబాలను పరామర్శించే సమయంలో మరణించిన కార్యకర్తకు ఎంతమంది పిల్లలు? వారు ఏం చేస్తున్నారు? చదివే పిల్లలు ఉంటే ఏం చదువుతున్నారు? ఏం చదివారు? కుటుంబ సభ్యులు ఏం పనులు చేస్తున్నారు? జీవనాధారం ఏంటి? ఇలా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అడిగి తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో చదువుకునే విద్యార్థులకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఉచిత విద్య అందిస్తూ.. వారికి ఊతమందిస్తున్నారు. వారు ప్రయోజకులు అయ్యి..ఆ కుటుంబాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా తీర్చిదిద్దుతామని భువనమ్మ భరోసా ఇస్తున్నారు. ఇలా భువనమ్మ ఇప్పటి వరకు దాదాపు 50మంది విద్యార్థులకు ఎన్టీఆర్ ట్రస్టులో ఉచిత విద్యను అందించే బాధ్యతను తీసుకున్నారు.

## 9,080 కిలోమీటర్ల సుదీర్ఘ ప్రయాణం..

### భువనమ్మ కఠోర దీక్షకు నిదర్శనం

ఇంటి బాధ్యతలను చక్కదిద్దుకోవడం, కుటుంబ సభ్యుల యోగక్షేమాలు చూసుకోవడం, హెరిటేజ్ కంపెనీ బాధ్యతలు, ఎన్టీఆర్ ట్రస్టు, మోడల్ స్కూల్ నిర్వహణ బాధ్యతలను చూసుకుంటున్న భువనమ్మ తీసుకున్న ఓ సాహసోపేతమైన నిర్ణయం..నిజం గెలవాలి కార్యక్రమం. ఈ కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో ఓ సువర్ణ అధ్యాయం. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ చూడనటువంటి దిక్కుమాలిన రోడ్లను సైతం భువనమ్మ దాటుకుంటూ పార్టీ కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారికి అండగా నిలిచారు. 13 విడతల కార్యక్రమంలో 8,478 కిలోమీటర్లు భువనమ్మ రోడ్డు మార్గంలో ప్రయాణం(హైదరాబాద్ నుండి ఏపీకి వచ్చిన దూరాన్ని మినహాయించి) చేశారు. హైదరాబాద్ నుండి ఏపీకి ప్రయాణించిన దూరాన్ని కూడా లెక్కిస్తే దాదాపు 15వేల కిలోమీటర్లు తిరిగినట్లే. ఈ వారం జరగనున్న మలివిడత కార్యక్రమంలో భువనమ్మ మరో 602 కిలోమీటర్లు ప్రయాణించబోతున్నారు. వీటితో కలిపి మొత్తం నిజం గెలవాలి కార్యక్రమంలో భువనమ్మ రోడ్డు మార్గం ద్వారా 9,080 కిలోమీటర్లు ప్రయాణం చేసినట్లు అవుతుంది. అర్ధరాత్రి 12గంటలు, ఒక్కోసారి ఒంటిగంట అయినప్పటికీ భువనమ్మ ఎక్కడా అలిసిపోకుండా ఓర్పుగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించారు. కొన్నిసార్లు కారులో ప్రయాణిస్తున్న సమయంలోనే భోజనం చేస్తూ, ప్రయాణాన్ని ఎక్కడా ఆపకుండా భువనమ్మ తన అకుంఠిత దీక్షను చాటుకున్నారు.. యావత్ నిజం గెలవాలి టీమ్‌కు ఆదర్శంగా నిలుస్తూ కార్యకర్తల కుటుంబాల వద్దకు చేరుకున్నారు. మీకు మేమున్నామంటూ ధైర్యం చెప్పారు. పార్టీ బిడ్డలు మా బిడ్డలు..మీరు కష్టాల్లో ఉంటే నేను చూస్తూ ఉండలేను.. మీకు పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబ సభ్యులను ఒకచోటుకు తీసుకొచ్చి, వారికి ఋణమో, ధనమో చేతిలో పెట్టే అవకాశం ఉన్నా.....భువనమ్మ ఆ అవకాశాన్ని తోసిపుచ్చి...స్వయంగా తానే కార్యకర్తల ఇళ్లకు వచ్చి కార్యకర్తల పట్ల పార్టీ కుటుంబానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో నిరూపించారు. తెలుగుదేశంపార్టీ... కార్యకర్తల పార్టీ అనే సందేశాన్ని యావత్ రాష్ట్రానికి చాటిచెప్పారు.



చైతన్యరథం

# నేటినుండి తుదివిడత నిజం గెలవాలి

- మూడురోజుల పాటు బాధిత కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ
- ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కార్యక్రమం
- గతేడాది అక్టోబర్ 25న ప్రారంభం, 13న తిరువూరులో ముగింపు



అమరావతి (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడి సతీమణి భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమం చివరి దశకు చేరుకుంది. ఈ నెల 11న మొదలు కానున్న తుది విడత నిజం గెలవాలి కార్యక్రమం 13న ముగుస్తుంది. గుంటూరు, నరసరావుపేట, విజయవాడ పార్లమెంటు నియోజక వర్గాల్లో నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమం జరుగుతుంది. 11న తెనాలి, వినుకొండ నియోజక వర్గాల్లో, 12న వినుకొండ, తిరువూరు నియోజకవర్గాల్లో, 13న తిరువూరు నియోజకవర్గంలో పర్యటిస్తారు. గతేడాది అక్టోబర్ 25న చంద్రగిరి నియోజకవర్గంలో ప్రారంభమైన ఈ కార్యక్రమం, 13న ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో ముగియనుంది. గతేడాది సెప్టెంబర్ 9న చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనస్తాపానికి గురై పలువురు కార్యకర్తలు, అభిమానులు గుండె పగిలి మృతి చెందారు. మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పేందుకు భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా బాధిత కుటుంబాలను భువనేశ్వరి నేరుగా పరామర్శిస్తున్నారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక రాష్ట్ర వ్యాప్తంగా 203మంది అభిమానులు, కార్యకర్తలు గుండెపోటుతో మృతి చెందినట్లు పార్టీ వర్గాలు నిర్ధారించాయి. ఈ నెల 11, 12, 13వ తేదీల్లో పరామర్శించే కుటుంబాలను కలుపుకుని మొత్తం 203 కుటుంబాలకు పరామర్శ పూర్తవనుంది. పరామర్శతో పాటు ప్రతి బాధిత కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున భువనేశ్వరి ఆర్థికసాయం అందించారు. గురువారం నుండి జరిగే మూడు రోజుల పర్యటనతో కలిపి మొత్తం 94 నియోజకవర్గాల్లో భువనేశ్వరి పర్యటన పూర్తవనుంది.

### ప్రజల మధ్యనే ఉంటూ... సమస్యలు శ్రద్ధగా వింటూ...

ప్రతి వారంలో నాలుగైదు రోజుల పాటు సాగిన ఈ పర్యటనలో భువనేశ్వరి ప్రజల మధ్యనే గడిపారు. క్షేత్రస్థాయిలో పేద విద్యార్థినులను కలిసి ఇబ్బందులను తెలుసుకున్న భువనేశ్వరి....కలలకు రెక్కలు అనే పథకాన్ని మహిళా దినోత్సవం రోజున ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరే విద్యార్థినులకు ప్రభుత్వ గ్యారంటీతో వడ్డీలేని రుణాలు అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. కార్యక్రమం ప్రారంభంలో ప్రత్యర్థి పార్టీల నేతలు రాజకీయ విమర్శలు చేసినప్పటికీ భువనేశ్వరి పట్టించుకోకుండా ముందుకు సాగారు.

### 11.04.24 నిజం గెలవాలి షెడ్యూల్

సాయంత్రం 4:30 - విజయవాడ విమానాశ్రయానికి రానున్న భువనేశ్వరి.

6:30 - తెనాలి నియోజకవర్గం, తెనాలి మండలం, కొలకలూరు గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

రాత్రి 9:05 - వినుకొండ నియోజకవర్గం, శావల్యపురం మండలం, వేల్పూరు గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

9:55 - వినుకొండ నియోజకవర్గం, అద్దంకి రోడ్డు, శారదాంబ రెసిడెన్సీ వద్ద రాత్రి బస.

## నేడు, రేపు కోయంబత్తూరులో బీజేపీ తరపున లోకేష్ ప్రచారం




అమరావతి(చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తమిళనాడులోని కోయంబత్తూరులో ఈ నెల 11, 12 తేదీల్లో ఎన్నికల ప్రచారం చేయనున్నారు. కోయంబత్తూరు ఎంపీ అభ్యర్థి, బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై కుప్పుస్వామికి మద్దతుగా లోకేష్ ప్రచారం చేయనున్నారు. తెలుగువారు ఎక్కువగా స్థిరపడిన ప్రాంతాల్లో లోకేష్ ప్రచారం నిర్వహిస్తారు. 11వ తేదీ, గురువారం రాత్రి 7 గంటలకు పీలమేడు ప్రాంతంలో తమిళనాడు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభలో లోకేష్ పాల్గొంటారు. 12వ తేదీ ఉదయం 8గంటలకు సింగనల్లూర్ ఇందిరా గార్డెన్స్‌లో తెలుగు పారిశ్రామికవేత్తలతో సమావేశమై అన్నామలై విజయానికి సహకరించాలని లోకేష్ కోరతారు.

## 'నాకు షాక్ కొట్టింది'

- కరెంటు బిల్లులు సోషల్ మీడియాలో షేర్ చేయాలి
- విద్యుత్‌ఛార్జీలపై నిరసనలకు లోకేష్ పిలుపు

అమరావతి(చైతన్యరథం): విద్యుత్‌ఛార్జీలపై వినూత్న నిరసనలకు టీడీపీ యువనేత లోకేష్ పిలుపు ఇచ్చారు. 'నాకు షాక్ కొట్టింది' (#NakuShockKottindhi) హ్యాష్‌ట్యాగ్‌తో విద్యుత్ బిల్లులను సోషల్ మీడియాలో షేర్ చేయాలంటూ ఎక్స్ వేదికగా లోకేష్ పిలుపు ఇచ్చారు.

### జగన్ బాదుడే... బాదుడు!

ఈ నెల మీ కరెంట్ బిల్లు ఎంత వచ్చింది? బిల్లు ముట్టుకుంటే షాక్ కొట్టిందా? షాక్ కొడితే మీ కరెంట్ బిల్లును సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ పై 'నాకు షాక్ కొట్టింది' హ్యాష్ ట్యాగ్‌తో షేర్ చేయండి అని ఎక్స్‌లో లోకేష్ పోస్ట్ చేశారు.




## భువనమ్మ పరామర్శ... కొండంత భరోసా!



(7వ పేజీ తరువాయి)

### పార్టీ బిడ్డల కుటుంబాలకు రూ.3లక్షల ఆర్థికసాయం

చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక ప్రాణాలొదిలిన 203మంది కార్యకర్తల కుటుంబాలకు భువనమ్మ ఆర్థిక సాయాన్ని అందిస్తూ వారికి బాసటగా నిలిచారు. ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయాన్ని వివిధ రూపాల్లో అందించారు. కార్యక్రమం ప్రారంభంలో కార్యకర్తల కుటుంబాలకు చెక్కుల ద్వారా ఆర్థికసాయాన్ని అందించారు. ఎన్నికల కోడ్ సమీపిస్తున్న తరుణంలో...మిగిలిన కార్యకర్తల కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్లోకి ఆర్థికసాయాన్ని ముందుగానే భువనమ్మ జమచేశారు. ఆర్థికసాయాన్ని ఇచ్చేశాం కదా.. అని భువనమ్మ చేతులు దులిపేసుకోలేదు. ఎందుకంటే భువనమ్మ తన బిడ్డల కుటుంబాలను నేరుగా కలిసి ఓదార్చాలి..వారికి మేమున్నామనే నమ్మకాన్ని కలిగించాలని దృఢమైన నిర్ణయాన్ని తీసుకున్నారు.

### వివిధ వర్గాలతో ప్రత్యేక కార్యక్రమాలు... ప్రధాన సమస్యలపై చర్చ

నిజం గెలవాలి కార్యక్రమంలో నారా భువనేశ్వరి వివిధ వర్గాల ప్రజలతో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా మమేకమయ్యారు. ఆయా వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఆసమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విషయంలో కీలకబాధ్యత చేపట్టారు. ఇప్పటివరకు జరిగిన 13 విడతల నిజం గెలవాలి కార్యక్రమంలో 9 ప్రత్యేక కార్యక్రమాల్లో భువనమ్మ పాల్గొన్నారు.

1. దర్శి నియోజకవర్గంలో సీనియర్ సిటిజన్స్‌తో ముఖాముఖి.
2. తాడికొండ నియోజకవర్గంలో మహిళా పాడిరైతులతో ముఖాముఖి.
3. ధర్మవరం నియోజకవర్గంలో చేనేత మహిళలతో ముఖాముఖి.
4. కుప్పం నియోజకవర్గంలో మహిళలతో ముఖాముఖి.
5. పాడేరు నియోజకవర్గంలో గిరిజనులతో ముఖాముఖి.
6. పత్తికొండ నియోజకవర్గంలో మొదటిసారి ఓటు వేయబోతున్న యువతతో ముఖాముఖి.
7. గూడూరు నియోజకవర్గంలో రోజువారి కూలి మహిళలతో ముఖాముఖి.
8. మచిలీపట్నం నియోజకవర్గంలో గంగపుత్రుల కుటుంబాలతో ముఖాముఖి.
9. నంద్యాల నియోజకవర్గంలో ముస్లిం మహిళలతో ముఖాముఖి.

అందుకే ఎన్ని అవరోధాలు, అడ్డంకులు, రోడ్లు అనుకూలించకపోయినా, ఎన్ని ముఖ్యమైన పనులు అడ్డొచ్చినా వాటినన్నింటినీ సాధ్యమైనంత వరకు పక్కన పెట్టి పార్టీ బిడ్డల కుటుంబాలను భువనమ్మ దగ్గరకు వెళ్లి ఓదారుస్తున్నారు.

### ఎన్టీఆర్ జిల్లాలో నిజం గెలవాలి ముగింపు

2023 అక్టోబర్ 25న చిత్తూరుజిల్లా, చంద్రగిరి నియోజకవర్గంలో ప్రారంభమైన నిజం గెలవాలి కార్యక్రమం..ఈనెల 13న ఉమ్మడి కృష్ణాజిల్లా..నేటి ఎన్టీఆర్ జిల్లాలో పూర్తికానుంది. ఇప్పటి వరకు 13 విడతల్లో నిజం గెలవాలి కార్యక్రమం జరిగింది. 13విడతల్లో 44రోజులు భువనమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ 44రోజుల్లో 25పార్లమెంటు నియోజకవర్గాలు, 92 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించారు. ఇప్పటి వరకు 194మంది కార్యకర్తల కుటుంబాలను భువనమ్మ పరామర్శించారు. ఈ వారం కార్యక్రమంలో మరో రెండు నియోజకవర్గాల్లో భువనమ్మ పర్యటించడంతో మొత్తం పర్యటించిన అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 94కు చేరనుంది. అదేవిధంగా మలివిడత కార్యక్రమంలో మరో 9మంది కార్యకర్తల కుటుంబాలను భువనమ్మ పరామర్శించబోతున్నారు. వీటితో కలిపి మొత్తం 203మంది కార్యకర్తల కుటుంబాల పరామర్శ పూర్తికానుంది.

### భువనమ్మకు బ్రహ్మరథం పడుతున్న మహిళలు...

నిజం గెలవాలి కార్యక్రమం చేస్తున్న భువనమ్మకు యావత్ రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టారు. భువనమ్మ పరామర్శించబోతున్న కార్యకర్త కుటుంబం వద్ద ఆమెను కలిసి, సంఘీభావం తెలిపేందుకు మహిళలు పెద్దఎత్తున చేరుకుంటున్నారు. అమ్మా...మీకు మేమున్నాం..అధైర్యపడొద్దని చెబుతున్నారు. భువనమ్మకు హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతున్నారు. అర్ధరాత్రి సమయాల్లో సైతం భువనమ్మ రాకకోసం మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఎదుచూస్తూ రోడ్లపై నిలబడుతూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. కొన్ని కొన్ని ప్రాంతాల్లో భువనమ్మకు వినూత్న రీతిలో స్వాగతం పలుకుతున్నారు. మహిళలు తనపై చూపుతున్న అభిమానానికి భువనమ్మ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతూ ముందుకు సాగుతున్నారు.

# అభివృద్ధి అంటే 'మంగళగిరి మోడల్' అనేలా చేసిచూపిస్తా!



మంగళగిరి(చైతన్యరథం): దేశం మొత్తం అభివృద్ధి అంటే గుజరాత్ మోడల్ అంటారని... రాబోయే రోజుల్లో మంగళగిరి మోడల్ అనేలా అభివృద్ధి చేస్తానని యువనేత నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం చినకాకానిలోని జూపిటర్ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ వాసులతో బుధవారం యువనేత సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. ఈ ఉగాదితోనైనా విధ్వంసపాలన నుంచి ప్రజలకు విముక్తి కలగాలని కోరుకుంటున్నా. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే ఆర్కేను నిలదీయాలి. వందరోజుల్లో అమరావతి పనులు ప్రారంభించి పెద్దఎత్తున ఉపాధి అవకాశాలను కల్పిస్తాం. అభివృద్ధిలో దేశం మొత్తం మంగళగిరి వైపు చూసేలా చేస్తాం. ఐటీ, ఇతర పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పాటు కుళాయి ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తాం. పెరిగిన పన్నులు, ధరలను తగ్గిస్తాం. బ్లాక్ మోడల్ తరహాలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తాం. దక్షిణ భారతంలోనే మంగళగిరిని గోల్డ్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం. దీంతో అదనంగా 40వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మంగళగిరి నియోజకవర్గంలో గంజాయి పెద్ద సమస్యగా ఉంది. ముఖ్యమంత్రి ఇంటికి సమీపంలోనే పెద్దఎత్తున గంజాయి లభిస్తోంది. సీఎం ఇంటి సమీపంలో గ్యాంగ్ రేప్ జరిగి ఏళ్లు గడిచినా నిందితులను పట్టుకోలేదు. వంద రోజుల్లో గంజాయి సమస్యలకు చెక్ పెడతాం. 2019 ఎన్నికల్లో 5,350 ఓట్లతో నేను ఓడిపోయాను. అప్పటి నుంచి కసితో పనిచేస్తున్నా. మంగళగిరిలో గతంలో ఎవరూ చేయని విధంగా 29

- ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన ఆర్కేను ప్రజలు నిలదీయాలి
- ఈ ఉగాదితోనైనా విధ్వంసపాలన నుంచి ప్రజలకు విముక్తి కలగాలి
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ప్రతిపక్షంలో ఉండగానే బీపీవో కంపెనీ తీసుకువచ్చి 150 మందికి ఉద్యోగాలు కల్పించాం. ఈ ఎన్నికల్లో ప్రజలు నన్ను ఆశీర్వదిస్తే దేశం మొత్తం మంగళగిరివైపు చూసేలా అభివృద్ధి చేస్తానని యువనేత లోకేష్ చెప్పారు.



## లోకేష్ దృష్టికి అపార్ట్‌మెంట్ వాసుల సమస్యలు



జూపిటర్ అపార్ట్‌మెంట్ వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. అమరావతి రాజధానికి భూములిచ్చిన రైతులకు కౌలు ఇవ్వడం లేదు. 80శాతం మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు డబ్బు పడలేదు. గన్నవరం విమానశ్రయంలో అంతర్జాతీయ సర్వీసులు కల్పించాలి. గోపాల మిత్రలను ఆదుకోవాలి. కోతలు లేకుండా సంక్షేమ కార్యక్రమాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. విదేశీ విద్య పథకాన్ని నిలిపివేసి ఇబ్బంది పెడుతున్నారు. ఎస్ఆర్ఎం, విట్‌కు వెళ్లే రోడ్లు పాడైపోయాయి, చదుకున్న యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. లోకేష్ స్పందిస్తూ వచ్చే ప్రభుత్వంలో గోపాల మిత్రలను ఆదుకుంటామని, గన్నవరం విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించి, ఇంటివద్దకే పెన్షన్లతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అందిస్తామన్నారు. పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని తీసుకురావడంతో పాటు 6 లక్షల మంది విద్యార్థులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేసి సర్టిఫికెట్లు అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు.



## నేలపై తిరిగితే అభివృద్ధి కనిపిస్తుంది

-పెమ్మసాని

గుంటూరు పార్లమెంటు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... చంద్రబాబు హయాంలో ఏం అభివృద్ధి జరిగిందని జగన్ అంటున్నారు, బాబు హయాంలో చేసిన అభివృద్ధి చూడాలంటే హెలికాప్టర్లపై కాకుండా నేలపై తిరగాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 24వేల కిమీల సీసీ రోడ్లు వేశారు. పట్టిసీమ నిర్మాణంతో రైతులను ఆదుకున్నారు. మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం. ఎన్నికలు రాగానే జగన్ ఓట్ల రాజకీయం ఆడుతున్నారు. వైసీపీ వాళ్లు కాకపోతే పింఛన్లు తీసేస్తున్నారు. పింఛన్ల పేరుతో వికృత రాజకీయ క్రీడకు తెరలేపారు. శవరాజకీయాలు చేస్తున్న జగన్‌ను ప్రజలంతా తిప్పికొట్టాలని పెమ్మసాని పిలుపునిచ్చారు.

## విజనరీ లీడర్ అవసరం: చిల్లపల్లి

జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం ఒకతరం వెనకబడి పోయిందన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రం కోలుకోవాలంటే చంద్రబాబు లాంటి విజనరీ లీడర్ అవసరం. వైసీపీ అధికారంలోకి వచ్చాక మంగళగిరి ప్రాంతంలో బిల్డర్లు పారిపోయారు. రాష్ట్రాన్ని జగన్ యాచించే స్థాయికి దిగజార్చాడు.
ఐదేళ్లు దోపిడీపై తప్ప అభివృద్ధిపై దృష్టిపెట్టలేదు. ఆహ్లాదాన్ని పంచే హాయ్‌ల్యాండ్ నేడు బూత్ బంగ్లా మాదిరి తయారైంది, లోకేష్ గెలుపు - మంగళగిరి అభివృద్ధికి మలుపు కాబోతుంది. రాష్ట్రమంతా మంగళగిరివైపు చూస్తోంది. మరోమారు వైసీపీ ఉచ్చులో పడకుండా ఓటర్లు విచక్షణతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. వైసీపీ అంటేనే గొడవల బ్యాచ్, ఎటువంటి గొడవ చేసినా డైవర్ట్ కాకుండా లోకేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని శ్రీనివాసరావు విజ్ఞప్తిచేశారు.







చైతన్యరథం

# హైకోర్టు తప్ప అన్నింటినీ జగన్ తాకట్టు పెట్టారు!



- అదుక్కోవడానికి చిప్పకూడా మిగల్చలేదు
- అహర్నిశలు కష్టపడతాం.. గతవైభవం తెస్తాం
- ఈమని రచ్చబండ సభలో యువనేత నారా లోకేష్

మంగళగిరి/దుగ్గిరాల (చైతన్యరథం): ఐదేళ్ల పాలనలో హైకోర్టు మినహా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ భవనాలను జగన్‌రెడ్డి తాకట్టు పెట్టారు, రాష్ట్ర పరిపాలనా కేంద్రం సచివాలయం నుంచి పిల్లలు చదువుకునే స్కూళ్ల వరకు దేనినీ వదల్లేదు, 12లక్షల కోట్ల రూపాయలు అప్పుచేసి అదుక్కోవడానికి చిప్పకూడా లేకుండా చేశారని యువనేత నారా లోకేష్ ధ్వజమెత్తారు. దుగ్గిరాల మండలం ఈమని రచ్చబండ సభలో యువ నేత లోకేష్ మాట్లాడుతూ... అహర్నిశలు కష్టపడి రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని గాడిలో పెడతాం. జగన్ నిర్వాకం కారణంగా వ్యవసాయరంగం నిర్వీర్యమైంది. రైతు ఆత్మహత్యల్లో 3వ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో రాష్ట్రాన్ని నిలిపారు. అన్నదాతలను ఆదుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. కేజీ నుంచి పీజీ వరకు సిలబస్‌లో సమూల మార్పులు తెస్తాం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతతో కూడిన పాఠ్యాంశాలు ప్రవేశపెడతాం. మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేస్తాం. విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తాం. ఎన్నికల్లో ఒంటరిగా వస్తానని చెబుతున్న జగన్ శవాలతో వస్తున్నారు, 2014లో తండ్రి శవం, 2014లో బాబాయి శవంతో వచ్చారు, ఇప్పుడు 32మంది వృద్ధులను చంపి శవరాజకీయం చేస్తున్నారు. ఎన్నికల తర్వాత వాలంటీర్లతోనే వృద్ధులకు 4వేల పెన్షన్ అందజేస్తాం. ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం పేదల పక్కా ఇళ్లనిర్మాణానికి 5నుంచి 7లక్షలు ఖర్చవుతోంది. ప్రభుత్వం ఇస్తున్న 1.8లక్షలు ఏ మూలకు సరిపోవడంలేదు. మేం అధికారంలోకి వచ్చాక మెరుగైనటెక్నాలజీతో పేదలకు ఇళ్లు నిర్మించిఇస్తాం.జగన్ మాదిరి ఇచ్చిన హామీలు అమలుచేయకుండా పరదాలుకట్టుకుని తిరిగేబ్యాచ్ మేం కాదు, అయిదేళ్లలో ఇచ్చిన ప్రతిహామీని అమలు చేసి తీరుతామని యువనేత లోకేష్ స్పష్టం చేశారు.

# ఈమని గ్రామం నుంచే అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

- అభివృద్ధి అంటే వైసీపీ ప్రజాప్రతినిధులకు తెలుసా?
- దుగ్గిరాలలో పసుపు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేస్తాం
- 18న మంగళగిరి ప్రజల సమక్షంలో నామినేషన్ దాఖలు
- దుగ్గిరాల, తాడేపల్లి రూరల్ మండలాల రచ్చబండ సభల్లో యువనేత నారా లోకేష్



దుగ్గిరాల/తాడేపల్లి రూరల్(చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో మంగళగిరి నుంచి శాసన సభ్యుడిగా ఎన్నికయ్యాక ఈమని నుంచే అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం ఈమని, తాడేపల్లి రూరల్ చిర్రావూరు, గుండిమెడ గ్రామాల్లో బుధవారం జరిగిన రచ్చబండ సభల్లో యువనేత లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో రెండు ఎంపీటీసీలు, సర్పంచ్ స్థానాల్లో ఇక్కడ టీడీపీ అభ్యర్థులను గెలిపించారు. ఎన్నికల్లో గెలుపొందాక అభివృద్ధి పనులతో ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటా. దుగ్గిరాల ప్రాంతంలో పసుపు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో ఇక్కడి రైతులను ఆదుకుంటాం. గత ఎన్నికల్లో మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న ఆర్కే.. ఐదేళ్లపాటు కన్పించకుండా పోయారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా ఆర్కే నెరవేర్చారా? 5ఏళ్ల తర్వాత రోడ్లపై ఇప్పుడు ప్యాచ్ వర్క్ లు చేసి గోతులు పూడుస్తున్నారు. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో వైసీపీ ప్రభుత్వానికి తెలుసా? ధన దాహంతో ఇసుకను అందుబాటులో లేకుండా చేయడంతో 70మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. నేను గత ఎన్నికల్లో ఓడిపోయినా మంగళగిరి సొంతం అనుకొని అంటిపెట్టుకొని సేవలు చేస్తున్నా. సొంత నిధులతో 29సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నా. 25 సంవత్సరాలుగా ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వారు నేను చేసిన పనుల్లో పదోవంతైనా చేశారా? భూగర్భ డ్రైనేజితో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం. కృష్ణానది జలాలతో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తాం. మంగళగిరి-తెనాలి, తెనాలి-ఈమని రోడ్ల నిర్మాణం చేపడతాం. ఈనెల 18వతేదీన మంగళగిరి ప్రజల సమక్షంలో నామినేషన్ దాఖలు చేయబోతున్నా. రాబోయే ఎన్నికల్లో మీ ఇంటిబిడ్డలా తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని లోకేష్ కోరారు.

## లోకేష్ దృష్టికి ఈమని, చిర్రావూరు ప్రజల సమస్యలు

ఈమని గ్రామస్తులు తమ సమస్యలు లోకేష్ దృష్టికి తెచ్చారు. గ్రామంలోని పీహెచ్‌సీని 30పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి. దీనిద్వారా 18 గ్రామాల ప్రజలకు వైద్యసౌకర్యం అందుతుంది. పొలాలకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉంది, డొంకరోడ్లను బాగుచేయండి. మార్కెట్ యార్డు నిధులతో లింకు రోడ్లను అభివృద్ధి చేయాలి. కాల్వ ఆవల ఉన్న రంగాబజార్ వంతెన నిర్మాణం చేపట్టాలి, దీనిద్వారా 2వేల ఎకరాల రైతుల కష్టాలు తీరుతాయి. గతంలో వెయ్యిరూపాయలు ఉండే ట్రాక్టర్ ఇసుక ఇప్పుడు 7వేలు అయింది. ఇసుక అందుబాటులో లేకపోవడం, నిర్మాణ సామగ్రి ధరలు పెరగడంతో నిర్మాణాలు ఆగిపోయి పనుల్లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇప్పించండి. ఈమని గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాలును కబ్జాచేసి సచివాలయం ఏర్పాటు చేశారు. మా భవనం మాకు ఇప్పించాలి. దుగ్గిరాల-ఈమని నడుమ డబుల్ రోడ్డు నిర్మించాలి. ఎటువంటి కొర్రీలు లేకుండా ఆరోగ్యశ్రీని అన్ని కుటుంబాలకు అమలుచేయాలి. దళితుల శ్మశాన వాటికకు ప్రత్యేకంగా స్థలం కేటాయించాలి. జగనన్న కాలనీకి వెళ్లే రహదారిని మెయిన్ రోడ్డుతో అనుసంధానం చేయాలి. మౌలిక సదుపాయాలు కల్పించాలి. స్లోపాయిజన్ లా వ్యాపిస్తున్న గంజాయిని అరికట్టాలని కోరారు. చిర్రావూరు గ్రామస్తులు సమస్యలు చెబుతూ పశువుల ఆస్పత్రిని అభివృద్ధి చేసి వెటర్నరీ డాక్టర్ ని నియమించాలి. హిందూ, క్రిస్టియన్, ముస్లిం శ్మశాన వాటికలకు వేర్వేరుగా స్థలాలను కేటాయించాలి. కరకట్టకు ప్రహరీగోడ, కట్ట మీదకు వెళ్లడానికి రహదారి ఏర్పాటుచేయాలి. చిర్రావూరును పంచాయితీగానే కొనసాగించాలి. కొర్రీలు లేకుండా పింఛన్లు ఇవ్వాలి. గతంలో ఇసుక క్వారీ ద్వారా రోజుకు 1500 ఆదాయం లభించేది. ప్రస్తుతం పనుల్లేక మహిళలు పాచిపనులకు వెళ్లాల్సివస్తోంది. డ్రైనేజి, తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా పుంతరోడ్లను అభివృద్ధి చేస్తాం. వందరోజుల్లో బీసీ భవనాన్ని వారికి అప్పగిస్తాం. పాత ఇసుక విధానంతో నిర్మాణరంగానికి గతవైభవం తెస్తాం. పేదల కాలనీల్లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. జనాభా దామాషా ప్రాతిపదికన శ్మశానవాటికలకు స్థలాన్ని కేటాయిస్తాం. చిర్రావూరులో పశువుల ఆసుపత్రిని అభివృద్ధిచేస్తాం, పాత ఇసుక విధానం అమలుతో ఇసుక అందుబాటులోకి తెస్తాం. మంగళగిరి పరిధిలో ఇళ్లు లేనివారికి 20వేల ఇళ్లు నిర్మించి ఇస్తాం. వందరోజుల్లో గంజాయిని అరికడతామని లోకేష్ చెప్పారు.







# పోలీసు స్టేషన్‌పై దాడి చేస్తే పెట్టీ కేసులా

- పేర్ని నాని, కిట్టూలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎన్నికలు సజావుగా సాగుతాయనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించాలి
- టీడీపీపై దుష్ప్రచారం చేస్తున్న టీవి 9పై చర్యలు తీసుకోవాలి
- సీఈఓకు టీడీపీ సీనియర్ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమా ఫిర్యాదు



అమరావతి (చైతన్యరథం): శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులకే వైకాపా నాయకుల నుండి రక్షణ లేకుండా పోయిందని టీడీపీ నేతలు విమర్శించారు. మచిలీపట్నంలో పోలీసు స్టేషన్‌పై దాడి చేసిన మాజీ మంత్రి పేర్ని నాని, వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కిట్టూలపై, టీడీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న టీవీ 9 యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈఓ) ముకేష్ కుమార్ మీనాకు తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, తదితర నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ నేతలు మాట్లాడారు.

**సాధారణ ప్రజల రక్షణ సంగతేంటి: వర్ల రామయ్య**

మచిలీపట్నంలో వైసీపీ కార్యకర్తలపై ఎఫ్ఐఆర్ రాశారనే ఆగ్రహంతో వైసీపీ అభ్యర్థి పేర్ని కిట్టు, మాజీ మంత్రి పేర్ని నాని ఇద్దరూ కలిసి పోలీసు స్టేషన్‌పై దాడి చేశారని వర్ల రామయ్య చెప్పారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసు అధికారులే పేర్ని నాని, కిట్టూల దెబ్బకు భయభ్రాంతులయ్యారు.

మచిలీపట్నంలో పేర్ని నాని నాయకత్వంలో వందలాది మంది తాలుకా పోలీస్ స్టేషన్‌పై దాడి చేశారు. పోలీస్‌స్టేషన్‌లోని సీసీ కెమెరాలను ధ్వంసం చేసి విధులలో ఉన్న పోలీసు అధికారులను అసభ్యపదజాలంతో దూషించి, హెచ్చరికలు చేశారు. కానీ నామమాత్రపు సెక్షన్‌లతో ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా జిల్లా యంత్రాంగం ఇంకా అధికార పార్టీ ప్రాబల్యం నుండి బయటకు రాలేదు. పోలీసు స్టేషన్‌పై దాడి చేస్తే తండ్రీకొడుకులపై కేసు నమోదు చేసి, అరెస్టు చేయాల్సిఉండగా, వారిపై సెక్షన్ 341 కింద చిన్న కేసు నమోదు చేశారు. రేపు ఏదైనా పెద్ద శాంతభద్రతల సమస్యవస్తే పోలీసులు ఏ విధంగా న్యాయం చేస్తారు? ఇలాంటి అధికారులను చూస్తుంటే ఎన్నికలు సజావుగా సాగుతాయో లేదో అని ఆందోళనగా ఉంది. ఇదే విషయాన్ని సీఈఓ దృష్టికి తీసుకువెళ్ళాం. అసలు అక్కడ ఏం జరిగిందో డీజీపీ దగ్గర నుంచి నివేదిక తెప్పించుకుని కచ్చితంగా దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని సీఈఓ హామీ ఇచ్చారని వర్ల తెలియజేశారు.

**చంద్రబాబుపై దుష్ప్రచారమే బ్లూ మీడియా పని**

"పచ్చి గడ్డిని ఎండుగడ్డిలా చూపించే ఓ ఛానెల్‌లో ఒక బుల్లెట్ వాహనంపై ఓ యువతిని కూర్చోపెట్టి చంద్రబాబుపై ఆరోపణలు చేయిస్తున్నారు. చంద్రబాబు హయాంలో రోడ్లు బాగా లేవని, కానీ జగన్‌రెడ్డి పాలనలో రోడ్డు మీద పాలు పడితే ఏరుకోవచ్చంటూ సిగ్గుగా పచ్చి అబద్ధాలు ప్రసారం చేస్తున్నారు. ప్రయాణికుల నడుములు విరిగేలా మన రాష్ట్రంలో రోడ్ల దుస్థితి ఉంటే చాలా చక్కని రోడ్లంటూ సెల్ఫ్ డబ్బాలు కొట్టుకుంటున్నారు. ఈ దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాం. డోర్ టు డోర్ క్యాంపెయిన్ ఆపాలంటూ టీడీపీ కార్యకర్తలను బండబూతులు తిడుతూ నెల్లూరు జిల్లాలోని డీఈఓ వైసీపీ కార్యకర్తలా వ్యవహరించారు. ఎన్నికల ప్రచారానికి తీసుకున్న అనుమతుల జాబితా మొత్తం చెప్పాలంటూ ఎన్నికల నియమావళికి విరుద్ధంగా పాలకొల్లులోని ఒక ఆర్వో ఆదేశాలిచ్చారు. ఇలా ఈ అధికారి వ్యవహరిస్తున్నాడని సీఈవోకి తెలిపిన వెంటనే అతన్ని మందలించమని సంబంధిత కలెక్టర్‌కు ఫోన్ చేసి చెప్పారని వర్ల తెలిపారు.

**రాష్ట్రంలో అసలు డీజీపీ ఉన్నాడా!**

ప్రస్తుత డీజీపీ లాంటి అధికారులు ఉంటే ఎన్నికలు సజావుగా సాగవని మేమనుకుంటున్నాం. ఎన్నికల కోడ్ వచ్చి ఇన్ని రోజులవుతున్నా.. శాంతిభద్రతలు కాపాడుతా, ఎన్నికలు సజావుగా నిర్వహిస్తా, ఒక్కరు తప్పు చేసినా ఊరుకోను, పేర్ని నానిలాంటి వారు పోలీసుస్టేషన్‌లపై దాడులు చేస్తే ఉపేక్షించబోనని ప్రెస్ మీట్ పెట్టి ప్రజల్లో ధైర్యం నింపే ప్రయత్నం డీజీపీ చేయలేదు. అసలు రాష్ట్రంలో డీజీపీ ఉన్నారో లేదో కూడా తెలియడం లేదని వర్ల అన్నారు.

**ప్రభుత్వంపై టీవి 9 దుష్ప్రచారం: దేవినేని ఉమా**

టీవీ 9 ఛానల్ ప్రైమ్‌టైమ్‌లో బుల్లెట్ రిపోర్టు పేరుతో పెయిడ్ న్యూస్ నడుపుతున్నారని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. దానికి మీడియా కమిటీ నుండి అనుమతి తీసుకొనవలసి ఉన్నా, తీసుకోకుండా కోడ్‌ను ఉల్లంఘించి దుష్ప్రచారం చేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేసే విధంగా దురుద్దేశ్యపూర్వక ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు గాను టీవి 9 యాజమాన్యంపై ఎన్నికల కమిషన్ కేసును నమోదుచేసి దుష్ప్రచారం చేస్తున్నందుకు చర్యలు తీసుకోవాలని ఈసీని కోరామని దేవినేని ఉమా తెలియజేశారు.

ఎన్నికల ప్రధాన అధికారిని కలిసిన వారిలో కృష్ణయ్య (రిటైర్డ్ ఐపీఎస్), తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, పార్టీ నాయకుడు కోనేరు సురేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోదూరి అఖిల్, హెచ్ఆర్డీ మెంబర్ ఎస్పీ సాహెబ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బందారు వంశీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పోసాని ఏపీకి వస్తే బడిత పూజ ఖాయం

*- వాలంటీర్లను ప్రజాసేవకులుగా తీర్చిదిద్దుతాం*

*- టీడీపీ నేత మద్దిపట్ల సూర్యప్రకాష్*

అమరావతి (చైతన్యరథం): గేదె మెడలో గంట వేసినట్లు పోసాని మురళీ కృష్ణ మెడలో పదవి అనే గంట తగిలించడంతో రంకెలేస్తున్నాడని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్ ధ్వజమెత్తారు. తాడేపల్లి ప్యాలెస్ బిస్కెట్లకు ఆశపడి ప్రతిపక్ష నాయకులను తిట్టి, బురద జల్లుతున్నారు. పోసాని లాంటి సైడ్ ఆర్టిస్టులను నమ్ముకున్న జగన్ ను ప్రజలు సైడ్ చేయడం ఖాయం. పోసాని ఏపీకి వస్తే బడిత పూజ ఖాయమని స్పష్టం చేశారు. వాలంటీర్లచే వైసీపీ కోసం వెట్టి చాకిరి చేయించుకున్నారు. జీతాలు పెంచమన్నందుకు లాఠీ ఛార్జి చేయించారు. తప్పును ప్రశ్నించిన వాలంటీర్లను ఉద్యోగాల నుంచి తొలగించారు. గౌరవవేతనం కావాలని అడిగితే మీరు ఉద్యోగస్థులు కాదు సేవకులంటారు. కాని వాలంటీర్లను ఉద్యోగాలు ఇచ్చిన జాబితాలో చేర్చి లక్షల మంది ఉద్యోగాలు ఇచ్చామని మోసం చేస్తారు. చట్టానికి విరుద్ధంగా పని చేసిన వాలంటీర్లను టీడీపీ ప్రోత్సహించదు. వాలంటీర్ల చేత చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేయించి వారి భవిష్యత్ తో ఆటలాడిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. వాలంటీర్ల జీతాలు రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. వాళ్లకు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇప్పించి మెరుగైన ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తాం. వాలంటీర్లు అంటే పార్టీ సేవకులు గా కాకుండా ప్రజా సేవలకులుగా తీర్చిదిద్దుతామని ఒక ప్రకటనలో సూర్యప్రకాష్ తెలిపారు.

## ఇసుక వాహనాలను అడ్డుకున్న గ్రామస్థులు

అమలాపురం: ముమ్మిడివరం నియోజకవర్గం భైరవపాలెంలో పగలు, రాత్రి తేడా లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను బుధవారం గ్రామస్థులు అడ్డుకున్నారు. సర్పంచ్, వైసీపీ నేతలు కలిసి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారంటూ గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం వందలాది ట్రాక్టర్ల రాకపోకలతో జనజీవనానికి ఆటంకంగా మారిందని స్థానికుల ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఇసుక అక్రమ తరలింపు వెనుక వైసీపీ ఎమ్మెల్యే పొన్నాడ హస్తం ఉన్నట్లు స్థానికులు ఆరోపించారు.

## పేదల ఆరోగ్యంతో జగన్‌రెడ్డి చెలగాటం

- గిరిజన ప్రాంతాల్లో గాలిలో దీపంలా ప్రజారోగ్యం
- అక్కరకు రాని అంబులెన్సుల కోసం రూ. 307 కోట్లు దోచిపెట్టారు
- వైసీపీ పాలనలో గిరిజన గ్రామాల్లో పరిస్థితి దారుణం
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని పేదల బతుకులతో చెలగాటం ఆడుతున్నారంటూ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి ఆనంద్ సూర్య మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ పాలనలో గిరిజనులకు వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ఏ1 జగన్, ఏ2 విజయసాయిరెడ్డి ప్రధాన కారణమన్నారు. వీరిద్దరి చర్యలతో ఆరోగ్య శాఖ నిర్వీర్యమైందన్నారు. వైద్యం అందక రాష్ట్ర ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా.. వైసీపీ ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. వైద్య సేవలకు అంబులెన్స్‌ల కొనుగోళ్లంటూ రూ.307 కోట్లు విజయసాయిరెడ్డి అల్లుడికి కట్టబెట్టి.. సరైన సమయంలో వైద్య సదుపాయాలు అందించకుండా ప్రజల ప్రాణాలు తీస్తున్నారంటూ విమర్శించారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలని వేదికల మీద గొంతు చించుకునే జగన్‌రెడ్డి.. వైద్య సదుపాయాలు కల్పించకుంగా వారి ప్రాణాలనే తీస్తున్నారంటూ ఆగ్రహించారు. తన వర్గానికి మాత్రమే సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చి మిగిలిన వారికి జగన్‌రెడ్డి అన్యాయం చేశారన్నారు. జగన్ చర్యలతో ప్రైమరీ హెల్త్ సెంటర్లు బోర్డులు తిప్పేసే పరిస్థితి వచ్చిందన్నారు. అంకెల గారడీతో జగన్‌రెడ్డి పేద ప్రజలను వంచించారన్నారు.. ఆసుపత్రుల్లో మందులు లేకుండా, వైద్యులను నియమించకుండా, ప్రజలకు వైద్య సదుపాయాలు అందకుండా చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. టీడీపీ పాలనలో మారుమూల ప్రాంతాలకు సైతం వైద్యసేవలు విస్తరింపజేసి, ప్రజలకు మెరుగైన వైద్యం అందించిందని గుర్తుచేశారు. 33 పథకాలతో పేదల ఆరోగ్యానికి చంద్రబాబు చేసిన కృషి మరువలేనిదన్నారు. కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవా విధానంతో ప్రజలకు అందించిన వైద్యసేవలు అనిర్వచనీయమన్నారు. తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ వంటి గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి పేద ప్రజలకు చక్కటి వైద్యసేవలను అందించినట్లు తెలియజేశారు. నేడు వైసీపీ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి తూట్లు పొడుస్తూ ప్రజారోగ్యానికి కేటయించిన నిధులను సైతం పక్కదారి పట్టించిందన్నారు.గిరిజన గ్రామాలకు రోడ్లు వేయకుండా, వైద్య సదుపాయాలు అందకుండా చేసి ప్రజల ప్రాణాలను జగన్ రెడ్డి తీస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యంతో చెలగాట మాడుతూ... ప్రజల ప్రాణాలు తీస్తున్న సైకో ప్రభుత్వానికి ప్రజలే త్వరలో బుద్ధి చెబుతారని ఆనంద్ సూర్య హెచ్చరించారు.

## ఏపీ రాజధానిపై స్పష్టం లేదు

**- కార్యాలయం ఏర్పాటుపై ఆర్బీఐ స్పందన**

అమరావతి: ఏపీకి రాజధాని ఏదో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం వల్లే ఆర్‌బీఐ కార్యాలయం ఏర్పాటు విషయంలో నిర్ణయం తీసుకోలేదని ఆ సంస్థ జనరల్ మేనేజర్ సమిత్ తెలిపారు. అమరావతిలో ఆర్‌బీఐ కార్యాలయం ఏర్పాటుపై గుంటూరుకు చెందిన జాస్తి వీరాంజనేయులు 2023లో ప్రధాని కార్యాలయానికి లేఖ రాశారు. అఖిలభారత పంచాయతీ పరిషత్ ఏపీ అధ్యక్షుడి హోదాలో ఆయన రాసిన లేఖను... ప్రధాని కార్యాలయం ఆర్‌బీఐకి పంపించింది. దీంతో రిజర్వు బ్యాంకు అధికారులు ఆ లేఖకు సమాధానమిచ్చారు. రాజధాని విషయం తేలనందునే కార్యాలయం ఏర్పాటు చేయలేదని వీరాంజనేయులుకు ఆర్‌బీఐ లేఖ పంపింది. ఏపీ రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని ఆర్‌బీఐ అధికారులు అందులో సమాధానమిచ్చారు. దీనిపై జాస్తి వీరాంజనేయులు ఆగ్రహం వెలిబుచ్చారు. 2016లోనే అమరావతిలో ఆర్‌బీఐకి అప్పటి తెదేపా ప్రభుత్వం 11 ఎకరాలు కేటాయించింది. కేంద్రప్రభుత్వ మ్యాప్‌లో ఏపీ రాజధానిగా అమరావతిని గుర్తించింది. పార్లమెంట్ సాక్షిగా కూడా అమరావతి రాజధాని అని ప్రకటించింది. అయినా, ఆర్‌బీఐ అధికారులు ఏపీ రాజధాని ఏదో తెలియదన్నట్టు సమాధానమివ్వడం దారుణమని వ్యాఖ్యానించారు.

## అసమర్థ పాలనలో
# గుక్కెడు నీటికీ కరువే!

**తాగునీటి సమస్యపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి: చంద్రబాబు**

అమరావతి(చైతన్యరథం): అసమర్థ పాలనలో రాష్ట్రంలో గుక్కెడు నీటికోసం జనం అల్లాడిపోతున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఏ విధంగా అక్రమాలకు పాల్పడాలనే విషయంపై కాకుండా, రాష్ట్రంలో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఎక్స్‌లో చంద్రబాబు హితవు పలికారు. రైతులకు సాగునీరు లేదు...ప్రజలకు తాగునీరు లేదు. సీమలోని పల్లెల నుండి గోదావరి జిల్లాల్లోని ఏజెన్సీ వరకు ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. ఆ జిల్లా... ఈ జిల్లా అని లేదు...ఈ ప్రాంతం... ఆ ప్రాంతం అని లేదు...అంతా దుర్భర పరిస్థితే. కరెంటు బిల్లులు కట్టక కొన్ని, నిర్వహణ లేక కొన్ని... ఇలా తాగునీటి పథకాలన్నీ మూలనబడ్డాయి. ట్యాంకర్లతో మంచినీటి సరఫరా అన్నది ఎప్పుడో అటకెక్కింది. ఈ వేసవి ఎలా గడుస్తుందో ప్రజలకు అర్థం కావడం లేదు. ప్రజల కష్టాలు తీర్చడానికి పాలకుడి దగ్గర అసలు ప్రణాళికే లేదు. ఒక అసమర్థ ప్రభుత్వం వ్యవస్థలను ఎలా నాశనం చేస్తుందో, దానివల్ల ప్రజలకు ఎలాంటి కష్టాలు వస్తాయో చెప్పడానికి ఇదొక సజీవ సాక్ష్యం. ప్రభుత్వం ఎన్నికల్లో అక్రమాలపై కాకుండా ఇప్పటికైనా ప్రజల తాగునీటి కష్టాల పరిష్కారంపై దృష్టిపెట్టాలని చంద్రబాబు అన్నారు.

## రైతును ఏడిపించిన ప్రభుత్వం..
# తుడిచిపెట్టుకు పోవాలి

- తణుకు ప్రజాగళం సభలో పవన్
- చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరం
- జగన్‌కు క్లాస్‌వార్ అంటే అర్థం తెలుసా
- జగన్ అహంకారాన్ని అణిచేస్తాం



తణుకు (చైతన్యరథం): రైతలను ఏడిపించిన వైసీపీ ప్రభుత్వం తుడిచిపెట్టుకు పోవాలని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి బుధవారం ప్రజాగళం సభలో పాల్గొన్న పవన్ మాట్లాడుతూ బూతులు తిట్టి,దాడులు చేసే మంత్రులు వైసీపీ కేబినెట్‌లో ఉన్నారని విమర్శించారు. తణుకులో జనసేన అభ్యర్థిని ప్రకటించిన తర్వాత కూడా వెనక్కి తగ్గాం. బీజేపీ కోసం అనకాపల్లి ఎంపీ సీటును వదులుకున్నాం. చంద్రబాబు కూడా తగ్గారు. రాష్ట్ర ప్రజల కోసమే ఇదంతా చేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షను దృష్టిలో పెట్టుకొనే పొత్తు పెట్టుకున్నాం. దోపిడీపై దృష్టి ఉన్న నేతలు ప్రజల అవసరాలు ఎలా తీరుస్తారు? ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేశారు. మాట్లాడితే జగన్ క్లాస్ వార్ అంటారు. క్లాస్ వార్ అంటే అర్థం తెలుసా? పేదలకు పెత్తందార్లకు మధ్య యుద్ధం అంటాడు. జగన్‌ను మించిన పెత్తందారు ఈ రాష్ట్రంలో ఎవరుంటారు. పేదల రక్తమాంసాలను జలగలా జగన్ పీల్చేస్తున్నాడు. 70వేల పోలీసు కుటుంబాలకు టీఏ, డీఏలు, సరెండర్ లీవ్స్ ఈరోజు వరకు ఇవ్వలేదు. పోలీసుల శ్రమశక్తిని కూడా దోపిడీ చేసే వ్యక్తి జగన్. ఇలాంటి వ్యక్తికి మరోసారి అవకాశం వస్తే ఏం జరుగుతుందో ఆలోచించాలని పవన్ అన్నారు.

### చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి కావాలి..

వైసీపీ పాలనలో తణుకు అవినీతి నేలగా మారిపోయింది. స్థానిక మంత్రి కారుమూరి నాగేశ్వరరావు దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోయింది. అవినీతి సొమ్మును మంత్రి హైదరాబాద్ తరలిండి, బాలానగర్‌లో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారు. ధాన్యంలో మొలకలు వచ్చాయని రైతు ఏడుస్తుంటే.. ఇక్కడి మంత్రి బూతులు తిట్టారు. ఎంత అహంకారం. జనసైనికుల ఒంటిపై పడిన దెబ్బ ఇంకా మర్చిపోలేదని ఈ మంత్రిని హెచ్చరిస్తున్నా. జగన్ అహంకారాన్ని తుడిచిపెట్టే రోజులు వస్తాయి. ఐదు కోట్ల మందికి ఒకరిద్దరు సరిపోరు.. 3 పార్టీల బలం కావాలి. కేంద్రం సహాయ సహకారాలు రాష్ట్రానికి కావాలి. నాలుగు దశాబ్దాలుగా ఒడిదొడుకులు ఎదుర్కొన్న నాయకుడు చంద్రబాబు, ఆయన అనుభవం రాష్ట్రానికి అవసరం. ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తు బాగుండాలనే కొంత తగ్గాను. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలుసునని పవన్ కల్యాణ్ అన్నారు.

# రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగిన నేత చంద్రబాబు మాత్రమే!

*- గుండిమెడ రచ్చబండ సభలో యువనేత నారా లోకేష్*



తాడేపల్లి రూరల్ (చైతన్యరథం): జగన్ పాలనలో దారితప్పిన రాష్ట్రాన్ని సరైన దారిలో పెట్టగలిగిన నేత చంద్రబాబు మాత్రమేనని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం తాడేపల్లి రూరల్ గుండిమెడ రచ్చబండ సభలో యువనేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఎస్సీలకు గత టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన 27 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిలిపేసిన దళిత ద్రోహి జగన్ అని మండిపడ్డారు.

మేం ఉచిత ఇసుక ఇస్తే ఆనాడు ఇసుకను పందికొక్కుల్లా తినేస్తున్నారన్న జగన్.. నేడు బకాసురుడిలా ఇసుకను మేసేస్తున్నారు. మంగళగిరికి ఒక్క పరిశ్రమ రాదని చెప్పడానికి ఎమ్మెల్యే ఆర్కేకి సిగ్గు లేదా? ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతో పాటు ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తాం. గుండిమెడ గ్రామాన్ని పంచాయితీగా మార్పుచేస్తాం. గుండిమెడకు ఉపాధి హామీ పథకం అమలయ్యేలా చూస్తామని లోకేష్ చెప్పారు. గుండిమెడ వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తెస్తూ ఇళ్లులేనివారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలి. ఆరోగ్యశ్రీ ద్వారా పక్షవాతానికి వైద్యం అందించటంలేదు. వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలి. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలి. దళితులకు కమ్యూనిటీ హాల్, గ్రామస్థులకు కమిటీ హాల్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. దళితుల శ్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాణంతో పాటు, హిందూ శ్మశాన వాటికకు పైప్ లైన్ ద్వారా నీరు అందించాలి. శ్మశానం నుంచి కరకట్టకు వెళ్లే రోడ్డు నిర్మించాలని కోరారు. లోకేష్ స్పందిస్తూ అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత క్రమంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.









## టూకీగా..

### వైసీపీ ఎమ్మెల్యే పేర్ని నానిపై కేసు నమోదు

మచిలీపట్నం: కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నంలోని తాలుకా పోలీస్‌స్టేషన్‌లో వైసీపీ ఎమ్మెల్యే పేర్ని నాని, ఆయన అనుచరులు చేసిన గొడవపై పోలీసులు చర్యలకు దిగారు. ఈ ఘటనకు సంబంధించి ఎమ్మెల్యే పేర్నినాని, ఆయన అనుచరులపై చిలకలపూడి పోలీస్‌స్టేషన్ లో కేసు నమోదయింది. ఐపీసీ 188, 143, 427 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మంగళవారం వైసీపీ శ్రేణులతో కలిసి బందరు తాలుకా ఎస్‌ఐ చాణక్యపై పేర్నినాని దౌర్జన్యానికి దిగారు. పోలీస్ స్టేషన్‌లో సీసీ టీవీ ఫుటేజ్, ఫర్నిచర్ ధ్వంసం చేశారు. దీనిపై చిలకలపూడి పీఎస్‌లో తాలుకా పోలీసులు ఫిర్యాదు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా 144 సెక్షన్‌ను అతిక్రమించారని 188 సెక్షన్ కింద కేసు నమోదుచేశారు. అలాగే ఉద్దేశ్యపూర్వకంగా పోలీస్ స్టేషన్ వద్ద గలాటా సృష్టించారని సెక్షన్ 143 కింద కేసు నమోదయింది.సీసీ టీవీ ఫుటేజ్, ఫర్ని చర్ ధ్వంసం చేసినందుకు సెక్షన్ 427 కింద పేర్ని నాని మరికొంత మందిపై కేసు నమోదు చేశారు. కార్పొరేటర్లు మేకల సుబ్బన్న, మీర్ అస్గర్ అలీ, జవ్వాది రాంబాబు పోలీస్ స్టేషన్‌లో సీసీ టీవీ ఫుటేజ్, ఫర్నిచర్ ధ్వంసం చేశారు. ఈ క్రమంలో ముగ్గురు కార్పొరేటర్లపై చిలకల పూడి పోలీస్‌స్టేషన్‌లో తాలుకా పోలీస్ స్టేషన్ సెంట్రీ కానిస్టేబుల్ హరికృష్ణ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ముగ్గురు కార్పొరేటర్లపై కేసు నమోదు చేశారు. రెండురోజుల క్రితంఉల్లిపాలెం నూకాలమ్మ తల్లి జాతరలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. టీడీపీ సానుభూతి పరులపై 50వ డివిజన్‌కు చెందిన వైసీపీ సానుభూతిపరులు దాడి చేశారు. దీంతో టీడీపీ ఫిర్యాదు మేరకు వైసీపీ శ్రేణులపై పోలీసులు కేసు నమోదుచేశారు. విషయం తెలిసిన పేర్ని నాని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాలూకా పోలీస్‌స్టేషన్‌కు చేరు కున్న ఆయన..ఎస్‌ఐ చాణక్యతో దురుసు గా ప్రవర్తించారు. తమ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారంటూ నిరసనకు దిగారు. టీడీపీకి ఎస్‌ఐ కొమ్ముకాస్తున్నా రంటూ పేర్ని నాని ఆరోపించారు.

### తిరుపతిలో దొంగ ఓట్లపై సీఈఓకు బీజేపీ ఫిర్యాదు

అమరావతి: తిరుపతిలో దొంగ ఓట్ల వ్యవహారంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కు బీజేపీ నేతలు ఫిర్యాదు చేశారు. వైసీపీ నేతలు దొంగ ఓట్లు చేర్పించి అక్రమాలకు కుట్రపన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తిరుపతిలో 36 వేల దొంగ ఓట్లు ఉన్నట్లు ఫిర్యాదు చేశారు. దొంగ ఓట్ల వ్యవహారంలో నాటి ఆర్వో గిరిషాను సస్పెండ్ చేశారు. దొంగ ఓట్లు మాత్రం జాబితా నుంచి తొలగించలేదు. దొంగ ఓట్లు తొలగించాలని సీఈవోను కోరాం. 2024 ఓటర్ల జాబితాలోనూ దొంగ ఓట్లు ఉన్నాయి. దొంగఓట్లకు సంబంధించిన ఆధారాలు సీఈవోకు అందించాం. దొంగఓట్లతో ప్రమేయం ఉన్న నేతలపై అనర్హత వేటు వేయాలని కోరినట్లు బీజేపీ నేత భానుప్రకాష్ రెడ్డి తెలిపారు.

### నగదుతో పట్టుబడ్డ వైవీ కార్యదర్శి

విశాఖ:విశాఖనగరంలో పోలీసుల తనిఖీల్లో వైసీపీ రాజ్యసభసభ్యుడు వైవీ సుబ్బారెడ్డి ప్రైవేట్ కార్యదర్శి దశరథరామిరెడ్డి నగదుతో పట్టుబడ్డాడు. విశాఖ ఎంవీపీ కాలనీ సమీపంలో వాహన తనిఖీలు చేస్తుండగా, 6 లక్షల నగదుతో దశరథ రామిరెడ్డి పట్టుబడ్డాడు. ఇంటి కొనుగోలు కోసం తీసుకెళ్తున్నట్లు తెలిపారు. అందుకు ఆధారాలు మాత్రం చూపించలేదు.

## అల్లుడి ప్రయోజనాల కోసం

# రైతులకు మంత్రి కాకాణి బెదిరింపులు

**కోట్ల విలువైన భూములు చౌకగా కొట్టేసే యత్నం - మాజీమంత్రి సోమిరెడ్డి ధ్వజం**

నెల్లూరు: నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో భూ కుంభకోణాలు పెరిగిపోయాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు. సర్వేపల్లిలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఆయన అల్లుడి ఆగడాలు పెరిగిపోయాయని వివరించారు. మంత్రి కాకాణి ఆధ్వర్యంలో భూ దోపిడీ జరుగుతోందంటూ, ఇందుకు సంబంధించిన ఆడియోలను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బయట పెట్టారు. నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాధిత రైతులతో కలిసి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రైతులను కాకాణి అల్లుడికి సంబంధించిన మధ్యవర్తి బెదిరించిన కాల్ రికార్డును సోమిరెడ్డి బయటపెట్టారు. సర్వేపల్లి నియోజకవర్గంలో భూకుంభకోణాలు పరాకాష్టకు చేరాయన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలోనే ఈ ల్యాండ్ స్కామ్ లు జరుగుతున్నాయి. పేదలకు 7 వేల ఎకరాల భూములను పంచానని కాకాణి గొప్పలు చెబుతున్నాడు. గ్రామాల వారీగా లబ్ధిదారులు, భూవిస్తీర్ణం వివరాలను సచివాలయంలో డిస్ ప్లే చేయమంటే మాత్రం ఉలకరు. పలకరు ఆర్టీఐ ద్వారా కోరితే కలెక్టరేట్ అధికారులు మాత్రం 3,300 ఎకరాలు మాత్రమే పంపిణీ చేశామంటున్నారు. పేదలకు శాశ్వత భూహక్కు కల్పిస్తున్నామని పైకి చెబుతూ వారి దగ్గర ముందుగానే బలవంతంగా సంతకాలు చేయించుకుని తక్కువ ధరకే లాగేసుకుంటున్నారు. మనుబోలు మండల పరిధిలోని జట్లకొండూరు వద్ద జాతీయ రహదారి పక్కనే 16 ఎకరాల భూమి ఉంది. ఎకరా రూ.70 లక్షలు నుంచి రూ.80 లక్షలు విలువచేసే భూమి అది. ఆ భూమికి సంబంధించిన వారు ఇటీవల తెలుగుదేశం పార్టీలో



చేరగానే కాకాణి అల్లుడి తరఫు మధ్యవర్తి ఫోన్ చేసి టీడీపీ నుంచి బయటకు రాకపోతే ఆ భూములను నిషేధిత జాబితాలో పెడతామని బెదిరించారు. సుమారు రూ.11.20 కోట్ల విలువైన ఆ 16 ఎకరాల భూములను రూ.2.20 కోట్లకు సొంతం చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. పేదలకు సంబంధించిన ఈ 16 ఎకరాల భూమి ద్వారా మంత్రి అల్లుడు రూ.9 కోట్లు ఆదాయం పొందే ప్రయత్నాల్లో ఉన్నాడు వెంకటాచలం మండల పరిధిలోని రామదాసుకండ్రిగలోనూ ఇదే పరిస్థితి ఉంది. సర్వే నంబరు 2194, 2195లో సుమారు 108 ఎకరాలు పైగా భూమి ఉంది. 2018-19లోనే ఇక్కడ నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ మార్కెట్ వాల్యూ ఎకరా రూ.36 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించింది. 2023లో ఆ విలువను రూ.48.40 లక్షలకు పెంచింది. చెన్నై-కోల్‌కతా హైవే, కృష్ణపట్నం పోర్టు రోడ్డులకు మధ్యలో ఉన్న ఈ భూములు బహిరంగ మార్కెట్ లో ఎకరా రూ.కోటి నుంచి రూ.1.20 కోట్లు పలుకుతున్నాయి. అల్లుడి కోసం ఈ భూములకు సంబంధించిన 108 మంది హక్కుదారులైన రైతులను కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలిపించి బెదిరించారు. ఎకరాకు సుమారు రూ.16 లక్షలు చెల్లిస్తామని, తాము సూచించిన కంపెనీ(అల్లుడి బినామీ) పేరుతో రాయాలని బెదిరించారు. వ్యతిరేకిస్తే హక్కులు లేకుండా చేస్తామని బెదిరించి హైవేకు ఫేసింగ్ ఉండే 56 ఎకరాలను ఏపీఐఐసీ ద్వారా బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించేసుకున్నారు. ఎకరాకు రూ.1.20 కోట్లు ఎక్కడ. రూ.16 లక్షలు ఎక్కడ. ఒక్కో ఎకరాకు రైతులు కోల్పోయింది అక్షరాలా కోటి రూపాయలు. సర్వేపల్లి నియోజకవర్గంతో పాటు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వైసీపీ నేతలు బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలకు పాల్పడుతున్నారు. ఇన్ని దారుణాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు ప్రేక్షకపాత్ర పోషించడం దురదృష్టకరం. ఈ దారుణాలపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నాం. ఇళ్ల పట్టాలు, భూముల పట్టాల విషయంలో జూన్ 4 వరకు కొనుగోళ్లు, అగ్రిమెంట్లు జరపనీయకుండా సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదుగురు తహసీల్దార్లను ఆదేశించాలని కలెక్టర్‌ను కోరుతున్నాం. టీడీపీ అధికారంలోకి రాగానే పేదలకు అండగా నిలుస్తాం. రామదాసుకండ్రిగలో జరిగిన బలవంతపు రిజిస్ట్రేషన్లను రద్దు చేయిస్తాం. శాశ్వత భూహక్కు చట్టం ద్వారా నాలుగు దశాబ్దాలుగా భూఅనుభవంలో ఉన్న రైతులకు హక్కులు కల్పిస్తాం. సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగిన భూకుంభకోణాలపై ప్రత్యేక బృందాలతో విచారణ జరిపించి బాధ్యులపై కఠినచర్యలు తీసుకునే వరకు ఊరుకునేది లేదని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

# జగన్‌రెడ్డి లూటీతో ప్రజలపై రూ.27,442 కోట్ల భారం

- కమీషన్ల కోసం అధికధరకు రూ.20 వేల కోట్ల విద్యుత్ కొనుగోళ్లు
- జగన్ అసమర్థ పాలనతో ప్రజలకు కరెంటు కష్టాలు
- కోల్ ఇండియా బకాయిలు వెంటనే చెల్లించాలి
- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బ్రహ్మం చౌదరి ధ్వజం



అమరావతి(చైతన్యరథం): విద్యుత్ రంగంలో జగన్ రెడ్డి కమీషన్ల కక్కుర్తే నేడు రాష్ట్రంలో కారు చీకట్లకు కారణమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల బ్రహ్మం చౌదరి మండిపడ్డారు. ట్రూ అప్ ఛార్జీ లు, టారిఫ్ పెంపు, స్లాబ్ మార్పులు, ఫిక్సుడ్ ఛార్జీలు, అదనపు లోడ్ డిపాజిట్లు అంటూ 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.27,442 కోట్ల మేర భారం మోపారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకపక్క బొగ్గు సరఫరా చేసిన కోల్ ఇండియాకు చెల్లించాల్సిన రూ.2851 కోట్ల బకాయిల సొమ్ములు చెల్లించకుండా మరో పక్క ఎన్నికల కోడ్ ఉన్నా అస్మదీయ కాంట్రాక్టర్ల కు మాత్రం రూ.16 వేల కోట్ల మేర బిల్లులు చెల్లించా రంటూ ఫైర్ అయ్యారు. మంగళగిరిలోని టీడీపీ జాతీ య కార్యాలయంలో బుధవారం బ్రహ్మం చౌదరి మీడి యాతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ అసమర్థ పాలన కారణంగా నర్సీపట్నంలో టార్చ్‌లైట్ల వెలుగులో వైద్యు లు ఆపరేషన్లు చేసే దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఎండలు ముదరక ముందే కరెంటు కోతలతో ప్రజలను ఇబ్బంది పెడుతూ.. జగన్‌రెడ్డి జే ట్యాక్స్‌లు దండు కుంటున్నాడని మండిపడ్డారు. కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్‌లో అధిక ధరల పెట్టి విద్యుత్‌ను కొనుగోళ్లు చేస్తున్నారని విమర్శించారు. 2019 నాటికి 19,680 మెగావాట్ల మిగులు విద్యుత్‌ను చంద్రబాబు జగన్‌కు అప్పగిస్తే. జగన్ కమీషన్ల కోసం విద్యుత్ ఛార్జీ లు పెంచి ప్రజలపై దాదాపు రూ.27,442 వేల కోట్ల భారం మోపారన్నారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.30 వేల కోట్లు అప్పులు తేవడమే కాకుం డా.. నేడు ప్రజలకు కరెంట్ కోతలు, పరిశ్రమలకు పవర్ హాలిడేను ప్రకటించడం జగన్‌రెడ్డి ప్రభుత్వానికే చెల్లిందని ఎద్దేవా చేశారు. 70 సంవత్సరాల చరిత్రలో పరిశ్రమలకు పవర్ హాలిడేను ప్రకటించిన చరిత్ర ఈ దద్దమ్మ ప్రభుత్వానిదేనన్నారు. కరెంట్ లోటులో ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబు వచ్చాక ఇతర రాష్ట్రాలకు కరెం టు అమ్మే స్థాయికి తీసుకువస్తే.. నేడు ఇతర రాష్ట్రాల నుంచి అధిక ధరకు కొనుగోలు చేసే దుస్థితికి దిగజా ర్చారన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు కంటే రెండు మూడు రెట్లు అధిక ధరలతో వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు కరెంట్‌ను కొనుగోలు చేయడాన్ని బ్రహ్మం ఖండించారు.

### కోల్ ఇండియా బకాయిలు చెల్లించాలి

కోల్ ఇండియాకు చెల్లించాల్సిన రూ.2851 కోట్ల బకాయిల చెల్లించకుండా వైసీపీ ప్రభుత్వం మీనమేషా లు లెక్కించడాన్ని బ్రహ్మం తప్పుబట్టారు.. బకాయిలపై సమాధానం చెప్పుకోలేక కోల్ ఇండియా అధికారులు నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారులు డుమ్మాకొట్టడం సిగ్గు చేటన్నారు. గైర్హాజరైన అధికారు లపై చర్యలు తీసుకుని, కోల్ ఇండియాకు చెల్లించా ల్సిన బకాయిలు చెల్లించాలన్నారు. ఈవిషయమై సీఎస్ కు కేంద్ర ప్రభుత్వ కోల్ సెక్రటరీ లేఖ రాసిన విషయా న్ని గుర్తు చేశారు. కోల్ ఇండియాకు బకాయిలు చెల్లిం చకుంటే బొగ్గు సరఫరా నిలిచిపోయి విద్యుత్ ఉత్పత్తి ఆగి చిమ్మ చీకట్లు అలుముకునే పరిస్థితి ఏర్పడుతుంద న్నారు. వైసీపీ ప్రభుత్వానికి, ఈ రాష్ట్ర ప్రధాన కార్య దర్శికి ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి లేకపోవడం శోచ నీయమన్నారు.టీడీపీ హయాంలో 2014నుండి 2019 వరకు రాష్ట్రంలో ఒక్క గంట కూడా కరెంట్ కోత లేదని తెలియజేశారు. వేసవిలో ఉన్న డిమాండ్‌కు సరిపడ విద్యుత్‌ను అందుబాటులో ఉంచుకోకుండా వైసీపీ ప్రభుత్వం విద్యుత్ కోతలతో ప్రజలను తీవ్ర ఇబ్బంది పెడుతోందన్నారు. రాష్ట్ర ప్రజలకు మేలైన, నాణ్యమైన విద్యుత్‌ను అందించిన చరిత్ర టీడీపీదేని బ్రహ్మం గుర్తు చేశారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### కన్నీటి గోస!

[illegible]

# గ్రామ స్వరాజ్యానికి ఘోరీ కట్టిన జగన్!!

[illegible]

[illegible]

-నీరుకొండ ప్రసాద్

[illegible]

## మాటకు మాట



ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో ఏపీ నెంబర్ వన్‌గా ఉంది: సీఎం జగన్



[illegible]

చైతన్యరథం



# మీ కోసమే నేనున్నాను

**మీ ఆశీర్వాదం నాపై ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను - 33, 34, 35 డివిజన్‌లలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం**





నెల్లూరు (చైతన్యరథం) : నెల్లూరు రూరల్ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఆయన ప్రచార వాహనంలో నియోజకవర్గాన్ని చుట్టేస్తున్నారు. అంత ఎండలోనూ ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టి ఆశీర్వదిస్తున్నారు. పోలింగ్‌కు సమయం 33 రోజులు మాత్రమే ఉండటంతో బుధవారం ఆయన 33, 34, 35వ డివిజన్లలో కోటంరెడ్డి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ముందుగా 33వ డివిజన్‌లోని వెంగళరావునగర్‌లోని స్థానిక ప్రజలు ఆయనకు పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ మీ కోసం నేనున్నాను, నా కుటుంబం మొత్తం మిమ్మల్నే నమ్ముకుని ఉందని అన్నారు. మీ ఆశీర్వాదం ఎప్పుడూ ఇలాగే ఉండాలని అంటూ వచ్చే నెల 13వ తేదీ జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. తన కోసం ఈ 33 రోజులు కష్టపడి పనిచేయాలని, వచ్చే ఐదేళ్లు మీ కోసం నేను కష్టపడతానని విజ్ఞప్తి చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి మూడు నెలల్లోనే పొదలకూరు రోడ్డును అందమైన, సుందరమైన రోడ్డుగా తీర్చిదిద్దుతానని కోటంరెడ్డి హామీ ఇచ్చారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని, ఈ కష్టాలు పోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో లేని వ్యక్తులకు ఓటు వేయవద్దని, నిత్యం మీ కోసం అందుబాటులో ఉండే తనను దీవించాలని కోరారు. అనంతరం 34,35వ డివిజన్లలో ప్రచారం నిర్వహించిన ఆయన... వైసీపీ పాలనలో అధోగతిపాలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరిగి అభివృద్ధిలోకి రావాలంటే అనుభవజ్ఞులైన చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని పేర్కొన్నారు. వైసీపీ నేతల బెదిరింపులకు వాలంటీర్లు భయపడవద్దని, రాజీనామాలు చేయవద్దని సూచించారు. వాలంటీర్ల వ్యవస్థ యథావిధిగా కొనసాగుతుందని, గౌరవ వేతనం కూడా 10వేలు ఇవ్వనున్నారని వెల్లడించారు. ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఎమ్మెల్యేగా తనకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోటంరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

### భారీగా చేరికలు

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని దేవరపాలెం, చంద్రబాబునగర్ నుంచి పలువురు వైసీపీ నాయకులు టీడీపీలోకి వలసలు. దేవరపాలెం నుంచి వైసీపీ నాయకులు నాపా వెంకటేశ్వర్లు, చంద్రబాబు నగర్‌కు చెందిన మావిళ్ల తిరుపాల్, నాలూరు సుభాషిణీ, మావిళ్ల తులసి, వారి మిత్రబృందం కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, టీడీపీ నాయకులు పద్మాకర్ రెడ్డి, ముత్తంశెట్టి శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మన్నేపల్లి రఘు, టీడీపీ నాయకులు కూకటి హరిబాబు యాదవ్, విగ్నేశ్వర రావు, మల్లి సుబ్బరాయుడు, విజయమ్మ, రామ్, లక్ష్మణ్, నాగేశ్వరరావు, అజయ్, మస్తానయ్య, కోటి,వంశీ, వసంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరులో వైసీపీకి భారీ షాక్

**- టీడీపీలో చేరిన ఎంపీపీ, సర్పంచ్**

ఆత్మకూరులో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఆత్మకూరు రూరల్ ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, రావులకొల్లు సర్పంచి రామిరెడ్డి మోహన్‌రెడ్డి వైసీపీని వీడి టీడీపీలో చేరారు. నెల్లూరు పార్లమెంట్ ఎన్డీయే ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి, ఆనం వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని, టీడీపీ అభ్యర్థుల గెలుపుకోసం కష్టపడి పనిచేయాలని సూచించారు.

## మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**వైసీపీ అసత్య ప్రచారాలను నమ్మొద్దు - 2024 ఎన్నికల్లో టీడీపీదే విజయం - ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా**



మదనపల్లె చైతన్యరథం: ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి టీడీపీ అధినేత చంద్ర బాబుతోనే సాధ్యమంటూ ఆ పార్టీ కూటమి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా పేర్కొన్నారు. బుధవారం స్థానిక సుభాష్ రోడ్డులోని నివాసం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లిం మైనార్టీల 4శాతం రిజర్వేషన్‌ను తొలగిస్తామంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరీ మాట్లాడి నట్లు వైసీపీ శ్రేణులు ఏబీఎన్ ఛానల్ ద్వారా ఫేక్ ఆడియో, వీడియోలు సృష్టించి సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఇలా చేయ డం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నా రు. వైసీపీ శ్రేణులు ఓటమి భయంతోనే ఇలాంటి అసత్య ప్రచారాలకు పాల్పడ్డారని విమర్శించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుని మోసం చేశారని వాపోయారు. ఆయన పాలనలో మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి శూన్యమన్నారు. మైనార్టీల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మైనార్టీల ఓట్లకోసం అసత్య ప్రచారాలను సృష్టిస్తూ మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ శ్రేణుల అసత్య ప్రచారాలను, మాయమాటలను నమ్మేస్థితిలో మైనార్టీలు లేరని, వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ముఖ్యంగా అసత్య ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు సూచించారు. ఈనేపథ్యంలో 2024 ఎన్నికల్లో టీడీపీదే విజయమంటూ పేర్కొన్నారు. చంద్రబాబు సీఎం అయితే మైనార్టీలకు మరింత మేలు జరిగే అవకాశం ఉందని వివరించారు. కాగా మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లేసి తనను ఎమ్మెల్యేగా, చంద్రబాబును సీఎంగా గెలిపించాలంటూ షాజహాన్ బాషా ఓటర్లను అభ్యర్థించారు.

## టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన పులివర్తి నాని

**- జీవరత్నం యాదవ్ ఆధ్వర్యంలో పసుపు కండువా కప్పుకున్న 10 కుటుంబాలు**



రామచంద్రాపురం చైతన్యరథం: రామచంద్రాపురంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని బుధవారం చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ మండలం నుంచే మెజార్టీ ప్రారంభంకావాలని పార్టీ శ్రేణులకు పులివర్తి నాని పిలుపునిచ్చారు. రామచంద్రాపురంలో మండలంలో తెలుగుదేశంపార్టీకి బలమైన కార్యకర్తలు ఉన్నారని వారందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చి ఈ సారి మండలంలో మెజారిటీ అత్యధికంగా వచ్చేలా కృషిచేద్దామన్నారు. స్థానికంగా ప్రజలు వైసీపీ నాయకుల తీరుతో విసిగిపోయారని, ఇప్పటికే చాలామంది టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బుధవారం రామచంద్రాపురం మండలం, గంగిరెడ్డిపల్లి పంచాయతీ, పద్మవల్లి పురానికి చెందిన 10 కుటుంబాలు గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ మాజీ జనరల్ సెక్రెటరీ జి జీవరత్నం ఆధ్వర్యంలో కిరణ్, సుబ్బయ్య, జానకిరామ్, వెంకట్రామయ్య, వెంకటసుబ్బయ్య, మునిరత్నం, నాగభూషణం, రఘు మరియు తదితరులు పులివర్తి నాని గారు సమక్షంలో టిడిపిలో చేరారు. పులివర్తి నాని పార్టీలో చేరిన వారికి పసుపు కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## బైరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలోకి భారీ వలసలు



కనిగిరి చైతన్యరథం: కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం వగ్గంపల్లి గ్రామపంచా యతీ పరిధిలోని 115, పామూరు పట్టణం నుండి 40 ఎస్టీ కుటుంబాలు, షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో 8 ముస్లిం మైనారిటీ కుటుంబాలు, 6 ఓసి కుటుంబాలు కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, మాజీ సర్పంచ్ రాపూరి ఆదెమ్మ, చంద్రమౌళి సారధ్యంలో పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి అధ్యక్షతన బుధవారం టిడిపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాపూరి ఆదెమ్మ, చంద్రమౌళిలు మాట్లాడుతూ బైరెడ్డి జయరామిరెడ్డి సౌజన్యంతో రిఇండ్లతో మొదలైన ఎస్టీ కాలనీ 115 కుటుంబాలు ఉండడానికి సౌకర్యం కల్పించినటువంటి బైరెడ్డి జయరామిరెడ్డికి కృతజ్ఞతలుగా ఉంటామని మాకు అన్ని విధాలుగా మౌలిక వసతులు కల్పించి, జీవనోపాధి చేసుకోవడానికి 80 ఎకరాల భూమిని సాగు చేసుకోవడానికి ఇప్పించారని, గత ఎన్నికలలోఏదో ఒక ఛాన్స్ అని జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని నమ్మి మోసపోయామని, ఈ ఎన్నికలలో బైరెడ్డి జయరామిరెడ్డి మాటే మాకు వేదవాక్కుగా భావించి ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు టిడిపి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని పేదల కుటుంబాల్లో వెలుగు నింపడమే లక్ష్యంగా పనిచేస్తానని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పార్టీలో చేరిన వారికి భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు,బైరెడ్డి జయరామిరెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు బైరెడ్డి నాగార్జున రెడ్డి, బైరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, రెక్కల రమణారెడ్డి, చావా సుబ్బారావు, ఉప్పుగండ్ల సురేష్, దూపాటి ప్రసాద్, మల్లెల రాజారావు భారీ సంఖ్యలో వగ్గంపల్లి గ్రామపంచాయతీ లోని ప్రజలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ముస్లిం సోదరుల నమ్మకం తెలుగుదేశ పార్టీ

**- మైనార్టీల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్రంలో ముస్లిం సోదరుల నమ్మకం చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు మాజీ మంత్రి, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. ఆ విషయాన్ని మరుగున పరిచి, విభజించి పాలించాలని చూస్తోన్న వైకాపా కుయుక్తులపై అప్రమత్తత, సంయమనంతో ఉండాలని ఆయన సూచించారు. బుధవారం చిలకలూరిపేట ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి పుల్లారావు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు చెబుతునే జగన్ కుట్రలను ప్రతిఒక్కరు జాగ్రత్తగా గమనించాలని కోరారు. దువా చదివి చిలకలూరిపేట ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలును గెలిపించేందుకు ముస్లింల ఆశీస్సులు అందించాలని కోరారు. నిజానికి ఎన్ఆర్సీ, సీఏఏ, ట్రిపుల్ తలాక్, కశ్మీర్‌కు సంబంధించిన 370 ఆర్టికల్‌పై లోక్‌సభ, రాజ్యసభలో బలపరిచింది వైసీపీనే అని మండిపడ్డారు ప్రత్తిపాటి. తెలుగుదేశం పార్టీ ప్రస్థానంలో ఒక్క ముస్లిం మైనార్టీకి కూడా నష్టం జరగలేదని స్పష్టం చేసిన ఆయన కొందరు స్వార్థంకోసం ఇటువంటి దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏరోజైనా ముస్లిం మైనార్టీలకు సంక్షేమం, అభివృద్ధి అందిందంటే తెలుగుదేశం ఉన్నప్పుడు మాత్రమే జరిగిందన్నారు ప్రత్తిపాటి. ముస్లిం మైనార్టీలకు ప్రత్యేకబడ్జెట్, ఏటా రంజాన్ తోఫా ఇచ్చామన్నారు. హైదరాబాద్‌లో హజ్ హౌస్‌తో పాటు రూ.25 కోట్లతో కడపలోనూ హజ్ హౌస్ నిర్మాణానికి కృషి చేశామన్నారు. తెలుగుదేశంతోనే షాదీఖానాలు వచ్చాయన్న ప్రత్తిపాటి గతంలో దుల్హన్ పథకాన్నీ వైకాపా నీరుగార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ విద్యాదీవెనలోనూ ఇదే పరిస్థితి నెలకొందన్నారు. మసీదుల ఇమామ్‌లకు రూ.5 వేలు, మౌజమ్‌లకు రూ.2 వేల గౌరవ వేతనం ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అనే అన్నారు ప్రత్తిపాటి. మసీదులు, దర్గాల మరమ్మతులు, శ్మశానవాటికలకు రూ.50 కోట్ల గ్రాంట్ ఇచ్చామన్నారు. ముస్లింల 4% రిజర్వేషన్ల కోసం రూ.6 కోట్లు ఖర్చు చేసి కాపాడింది చంద్రబాబే అని స్పష్టం చేశారు. అందుకే ఈ రోజుకీ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ముస్లిం మైనార్టీల్లో చంద్రబాబు, తెలుగుదేశం అంటే అంత గౌరవం అన్నారు ప్రత్తిపాటి. జగన్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఆ నమ్మకాన్ని కదల్చలేరని కూటమి ప్రభుత్వం రాగానే ముస్లిం సోదరులకు మరింత సంక్షేమాన్ని అందించి తీరతామన్నారు.

# బీసీల అభ్యున్నతే నా లక్ష్యం: ఏలూరి

**వలపర్ల గ్రామాన్ని అగ్రగామిగా నిలుపుతా - ఆంజనేయస్వామి దేవాలయాన్ని కోటప్పకొండ లా తీర్చిదిద్దుతా**



పర్చూరు (చైతన్యరథం): బీసీల అభ్యున్నతి లక్ష్యంగా కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం రాత్రి వలపర్ల గ్రామంలో జయహో బిసి సదస్సుకు ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలపర్ల గ్రామంలోని అన్ని సమస్యలను పరిష్కరించి అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానన్నారు. వలపర్ల అభ్యున్నతికి గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో విశేష కృషి చేశామని ప్రభుత్వం మారడంతో మిగిలిన పనులు చేయలేకపోయామన్నారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ ఒక పని కూడా చేయలేదని ఆయన పేర్కొన్నారు. వలపర్ల ఆంజనేయస్వామి దేవాలయాన్ని కోటప్పకొండ దేవాలయంలా అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత తనదేనన్నారు. తాను లోకల్ అని అభివృద్ధి చేసింది తానేనని చేసేది కూడా తానేనని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేసే ముందు నిర్ణయం తీసుకోవాలన్నారు. చదువుకున్న వ్యక్తి ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ అని, అవతల వ్యక్తి గురించి తాను చెప్పనక్కర లేదన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమన్నారు. విశేష అనుభవం ముందుచూపు కలిగిన చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో బి సి నేతలు వెంకట్రావు శ్రీనివాస్ సింగయ్య వెంకటేశ్వర్లు, బుల్లోడు, రాంబాబు, శ్రీను బషీర్ ఆదినారాయణ, రంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో రాష్ట్రం గాడితప్పింది : కోండ్రు

**- టీడీపీలో చేరిన 80 కుటుంబాలు**



రాజాం చైతన్యరథం: రాజాం మండలం శ్యాంపురం టీడీపీ క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీ మోహన్ అధ్వర్యంలో వంగర మండలం సంగాం గ్రామం వైసీపీ పార్టీకి చెందిన 20 కుటుంబాలు, ఎం సీతారాం పురం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు, ఆరసాడ గ్రామానికి చెందిన 20 కుటుంబాలు,రేగిడి మండలం పోరాం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు టీడీపీలో చేరారు. వీరిని సాదరంగా ఆహ్వానించి తెదేపా పార్టీ కండువాలు వేసారు.ఈ కార్యక్రమంలో కోండ్రు మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వంలో ఆర్టీసీ ఛార్జీలు పెంచారు. కరెంట్ ఛార్జీలు పెంచారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఐదేళ్లపాటు పైసా కూడా కరెంట్ ఛార్జీలు పెంచలేదన్నారు. సీఎం జగన్ వివిధ పేర్లు పెట్టి కరెంట్ ఛార్జీలు పెంచారు. 200 యూనిట్లలోపు కరెంట్ ఉచితం అన్నారు కానీ ఇవ్వలేదు. పంట కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయన్నారు. ఉపాధి కోసం బయట ఊళ్లకు వెళ్లి బతకాల్సి వస్తుంది.వైసీపీ పాలనలో నష్టపోయింది బడుగు, బలహీనవర్గాలన్నారు. చెల్లికి న్యాయం చేయలేనివారు ఇక రాష్ట్ర ప్రజలకేం చేస్తారని ప్రశ్నించారు. విలువలు లేని వ్యక్తులు రాజకీయాలకు అనర్హులన్నారు.

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం అని అన్నారు.నెల రోజులపాటు రాష్ట్ర భవిష్యత్తు కోసం యువత పనిచేయాలన్నారు. సంగాం గ్రామం వైసీపీకి చెందిన వెళగాడ చిమ్మయ్య, బొమ్మాళి సంగయ్య, ఎర్న అమ్ము, బొమ్మాళి పావని, కనకలింగం, శంకర రావు, దుర్గారావు, తాతబాబు. పోరాం వైసీపీకి చెందిన పోరాపు వైకుంఠరావు, రాంబాబు, శ్రీకాంత్ కుమార్, ఉమాకాంత్, వెంకట రమణ, గణపతి నాయుడు, పోరెడ్డి కృష్ణ, విశ్వనాథం, తవిటి నాయుడు,దారి ఆదినారాయణ, మరదాపు శంకరరావు, అప్పల నాయుడు తదితరులు ఆరసాడ గ్రామానికి చెందిన లచ్చుభుక్త తిరుపతి రావు,తుమ్మి తిరుపతి రావు, బుగతా అప్పారావు, కాల మహేష్, బొత్స పాదాలు, మందరాడ గ్రామానికి చెందిన ఈసర్ల సింహాచలం, బురాడ రమణ తదితరులు టీడీపీలో చేరారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గేదెల బాలమురళి, దూబ ధర్మారావు, ఉదయాన మురళీ కృష్ణ, బొడ్రోతు శ్రీను, బోను ఆనంద్, నల్లి భాస్కర రావు,లచ్చుభుక్త కృష్ణమూర్తి,మజ్జి వెంకటనాయుడు,బెజ్జిపురపు రవి,ఆవు సూర్యనారాయణ,కోండ్రు బుచ్చేం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణతో నెల్లూరు రూపురేఖలే మారిపోతాయి : డాక్టర్ సింధూర



నెల్లూరు చైతన్యరథం: సైకిల్ గుర్తుపై ఓటేసి మాజీ మంత్రి నారాయణని గెలిపించుకుంటే నెల్లూరు రూపురేఖలే మారుతాయని నారాయణ కుమార్తె డాక్టర్ సింధూర భరోసా ఇచ్చారు. బుధవారం నెల్లూరు సిటీలోని 46 డివిజన్ మంగళవీధిలో సింధూర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలు, టీడీపీ శ్రేణులు సింధూరకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను ఎంతో ఆప్యాయంగా పలకరించారు. నెల్లూరు సిటీని అభివృద్ధి చేసుకునేందుకు రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి మాజీ మంత్రి నారాయణని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సింధూర మాట్లాడుతూ.. పసుపు జెండాలు స్వేచ్ఛగా చాలా రోజుల తర్వాత నెల్లూరు వీధుల్లో ఎగురుతుండడం సంతోషంగా ఉందని ప్రజలే చెబుతున్నారన్నారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన డాక్టర్ పొంగూరు నారాయణ నెల్లూరును స్మార్ట్ సిటీగా చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి చేస్తామని చెప్పారు. రాష్ట్రంతో పాటు నెల్లూరు సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న కష్టాలను కళ్లారా చూస్తున్నారమని, ఆ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు ఎప్పుడో సిద్ధమై ఉన్నారని డాక్టర్ సింధూర తెలియజేశారు.



*నెల్లూరు నగరంలోని 8వ డివిజన్‌లో మహిళలను మహారాణుల్లా మార్చేలా చంద్రన్న ప్రణాళికలతో టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పొంగూరు నారాయణకు మద్దతుగా టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.*

# టీడీపీ హయాంలోనే ముస్లింలకు న్యాయం

**- ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాగుంట, స్వామి, సత్య**



టంగుటూరు చైతన్యరథం : రంజాన్ సందర్భంగా టంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం స్థానిక మసీదు వద్ద ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి,కొండపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ముస్లిం సోదరులు అందరూ పవిత్ర మాసంగా భావించేది రంజాన్ మాసం అని ఎంతో పవిత్రంగా ఉపవాసాలు ఉంటూ అల్లా కృప కోరుకుంటారని అన్నారు. అల్లా కృప అందరిపైన ఎల్లపుడు ఉండాలని వారు ఆకాంక్షించారు. మొహమ్మద్ ప్రవక్త బోధనలైన ప్రేమ దయ కరుణ మనందరికీ అనుసరణీయమని అన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలతో పాటు సర్వ మానవాళి కూడా సుఖ శాంతి సౌభాగ్యాలతో ఉండాలనికోరారు. అందరూ కలిసి ఇలా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని టీడీపీ హయాంలోనే ముస్లింలకు న్యాయం జరిగిందని, టీడీపీ అధికారంలోకి రాగానే మళ్ళీ ముస్లింలకు వర్తించే అన్ని పథకాలను పునరుద్ధరిస్తామని తెలిపారు.అనంతరం ప్రార్థనల్లో పాల్గొని తధానంతరం అందరూ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు వడ్డించారు. అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

చైతన్యరథం

# మాచర్లలో మరోసారి రెచ్చిపోయిన వైసీపీ రౌడీలు

**- సిద్ధం సభకు హాజరు కాలేనన్న చత్రియ నాయక్‌పై దాడి**
**- బాధితుడ్ని పరామర్శించిన టీడీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధారునాయక్**



మాచర్ల (చైతన్యరథం): వైసీపీ నిర్వహిస్తున్న సిద్ధం సభలకు ప్రజల్ని బలవంతంగా తరలించడమే కాకుండా... సభకు ఖచ్చితంగా హాజరు కావాలని లేదంటే అంతు చూస్తామని పలుచోట్ల సామాన్య ప్రజల్ని వైసీపీ నేతలు వేధిస్తున్న సంఘటనలు మనం చూస్తూనే ఉన్నాం. తాజాగా మాచర్ల మండలం అచ్చమ్మకుంట గ్రామానికి చెందిన బాణావత్ చత్రియ నాయక్ పై వైసీపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. జగన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిద్ధం సభకు హాజరు కావాలని ఒత్తిడి చేయడంతో బాధితుడు బాణావత్ చత్రియ నాయక్ అందుకు ఒప్పుకోలేదు. దీంతో అతనిపై వారు ఇష్టానుసారంగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో బాధితుడు బాణావత్ చత్రియ నాయక్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. మాచర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న చత్రియనాయక్‌ని బుధవారం టీడీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధారునాయక్ పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధారునాయక్ మాట్లాడుతూ... రాష్ట్రంలో వైసీపీ నాయకుల ఆగడాలు రోజురోజుకు పెచ్చుమీరుతున్నాయని, సిద్ధం సభలకు బలవంతంగా ప్రజల్ని తరలించడమే కాకుండా... తాము రాలేము అని చెబుతున్న వారిపై దాడులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. దాడికి పాల్పడిన వారిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలన్నారు. మాచర్లలో వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అండ చూసుకుని వైసీపీ కార్యకర్తలు గూండాలు మాదిరి రెచ్చిపోతున్నారని అన్నారు. ప్రజలపై కత్తులతో, కర్రలతో దాడులు జరుపుతూ గిరిజన జాతిపై జగన్‌రెడ్డి విషం కక్కుతున్నారన్నారు.

గిరిజనుల ఆస్తులు లాక్కొని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం గిరిజనులకు ఇచ్చిన హక్కులను వైసీపీ ప్రభుత్వం కాలరాస్తోందని అగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీలకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు అందడం లేదన్నారు. గిరిజన పాఠశాలలు రద్దు చేయడం వల్ల పేద దళితుల పిల్లలు చదువులకు దూరమై పోతున్నారన్నారు. రాజ్యాంగ వ్యతిరేకంగా పనిచేస్తున్న జగన్‌రెడ్డి రాక్షస పాలనను ప్రజలు సాగనంపే రోజులు దగ్గర పడ్డాయని ధారు నాయక్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మండలం టీడీపీ అధ్యక్షులు వీరస్వామి యాదవ్, గుండాల శ్రీను, బాలు నాయక్, రామ్ సింగ్ నాయక్, శ్రీను నాయక్, దేవులా నాయక్, శంకర్ నాయక్, చిన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలోని అవకతవకలపై చర్యలు చేపట్టాలి

**- డిమాండ్ చేసిన అనకాపల్లి ఎన్డీయే కూటమి నేతలు**

అనకాపల్లి (చైతన్యరథం): ఓటరు జాబితాలో జరిగిన అవకతవకలపై రాష్ట్ర కేంద్ర ఎన్నికల సంఘం స్పందించాలని ఎన్డీయే కూటమి అభ్యర్థి, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం అనకాపల్లి పట్టణం జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు బుద్ద నాగజగదీష్‌లతో కలిసి ఓటరు జాబితాలో చోటుచేసుకున్న అవకతవకలపై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొణాల మాట్లాడుతూ... ఓటరు జాబితాలో అవకతవకలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. కొంతమంది ఎన్నికల అధికారుల వల్లే రాజ్యాంగ స్ఫూర్తి దెబ్బతింటుందన్నారు. నేటికీ ఓటరు జాబితాలో 4,872 డూప్లికేట్, 660 నకిలీ ఓట్లు ఉండడం దారుణమన్నారు. ఓటరు జాబితాలో అవకతవకలపై రాష్ట్ర కేంద్ర ఎన్నికల సంఘాలకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.



## గుంటూరు అభివృద్ధికి పాటుపడతా!

**- టీడీపీ కూటమి అభ్యర్థి పిడుగురాళ్ళ మాధవి**



గుంటూరు (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే గుంటూరు నగరాభివృద్ధికి పాటుపడతానని, నగరంలో అనేక సమస్యలు ఉన్నాయని టీడీపీ కూటమి అభ్యర్థి పిడుగురాళ్ళ మాధవి వ్యాఖ్యానించారు. ఎన్నికల పర్యటనలో భాగంగా బుధవారం 42వ డివిజన్ ఎస్.వి.ఎన్ కాలనీలోని వాకింగ్ ట్రాక్ లో మార్నింగ్ వాకర్స్ తో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారికి కావాల్సిన వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమరావతి కూరగాయల మార్కెట్లో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ నెల 14వ తేదీన నిర్వహించబోయే ఆర్యవైశ్య సోదరుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయుటకు ఆర్యవైశ్య ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. సాయంత్రం గుంటూరు 23వ డివిజన్ లో పర్యటించిన మాధవి స్థానిక మైనారిటీ సోదరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవశ్యకతను వివరిస్తూ, తాము అధికారంలో వస్తే ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు అందిస్తామో వివరించారు. ఈ కార్యక్రమంలో లాం వర్ధన్‌రావు, గంటా పెద్దబ్బాయి, కిషోర్ , యాకోబు, చలపతి, ముక్తుమ్, సైదా, సింహాద్రి కనకాచారి, మానుకొండ శివప్రసాద్, తాళ్ల వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండను అభివృద్ధి పథంలో నడుపుతా



**- నూజెండ్ల మండలంలో జీవీ ఆంజనేయులు ఎన్నికల ప్రచారం**
**- పాల్గొన్న టీడీపీ నేతలు శ్రీకృష్ణదేవరాయులు, జంగా కృష్ణమూర్తి, మక్కెన, కొంజేటి**

వినుకొండ (చైతన్యరథం): వెనుకబాటు నుంచి అభివృద్ధి ఒడిలోకి వినుకొండ నియోజకవర్గాన్ని తీసుకెళ్లటమే తన లక్ష్యమని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నూజెండ్ల మండలంలోని ఉప్పలపాడు, గురపనాయుడుపాలెం, నూజెండ్ల, రవ్వవరం, మేకపాడు, బుర్రిపాలెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయులు, జంగా కృష్ణమూర్తి, మక్కెన మల్లికార్జునరావు, కొంజేటి నాగశీను తదితరులు హాజరైయారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వినుకొండలో బొల్లా బ్రాహ్మనాయుడు దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. అధికార మదంతో రెచ్చిపోతున్న బ్రాహ్మనాయుడును గద్దె దించాలని కోరారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, ప్రజలకు మంచి రోజులు రావాలంటే అదిఒక్క టీడీపీతోనే సాధ్యమన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వరికెపూడిసెల ప్రాజెక్టును పూర్తి చేస్తామని జీవీ ఆంజనేయులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి విజయమే లక్ష్యంగా పనిచేద్దాం

**- ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య**



నందిగామ(చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా పనిచేద్దామని.. తనతో పాటు విజయవాడ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య కోరారు. నందిగామ పట్టణంలో ఐదో డివిజన్ పరిధిలోని వాసవీ మార్కెట్ ఏరియాలో ఎన్నికల ప్రచారం ప్రారంభం చేశారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు. మార్కెట్‌లోని ప్రతి దుకాణం వద్దకు వెళ్లి టీడీపీ మేనిఫెస్టో పథకాలను వివరించి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ, వైసీపీకి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఎన్నికల్లో ఆ పార్టీని ఇంటికి పంపడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వాని నూకలు చెల్లాయని ప్రజల నుంచి టీడీపీకి వస్తున్న స్పం దన చూస్తే అది నిరూపితమైందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఏచూరి రాము పుట్టినరోజు సందర్భంగా పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి తంగిరాల శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికై కృషి చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడే!

**- నారాయణపురం, పడాలపేటలో మహిళా మేలుకో" కార్యక్రమం**



విజయనగరం (చైతన్యరథం): మహిళల ఆర్థికాభివృద్ధికై డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారి అభ్యుదయానికై తోడ్పాటు అందించిన ఘనత ఒక్క చంద్రబాబునాయుడుదేనని కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సూచన మేరకు తెలుగు మహిళా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నారాయణపురం, పడాలపేట గ్రామాలలో "మహిళా మేలుకో" కార్యక్రమం నిర్వహించారు. అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తరువాతే మహిళలకు గుర్తింపు వచ్చిందని, మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారని, చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం, తరువాత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మొట్టమొదటిసారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేసారని, గ్యాస్ కనెక్షన్లు వంటివి ఇచ్చారని తెలిపారు. ఇటీవల అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం జనసేన పార్టీలు ఉమ్మడిగా ప్రకటించిన "కలలకు రెక్కలు" అనే సరికొత్త పథకం గురించి చెబుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం అని వివరించారు.

ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు వంటివి విపరీతంగా పెరిగాయని, మహిళలకు రక్షణ కల్పించడం లో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. అందుచేత మహిళలకు రక్షణ కల్పించి వారిని అన్ని రంగాలలో ముందుకు నడిపించే విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుకి మీరంతా మద్దతు తెలుపుతూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని మహిళలందరికి పిలుపునిచ్చారు.

## కూటమిని గెలిపించండి... టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పిలుపు



విశాఖ తూర్పు (చైతన్యరథం) : వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమిని గెలిపించాలని విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నగరంలోని 12వ వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందిస్తామని అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, రాష్ట్రాన్ని తిరిగి నిర్మించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం!

- రానున్న 30 రోజులు చాలా కీలకం
- ప్రతి గడపకి వెళ్లి కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించండి
- శ్రేణులకు టీడీపీ యువనేత పరిటాల శ్రీరామ్ పిలుపు



**ధర్మవరం (చైతన్యరథం):** ఎన్డీయే కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్‌ని భారీ మెజార్టీతో గెలిపించేందుకు పక్కా ప్రణాళికతో నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిద్దామని... నియోజకవర్గంలో గల 95 వేల గృహాలకు, ఒక్కొక్క గృహానికి కనీసం 20 మార్లు వారి ఇంటికి వెళ్లి ప్రచార కరపత్రం అందించి కమలం గుర్తుకు ఓటు వేసే విధంగా కూటమి నాయకులు ప్రచారం నిర్వహించాలని పరిటాల శ్రీరామ్ ఎన్డీయే పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ధర్మవరం పట్టణంలో గల శారదానగర్‌లో ఉన్న ఎన్డీయే కార్యాలయంలో రానున్న 30 రోజుల్లో ప్రచార నిర్వహణ కార్యక్రమాన్ని పకడ్బందీగా పక్కా ప్రణాళికతో నిర్వహించడానికి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు సమన్వయంతో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలని కూటమిలో ఉన్న మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు సమన్వయం చేసుకొని ప్రచారం నిర్వహించాలని రానున్న 30 రోజులు చాలా కీలకమైనవని ఈ 30 రోజులు ప్రతి ఒక్కరూ కష్టపడి భారతీయ జనతా పార్టీని గెలిపించుకుంటే రానున్న రోజుల్లో ధర్మవరం నియోజకవర్గంలో అవినీతి, దౌర్జన్యం, అరాచకం లేని ధర్మవరాన్ని తయారు చేసుకుందామని అందుకు మీ అందరి సహాయ సహకారాలు అవసరమని సత్య కుమార్ యాదవ్ నాయకులను కోరారు.

అనంతరం టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... బీజేపీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ప్రచారం నిర్వహించాలని అందులో ఎవ్వరూ ఎటువంటి సందేహం పెట్టుకోవద్దని ఇక్కడ ఉన్న అవినీతి అరాచక వైఎస్సార్సీపీని తరిమికొట్టాలంటే సత్య కుమార్ యాదవ్‌ని గెలిపించాలని, ధర్మవరంలో బీజేపీ జెండా ఎగిరి తీరాలని పరిటాల శ్రీరామ్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. కూటమిలో గల మూడు పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తక్షణమే నా దృష్టికి తీసుకురావాలని పరిటాల శ్రీరామ్ నాయకులకు సూచించారు. నియోజకవర్గంలో గల పంచాయతీ, వార్డులలో గల నాయకులు మండల కన్వీనర్లు, మండల కమిటీ సభ్యులు, పార్టీ కమిటీ మండల అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు, సెక్షన్ ఇన్‌ఛార్జ్‌లు, వార్డు అధ్యక్షులు, వార్డు కమిటీ సభ్యులు, తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ వార్డుల వారీగా, పంచాయతీల వారీగా ప్రతిరోజు మీ పరిధిలోగల ఇంటింటికి వెళ్లి హిందూపురం పార్లమెంటు స్థానానికి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీకే పార్థసారథికి, ఎన్డీయే కూటమి తరపున పోటీ చేస్తున్న సత్య కుమార్ యాదవ్‌కి ఓటు వేసే విధంగా కృషి చేయాలని పరిటాల శ్రీరామ్ కూటమి నాయకులకు కార్యకర్తలకు సూచించారు.

## ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపే మన లక్ష్యం కావాలి



- కార్యకర్తలకు పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్

**గుంతకల్లు (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, పార్టీ పటిష్టతకు కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికి భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్రగౌడ్ వ్యాఖ్యానించారు. బుధవారం నియోజకవర్గ పార్టీ శ్రేణులతో జితేంద్రగౌడ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల పార్టీ అధినేత చంద్రబాబుతోనే కలవడం జరిగిందని... రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఎన్డీయేతో పొత్తుపెట్టుకోవడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకోపాలనను తరిమికొట్టడమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని ఆయన సూచించారని తెలిపారు. ఎన్నికల్లో గుంతకల్లు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలించుకొని రావాలని చంద్రబాబు ఆదేశించారని, ఎన్డీయే కూటమి నాయకుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆర్. జితేంద్రగౌడ్ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 50 ఏళ్లకే ఇంటివద్దకే పింఛన్ అందిస్తాం..!

- రోడ్ షోలో అమిలినేని, అంబికా



**కళ్యాణదుర్గం (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే 50 ఏళ్లకే పింఛన్ వస్తుందని, నేరుగా ఇంటివద్దకే పంపిణీ చేయడం జరుగుతుందని, రూ..4000 పింఛన్ అందిస్తామని కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ తెలియజేశారు.

అనంతపురం జిల్లా కంబదూరు మండలం ములకనూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన అమిలినేని సురేంద్ర బాబు, అంబికా లక్ష్మీనారాయణకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్తులు పూలవర్షం కురిపించి ఘజమాలతో ఘన స్వాగతం పలికారు.

అంబికా మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే 50 ఏళ్లకే పింఛన్ వస్తుందని, నేరుగా ఇంటివద్దకే పంపిణీ చేయడం జరుగుతుందని, రూ..4000 పింఛన్ అందిస్తామని, వైసీపీ ప్రభుత్వం మాదిరిగా విడతల వారీగా కాకుండా ఒకేసారి పెంచి ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.అమిలినేని మాట్లాడుతూ ప్రతి నెల ఇంటివద్దకే వచ్చి 4000 రూపాయలు పింఛన్ అందిస్తారని, ఏప్రిల్ నెల నుంచే పెంచిన మొత్తాన్ని జులై నెలలో ఒకే సారి 7000 రూపాయలు ఒకేసారి ఇవ్వటం జరుగుతుందని, ఇప్పటి వరకు ఎవ్వరు ఇవ్వని విధంగా చంద్రబాబు నాయుడు ఇస్తారని అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎస్సీ కాలనీ వాసులు తమకు, కాంపౌండ్ వాల్, కమ్యూనిటీ హాల్ కావాలని అడగ్గా ఎన్నికల తరువాత టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంబదూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో చేరికలు



- ఎంపీటీసీతో పాటు 100 కుటుంబాల వైసీపీలో చేరిక
- టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు దగ్గుపాటి సూచన

**అనంతపురం అర్బన్ (చైతన్యరథం):** నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయతీలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. నారాయణపురం ఎంపీటీసీ 3 సభ్యురాలు మహబూబ్ జాన్ అర్బన్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అధ్వర్యంలో టీడీపీలో చేరారు. ఆమెతో పాటు మరో 100 కుటుంబాల వారు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. దగ్గుపాటి కార్యాలయంలో వారికి కండువాలు వేసే సాదారంగా పార్టీలోకి ఆహ్వానిం చారు. ఎంపీటీసీ భర్త హాజీవలి మాట్లాడుతూ తాము వైసీపీలో ఇముడ లేకపోతున్నామని.. తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్న నమ్మకంతో పార్టీలో చేరినట్లు చెప్పారు. మరోవైపు దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. పార్టీలో మీకు ఈ సముచిత స్థానం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాయల్ మురళి, బోయపాటి అనంతబాబు, బోయపాటి రమణ తదితరులు పాల్గొన్నారు.

## కనగానపల్లి మండలంలో ఖాళీ అవుతున్న వైసీపీ

- అన్నిగ్రామాల్లో వైసీపీ నాయకుల చూపు టీడీపీ వైపు
- తాజాగా మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో చేరికలు



**రాప్తాడు (చైతన్యరథం):** కనగానపల్లి మండలంలో వైసీపీ ఖాళీ అవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల వైసీపీ నాయకులు టీడీపీ వైపు చూస్తున్నారని ఆమె అన్నారు. తాజాగా కనగానపల్లి మండలం నెమలివరం గ్రామం నుంచి కురుబ మల్లెల నారాయణప్ప, కురుబ మల్లెల నాగభూషణ, కురుబ బిల్లే నరసింహులు, కురుబ బిల్లే లక్ష్మీ, కురుబ బిల్లే నారాయణస్వామి, కురుబ బిల్లే నారన్న తదితర వైసీపీ నాయకులు మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వెంకటాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె నాయకులందరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. గతంలో జరిగిన తప్పిదాలకు తావివ్వోద్దని సూచించారు. పార్టీలోకి చేరిన నాయకులు సైతం గతంలో ఎప్పుడు లేని విధంగా టిడిపికి ఓట్లు వేయిస్తామన్నారు. పార్టీలోకి చేరిన వారిని పరిటాల శ్రీరామ్ అభినందించారు...



శిరివెళ్ల మండలం లోని గోవిందపల్లె లో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తిరుగుతూ కరపత్రం పంచుతూ భూమా అఖిలప్రియ పథకాలను వివరించారు. రానున్న రోజుల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీని గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# రాష్ట్రం పురోగతి సాధించేందుకు కూటమి విజయం అవసరం : గోరంట్ల

- దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడుదాం
- బాలాజీ పేట,ఆదర్శనగర్ లో మీ ఇంటికి....మీ గోరంట్ల కార్యక్రమం



**రాజమండ్రి రూరల్ (చైతన్యరథం):** వైసీపీ నాయకుల అరాచకాలకు అంతులేకుండా పోయిందని రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు రాష్ట్రం పురోగతి సాధించేందుకు కూటమి విజయం అవసరమని రాజమండ్రి రూరల్ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. పట్టణంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ,ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగిపోతూ 'మీ ఇంటికి మీ గోరంట్ల' కార్యక్రమం టీడీపీ సీనియర్ నాయకులు ఎంఎంఎల్ రాజు ఆధ్వర్యంలో టీడీపీ జనసేన బిజెపి శ్రేణులతో కలిసి గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వారి పెద్ద కుమార్తె కంటమనేని శిరీష, రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డా. గోరంట్ల రవి రామ్ కిరణ్ బాలాజీ పేట ఆదర్శనగర్‌లో ఉదయం ఇంటింటికి ప్రచారం చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని,ఈ ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యమని గోరంట్ల ఆరోపించారు. జగన్ రెడ్డి బటన్ నొక్కుతున్నారని కానీ ప్రజల ఖాతాల్లోకి మాత్రం సొమ్ము జమ కావడంలేదని లేదని ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పరదాల చాటున తిరుగుతున్నారని గోరంట్ల ఎద్దేవా చేశారు.

వైసీపీ ప్రభుత్వం సంక్షేమంలో కాదు సంక్షోభంలో ఉందని వైసీపీ నాయకుల అరాచకాలకు అంతులేకుండా పోయిందని రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు రాష్ట్రం పురోగతి సాధించేందుకు కూటమి విజయం అవసరమని రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కూటమి విజయానికి కృషి చేయాలని గోరంట్ల అన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల ఇంటింటికి తిరుగుతూ రూరల్ నియోజకవర్గంలో సైకిల్ పై ఒక ఓటు, కమలం పై ఒక ఓటు వేసి గెలిపించాలని గోరంట్ల ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి,మార్ని వాసుదేవ్,రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షులు చప్పా చిన్నారావు,బీజేపీ నాయకులు అడపా వరప్రసాద్, పిన్నింటి ఏకబాబు తదితరులు పాల్గొన్నారు.

## వంగలపూడి అనిత సమక్షంలో పార్టీలోకి చేరికలు

- ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని గెలిపించాలని పిలుపు

**పాయకరావుపేట (చైతన్యరథం):** వైసీపీ ఐదేళ్ల పాలన పట్ల ప్రజలు విసిగిపోయారని, ఎన్నికల్లో తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. బుధవారం ఎస్ రాయవరం మండలం పెట్టు గొల్లపల్లి గ్రామానికి చెందిన 60 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి వంగలపూడి అనిత పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన వారికి తగిన గుర్తింపు ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగంగానే ఎన్డీయేతో పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు. జగన్ పాలనలో సర్వనాశనమైన వ్యవస్థలన్నీ తిరిగి పున : నిర్మించాలంటే అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి ఓటు వేసి గెలిపించాలని వంగలపూడి అనిత కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన విడదల రజనీ

- చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌కు టీడీపీ నేతల ఫిర్యాదు



**గుంటూరు (చైతన్యరథం) :** 2024 ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన మంత్రి విడదల రజనీపై చర్యలు తీసుకోవాలని టీడీపీ శాసనమండలి మాజీ సభ్యులు ఏ.ఎస్ రామకృష్ణ, గుంటూరు మిర్చియార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావులు జిల్లా ఎన్నికల అధికారికి, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ టీడీపీ నేతలు మాట్లాడుతూ... "ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉండగా గుంటూరు పశ్చిమ శాసనసభ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, ప్రస్తుత మంత్రి విడదల రజనీ యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. శనివారం 06-04-2024 తేదీన గుంటూరు నగరంలోని విద్యానగర్ మసీదులో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రార్థనా మందిరాల్లో అభ్యర్థులు ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదు. దీనిని ఆమె ఉల్లంఘించారు. ముస్లింలను ప్రాభావితం చేసేవిధంగా రాజకీయ ఉపన్యాసాలు చేశారు. తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనేక హామీలు ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రార్థనా మందిరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన విడదల రజనీపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం." అని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## తంగిరాల సౌమ్య, కేశినేని చిన్నిలను భారీ మెజారిటీతో గెలిపించాలి



- మాజీ మంత్రి దేవినేని ఉమా పిలుపు

**నందిగామ (చైతన్యరథం):** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన ప్రభుత్వం రావడం తథ్యమని దేవినేని ఉమా పేర్కొన్నారు. బుధవారం నాడు నందిగామ పట్టణంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు ఎన్డీయే కూటమి అభ్యర్థిని తంగిరాల సౌమ్యతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నందిగామలో దేవినేని రమణ, తంగిరాల ప్రభాకరరావులు చెరగని ముద్ర వేశారని, వారి సేవలు చరిత్రలో నిలిచిపోతాయని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో బాగా ప్రభావితం చూపుతున్నాయని అన్నారు. సామాజిక పెన్షన్లు ఏప్రిల్ నుండే ఇస్తామని అధికారంలోకి వచ్చాక జూలై నెలలో ఈ మూడు నెలల మొత్తం కలిపి 7 వేల పెన్షన్ తెలుగుదేశం పార్టీ అందిస్తుందని.. అలాగే దివ్యాంగులకు మొదటి నెల నుండి 6వేల పెన్షన్ ఇస్తామని తెలియజేశారు. మండుటెండలో సైతం ప్రజలు ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు బ్రహ్మరథం పడుతున్నారని నందిగామ ఎన్డీయే అభ్యర్థిని తంగిరాల సౌమ్య, విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని చిన్నిలను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికై యార్లగడ్డను గెలిపించాలి

- టీడీపీ సీనియర్ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ

**గన్నవరం (చైతన్యరథం):** గన్నవరం నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధిగా అభివృద్ధి చెందాలంటే రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావును గెలిపించి గన్నవరం నియోజకవర్గానికి మరిన్ని సేవలు చేసే అవకాశం కల్పించాల్సిన అవసరం గన్నవరం నియోజకవర్గ ప్రజలపై ఉందని సీనియర్ టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్‌లోని ప్రఖ్యాత అభయాంజనేయస్వామి వారి ఆలయంలో గన్నవరం నియోజకవర్గ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఘన విజయం సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన కార్యాలయంలో ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు కలిసి స్వామి వారి చిత్రపటాన్ని,శేష వస్త్రాన్ని అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... 2019 నుంచి 2024 వరకు గన్నవరంలో కుంటిపడిన అభివృద్ధి తిరిగి కొనసాగాలి అన్నా... తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి యార్లగడ్డ వెంకట్రావు చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలు అయిన బ్రహ్మ లింగయ్య చెరువు అభివృద్ధి, ఏలూరు కాలవపై వంతెనల నిర్మాణం,



నియోజక వర్గంలో 15 వేల మంది అర్హులకు ఇళ్ళ స్థలాలు, మల్లవల్లి పారిశ్రామికవాడ అభివృద్ధి, గన్నవరంలో బహుళ జాతి ఐటి కంపెనీలు ఏర్పాటు, బందారుగూడెం వద్ద పోలవరం కుడి కాలువ నుండి ఏలూరు కాలువకు అనుసంధానం ద్వారా డెల్టాకు గోదావరి జలాలు తదితర అంశాలు పూర్తి కావాలి అంటే రాబోయే శాసనసభ ఎన్నికలలో యార్లగడ్డ వెంకట్రావు ను గెలిపించాల్సిన చారిత్రాత్మక అవసరం గన్నవరం నియోజకవర్గ ప్రజలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు వెనిగళ్ళ జ్ఞాన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం - వీపీఆర్

- ఉత్సాహంగా కలిగిరిలో ఎన్నికల ప్రచారం
- ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగిన వేమిరెడ్డి, కాకర్ల

**ఉదయగిరి (చైతన్యరథం) :** ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని నెల్లూరు పార్లమెంటు ఎన్డీయే ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తో కలిసి కలిగిరి మండల కేంద్రంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముందుగా కలిగిరి చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శాలువాలు పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. అనంతరం కాకర్ల సురేష్ తో కలిసి కలిగిరి పట్టణంలోని శ్రీకలుగోలమ్మ అమ్మవారిని దర్శించుకుని ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. చిరు వ్యాపారులను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ప్రతి దుకాణంలోకి వెళ్ళి వారితో ముచ్చటిస్తూ కరపత్రాలు అందిస్తూ ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విన్నవించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారుల నుంచి ప్రజల దాకా ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. అనేకమంది తమ సమస్యలను, వైసీపీ



ప్రభుత్వంలో పడుతున్న ఇబ్బందులను నేతల దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే రాజకీయాల్లోకి వచ్చామని, తాము గెలిచిన వెంటనే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు.

కలిగిరి ప్రాంతంలో ప్రజలు సాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గెలిచిన వెంటనే తప్పకుండా నీటి వసతి ఏర్పాటు చేస్తామన్నారు. వేమిరెడ్డి మాట ఇస్తే మర్చిపోవడం జరగదని, ఈ విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ వీడివెళ్లిపోయిన నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారు

- టీడీపీ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)
- పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం
- 50,51వ డివిజన్స్ లో ప్రచారం చేసిన శివనాథ్ , సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ (చైతన్యరథం) :** టీడీపీ, జనసేన పార్టీ వీడివెళ్లిపోయిన కొంతమంది రాజకీయంగా ఒంటరిగా మిగిలిపోతారు. పార్టీ లక్ష్యాలు, రాష్ట్ర సంక్షేమం, అధినాయకుల మాట పట్టించుకోకుండా.. వ్యక్తిగత ప్రయోజనాల కోసం మాత్రమే పార్టీలు మారిన నాయకులకి జనాలు బుద్ధి చెబుతారని టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) విమర్శనాస్త్రాలు సంధించారు. టీడీపీ, జనసేన నుండి వెళ్లిపోయిన ఏ నాయకుడు తమ పార్టీల నుంచి ఒక కార్యకర్తను కూడా వారితో తీసుకువెళ్లలేకపోయారన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో కేశినేని శివనాథ్ టీడీపీ, జనసేన బలపరిచిన బిజెపి అభ్యర్థి సుజనా చౌదరితో కలిసి బుధవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారం కొత్తపేట ప్రాంతంలోని 50వ, 51వ డివిజన్స్‌లో జరిగింది. 51వ డివిజన్ ఆంజనేయ వాగు సెంటర్ నుంచి ప్రారంభమైన ఇంటింటికి ఎన్నికల ప్రచారం కొండ ప్రాంతం మీదుగా నేహ్రూ బొమ్మ సెంటర్, కృష్ణవేణి హోల్ సేల్ క్లాత్ మార్చంట్స్ సెంటర్ దాటి..... 50 డివిజన్‌లో మహంతి పురం, ఐస్ ఫ్యాక్టరీ సందు, గొల్లపాలెం గట్టు, సాయి బాబు గుడి సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. పశ్చిమ నియోజకవర్గంలో కొండప్రాంతం ఎక్కువగా వుంది. ఎన్టీఆర్ జిల్లాలోనే పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి పరంగా చాలా వెనకబడి వుంది. అందుకే ప్రజలందరూ ఈ సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపించి...చంద్రబాబు ముఖ్యమంత్రిగా చేసేందుకు సంసిద్ధంగా వున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య, నీటి సమస్య అనేకం వున్నాయి. వాటన్నింటినీ బాధ్యత గల నాయకుడిగా సుజనా చౌదరి పరిష్కరిస్తారని తెలిపారు. ప్రజలకు టీడీపీ ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఈ పార్లమెంట్ నియోజకవర్గానికి పదేళ్లు ఎంపిగా వున్న ఓ వ్యక్తి...ఎలాంటి అభివృద్ధి చేయలేదు..ఇప్పుడు ప్రజలకి ఏమి చేశాడో చెప్పుకోవటానికి ఏమి మిగలేదని ఎద్దేవా చేశారు. అందుకే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మీద విమర్శలు చేస్తున్నాడని తెలిపారు. ఇలాంటి నాయకులకి ఇదే చివరి ఎన్నికలు కావాలన్నారు. అంతే కాదు పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి భారీ మెజార్టీ తో గెలవనున్నారని శివనాథ్ చెప్పారు..

అనంతరం సుజనా చౌదరి మాట్లాడుతూ.. పశ్చిమ నియోజకవర్గంలో చాలా సమస్యలు వున్నాయి. ఈ సమస్యలు వున్న నియోజకవర్గంలో తన పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా అభివృద్ధి చేస్తానని చెప్పారు. కేంద్రం, రాష్ట్రాన్ని అనుసంధానం చేసి ప్రత్యేకంగా ఈ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసుకోవటానికి ఈ అవకాశం భగవంతుడు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. త్వరలో లోకల్ మేనిఫెస్టో రిలీజ్ చేస్తానని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్ చార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టిడిపి పార్టీ అధికార ప్రతినిధి కె.నాగుల్ మీరా , రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, టిడిపి నాయకులు ఎమ్.ఎస్.బేగ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ పొట్టి శ్రీహరి, పశ్చిమ నియోజకవర్గ బిజెపి నాయకులు గొలగాని రవికృష్ణ, బిజెపి స్టేట్ మహిళ మీడియా ఇన్ చార్జ్ గాయత్రి, బిజెపి కొత్తపేట మండలాధ్యక్షుడు కంచుపిల్లి హరిబాబు , చిట్టినగర్ మండలాధ్యక్షుడు దేవిన హరిప్రసాద్, ఓ.బి.సి మోర్చా స్టేట్ కోశాధికారి బి.ఎస్.కె పట్నాయక్, 50వ డివిజన్ టిడిపి ప్రెసిడెంట్ కుంచం దుర్గరావు, 50వ డివిజన్ టిడిపి ప్రెసిడెంట్ కొప్పుల గంగాధర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్ చార్జ్ ఎస్. కిరణ్ , పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, 50వ డివిజన్ జనసేన పార్టీ ఇన్ చార్జ్ బత్తుల వెంకటేశ్వరరావు, 51వ డివిజన్ జనసేన పార్టీ ఇన్ చార్జ్ రెడ్డిపల్లి గంగతోపాటు టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి టీడీపీ కూటమితోనే సాధ్యం

- నియోజకవర్గంలో టీడీపీ నేత కొల్లు రవీంద్ర ఎన్నికల ప్రచారం



**మచిలీపట్నం (చైతన్యరథం):** గ్రామాల అభివృద్ధి టీడీపీ కూటమితోనే సాధ్యమని, పల్లె ప్రజలందరూ టీడీపీతోనే ఉన్నారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. రాష్ట్రాభివృద్ధి కోసమే తాము ఎన్డీయేతో పొత్తుపెట్టుకోవడం జరిగిందన్నారు. బుధవారం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గుండుపాలెం కృష్ణానగర్, రుద్రవరం, ఆర్.గొల్లపాలెం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్రకు స్థానిక ప్రజల నుంచి పెద్దఎత్తున మద్దతు లభించింది. ఈ నేపథ్యంలో ఇంటింటికి వెళ్లి టీడీపీ కూటమికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే టీడీపీ మినీ మేనిఫెస్టోలో రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికి అందిస్తా మన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి ప్రజల్ని ఉద్ధరిస్తానని నమ్మబలికిన జగన్... ప్రజల్ని నట్టేట ముంచేశారని అన్నారు. గ్రామపంచాయతీలకు చెందాల్సిన నిధులను దోచుకున్న జగన్... సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టారని అన్నారు. టీడీపీ హయాంలో గ్రామాలు పెద్దఎత్తున అభివృద్ధి చేయడం జరిగిందని, కానీ వైసీపీ ప్రభుత్వంలో కనీసం తట్టమట్టికూడా వేయాలేదన్నారు. నాడు గ్రామాల్లో మంచినీటి వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేయించి ప్రజల దాహర్తిని తీర్చా మన్నారు. నేడు వైసీపీ పాలనలో కనీసం తాగునీరు అందించలేని దుస్థితిలో ఉందన్నారు. నియోజకవర్గాన్ని వైసీపీ నేత పేర్నినాని దోచుకున్నారని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని విచ్చలవిడిగా అవినీతికి పాల్పడ్డారని అన్నారు. మట్టిసైతం వదలకుండా దోచుకున్నారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేర్ని నాని చేసిన అవినీతి మొత్తాన్ని బయటకు తీస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీకూటమితోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరుపుల ఆధ్వర్యంలో 100 కుటుంబాలు చేరిక



**కాకినాడ (చైతన్యరథం):** ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామానికి చెందిన 100 కుటుంబాలు వైసీపీని వీడి నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ అసెంబ్లీ అభ్యర్థిని వరుపుల సత్య ప్రభరాజా సమక్షంలో టీడీపీలో చేరారు. ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం స్థానిక టీడీపీ నాయకులు అమలాపురం నియో జకవర్గ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణ రాజు ఆధ్వర్యంలో రాయి సర్వా రాయుడు, పెరికిరెడ్డి శ్రీను, సత్సంశెట్టి దొరబాబు, కోనేటి సత్యనారాయణ, కోలుబోయిన సూరిబాబు, కూపాటి సత్తిరాజు, బొమ్మిడి రమణ, తలిశెట్టి రాజేష్, షేక్ నాగూర్, మద్దినాల గంగాధర్, స్వయంభారపు లక్ష్మణ మూర్తి, అడపా సుబ్బారాయుడు, బొకనాటి శ్రీను, ఎక్కుర్తి ప్రసాద్, రాయి గంగాచక్రం, గరగ సత్తిబాబు, గొర్ల గంగబాబు గార్లకు సత్య ప్రభ రాజా, టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా అహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో గ్రామ టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి పెరుగుతున్న వలసలు

- వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన 100 వైసీపీ కుటుంబాలు



**పామర్రు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాష్ట్రంలోని ప్రతి వర్గమూ నమ్ముతోందని పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా, మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాలశౌరి పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా మొవ్వ మండలం కాజా గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా 100 వైసీపీ కుటుంబాల టీడీపీ మరియు జనసేనలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రమంతా ఒకటే నినాదం మార్మోగుతోంది. తెలుగుదేశం రావాలి.. రాష్ట్రం బాగుపడాలి. ఎన్డీయే కూటమి గెలవాలి.. రాష్ట్రంలో ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలని నినదిస్తోంది. యువతకు ఉద్యోగాలు రావాలన్నా, ధరల బాదుడు పోవాలన్నా, కోతల్లేని కరెంటు సరఫరా జరగాలన్నా కూటమి గెలవాలని వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొనకళ్ల జగన్నాథరావు( బుల్లయ్య ), జనసేన నియోజకవర్గం ఇన్చార్జి తాడిశెట్టి నరేష్,మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వర రావు, కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, మండల కార్యదర్శి వీరంకి తులసీదాస్, బిజెపి నాయకులు కొల్లూరి రమేష్ బాబు, పోలన అశోక్ కుమార్, గ్రామ సీనియర్ నాయకులు తాతా నారాయణరావు, యార్లగడ్డ చందు, చందు యూత్,కృష్ణ యాదవ్, చింతపల్లి వెంకటేశ్వరరావు, కిషోర్, యార్లగడ్డ మోహన్‌రావు, నవీన్‌రెడ్డి, కొనకళ్ళ శ్రీనివాసరావు, వీరాంజనేయులు, బాల సుందరం, ఉప్పల సుబ్రమణ్యాం స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచులకు విలువలేని స్థితి కల్పించిన ఘనుడు జగన్‌రెడ్డి : వర్మ



**పిఠాపురం (చైతన్యరథం):** గ్రామాల్లో ఏ పని చేయలేని పరిస్థితుల్లో సర్పంచులందరికీ విలువ లేని స్థితి కల్పించిన ఘనుడు జగన్‌రెడ్డేనని మాజీ ఎమ్మెల్యే వర్మ మండిపడ్డారు. యు.కొత్తపల్లి మండలం పార్టీ అధ్వర్యంలో కొత్తపల్లి వైసీపీ సర్పంచ్ భవాని వారి మిత్రబృందం, నెంబర్స్ లక్ష్మి గౌరీ, 50 మంది వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే వర్మ వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ.. వీరంతా వైఎస్ఆర్సిపి పార్టీలో జగన్మోహన్ రెడ్డి పంచాయతీలో నిధులను కూడా పక్కదారి మళ్లించి, కనీసం శానిటేషన్ చేయడానికి కూడా నిధులు లేకుండా చేసి, సర్పంచులు అందర్నీ కూడా అప్పులు పాలు చేసి, ఈరోజు సర్పంచ్లు ఎవరికి కూడా విలువ లేకుండా చేసి గ్రామంలో ఒక చిన్న పని చేయాలంటే చేయలేని పరిస్థితుల్లో సర్పంచ్లందరికీ అగౌరవం కల్పించిన నాయకులు జగన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి నాయకుడి దగ్గర ఉండి కంటే పరిపాలన దక్షుడైన చంద్రబాబు దగ్గర పనిచేయడం కరెక్ట్ అని, గ్రామాల అభివృద్ధి చెందాలంటే ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరారని ఆయన తెలిపారు. దీంతో కొత్తపల్లి గ్రామం అంతా కూడా బలోపేతం అవుతుందని, పొత్తులో భాగంగా ఏదైతే జనసేన పవన్ కళ్యాణ్‌కి సీట్ ఇచ్చారు మనం ఆయనని భారీ మెజార్టీతో గెలిపించవలసిన బాధ్యత మనందరి మీద ఉందని.. ఎవరికీ కష్టం వచ్చినా నేను ముందుంటాననీ ఎవరు ఇబ్బంది పడవలసిన పనిలేదు మనందరం కలిసి పవన్ కళ్యాణ్‌ని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి సత్యానంద రెడ్డి, గాది రాజబాబు సురాడ రాజు, వేమగిరి రాంబాబు, దుల్ల సత్తిబాబు, కుక్కల రామకృష్ణ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి వ్యాయామం అవసరం..
# ఏపీకి చంద్రబాబు సీఎం కావడం అంతే అవసరం

**– కానూరు వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో వాకర్స్‌తో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**

విజయవాడ తూర్పు (చైతన్యరథం): మంచి ఆరోగ్యానికి వ్యాయామం ఎంత అవసరమో మన రాష్ట్రానికి చంద్రబాబునాయుడు సీఎం కావడం అంతే అవసరమని జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ అన్నారు.

బుధవారం ఉదయం కానూరులోని వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలోని మైదానంలో వాకర్స్‌తో గద్దె రామ్మోహన్ మాట్లాడారు. వారితో వాకింగ్ చేస్తూ చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలకు రాష్ట్రానికి జరిగిన మేలు గురించి తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవాల్సిన అవసరాన్ని వారికి వివరించారు. వాకర్స్ కూడా చంద్రబాబు నాయుడికే మా మద్దతు అంటూ గద్దె రామ్మోహన్‌కు హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే అభివృద్ధికి, వైఎస్సార్సీపీ అంటే విధ్వంసం, అరాచకానికి చిరునామాగా మారాయని అన్నారు. చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఎంతో సంతోషంగా ఉందని, వైఎస్. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి విధ్వంసంతోనే పాలన మొదలైందని, ఆ విధ్వంసం, అరాచకాలతోనే ఐదు సంవత్సరాల పాలన సాగిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదన్నారు. అమరావతి రాజధానిని మారుస్తానని ప్రకటన చేసిన రోజు నుంచి అభివృద్ధి అనే మాటే లేదన్నారు. అమరావతే కాకుండా అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి లేదన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో రోజుకు వెయ్యి నుంచి 2 వేలు రూపాయలు సంపాధించిన భవన నిర్మాణ, ఆటో డ్రైవర్లు ఇప్పుడు రోజుకు రూ. 200లు సంపాదన కూడా లేదన్నారు. చిరు వ్యాపారులకు వ్యాపారాలు లేక జీవనోపాధి కూడా కష్టంగా మారిందన్నారు. ఇసుక లేకపోవడం వల్ల భవన నిర్మాణ రంగం



ఢీలాపడిందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేసి తెలుగుదేశం ప్రభుత్వాన్ని మళ్ళీ ఏర్పాటు చేసుకుని రాష్ట్రాన్ని మళ్ళీ అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. చంద్రబాబునాయుడును మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుని రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి విషయాల్లో నెంబరు వన్గా మన రాష్ట్రాన్ని నిలుపుకుందామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) లకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా గద్దె రామ్మోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో పొట్లూరి సాయిబాబు, యార్లగడ్డ రూప్కుమార్, ముమ్మనేని ప్రసాద్, కమ్మిలి సాయిబాబు, మోటూరి బుచ్చిబాబు, కొండపల్లి లక్ష్మీ ప్రసాద్, రామారావు, ఎం. నారాయణ తదితరులు ఉన్నారు.

## గత ఐదేళ్లుగా ఇబ్రహీంపట్నాన్ని బూడిదపట్నం చేసిన వైసీపీప్రభుత్వం

**- ఎన్నికల ప్రధానాధికారికి టీడీపీ నేత దేవినేని ఉమ ఫిర్యాదు**

అమరావతి (చైతన్యరథం): ఇబ్రహీంపట్నం పేరును బూడిదపట్నం చేశారని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) వచ్చిన తర్వాత కూడా అడ్డగోలుగా పందికొక్కుల్లా వైసీపీ నాయకులు బూడిద దోచుకోవడమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారని, తాగే నీటిలో సైతం బూడిద పడడంతో అనారోగ్య బారినపడి శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి, టీడీపీ నేత దేవినేని ఉమామహేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతిలోని సచివాలయంలో ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి బూడిద దోపిడీని అరికట్టాలంటూ ఫిర్యాదు చేసిన అనంతరం దేవినేని ఉమా మాట్లాడుతూ బూడిద దోపిడీని తక్షణమే అరికట్టి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఆసుపత్రుపాలై ఇబ్బందులు పడుతున్నారని ఒక కానిస్టేబుల్ కే స్వయంగా బూడిద కళ్ళల్లో పడి యాక్సిడెంట్ జరిగి గొల్లపూడి ఆంధ్ర ఆసుపత్రిలో ట్రీట్మెంట్ తీసుకున్నారని చాలామంది బూడిద కళ్ళల్లో పడి యాక్సిడెంట్ల బారిన పడుతున్నారని.. వీటన్నిటిపై చర్యలు తీసుకొని బూడిద దోపిడీని ఆపమని సీఈఓ గారిని కోరడం జరిగిందని ఆయన తెలిపారు. వీటీపీఎస్ యాజమాన్యం కూడా పట్టించుకోని పరిస్థితిని చక్కదిద్దాలని గతంలో నేను కూడా ఎన్నో పర్యాయాలు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందని అయినా బూడిద దోపిడీ ఆగలేదని వీటిపై వెంటనే స్పందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడమని తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు.



## వైకాపా పాలనలో కుదేలైన నిర్మాణ రంగం



**- జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ**

విజయవాడ తూర్పు (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి నియంతపాలనతో తప్పుడు నిర్ణయాలతో ఇసుకకు కృత్రిమ కొరతను సృష్టించారని, ఫలితంగా నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతిందని జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు.బుధవారం రాత్రి 11వ డివిజన్ పటమట వీరపనేని ప్లాజా ఏరియాలో జనసేన, బి.జె.పిలు బలపరిచిన తెదేపా అభ్యర్థులు గద్దె రామ్మోహన్, కేశినేని శివనాథను గెలిపించాలని కోరుతూ జిల్లాపరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి వెళ్ళి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందించే సంక్షేమ పథకాలను వివరస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే తమ జీవితాలు మారతాయని, రాష్ట్రం బాగుపడుతుందని, అమరావతి రాజధాని కొనసాగుతుందని ప్రజలు నమ్ముతున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాజధానిగా అమరావతి కొనసాగుతుందని, తద్వారా విజయవాడ నగరానికి పూర్వ వైభవం వస్తుందన్నారు. జగన్ మోహన్ రెడ్డి 5 సంవత్సరాల పాలనలో ఇసుకను బంగారంలాగా ఇతర రాష్ట్రాలకు అక్రమంగా అమ్ముకుని వైకాపా వారి జేబులు నింపుకుంటున్నారని, ఫలితంగా కార్మికులకు పనులు లేకుండా పోయాయన్నారు. కార్మికులకు పనులు లేకపోవడంతో చిరు వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయని చిన్న చిన్న టిఫిన్ బళ్ళు కూడా కష్టంగా నడుస్తున్నాయన్నారు. విజయవాడలో వైకాపా నాయకులు గంజాయి విక్రయాలను ప్రొత్సహించి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మార్చారన్నారు. అరాచక పాలనను కూలగొట్టేందుకు, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగేందుకు రెంటు ఓట్లు సైకిల్ గుర్తు వేసి ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్, ఎం.పిగా కేశినేని శివనాథ్ ను గెలిపించాలని గద్దె అనురాధ అన్నారు.

## పామర్రును టీడీపీకి కంచుకోటగా మారుస్తాం

**- తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం**

**- ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని వర్ల విశ్రమ పిలుపు**

పామర్రు (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా నడిచే చంద్రబాబు ఆధ్వర్యంలోని ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ప్రజలంతా కంకణబద్దులై పని చేయాలని పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా సతీమణి వర్ల విశ్రమ పిలుపునిచ్చారు. ఈ మేరకు తొట్లవల్లూరు మండలం తొట్ల వల్లూరు, రజక పేట, తోట వారి బజారు అంబేద్కర్ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పేదల జీవితాల్లో వెలుగులు నిండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి. జగన్ రెడ్డికి బాదుడు, ధరల మోత, ఛార్జీల వాత తప్ప సంపద సృష్టించడం చేతకాదు. మహిళలకు కనీసం రక్షణ లేదు. బటన్ నొక్కి రూ.10 ఇస్తూ ధరలు పెంచి రూ.100 లాక్కుంటున్నాడు. అదేదో తన జేబులో నుండి ఇస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. జగన్ రెడ్డిని గద్దె దించి.. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వాన్ని, మహిళా పక్ష పాత నాయకుడిని ఎన్నుకుంటామని, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరేసి తీరుతామని వర్ల విశ్రమ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి రాష్ట్ర దాసరి సాధికార కమిటీ కన్వీనర్ తుపాకుల అప్పారావు రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు చింతపల్లి వెంకటేశ్వరరావు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లుక్కా రేణుకారావు తోట్లవల్లూరు గ్రామ



అధ్యక్షులు గోరిపర్తి గోపయ్య ప్రధాన కార్యదర్శి వల్లూరు రాంబాబు జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎం ఎం దౌల మండల రైతు అధ్యక్షుడు నక్కలపూడి మురళి చిరుమామిళ్ల మోహన్ మంజు తటుకూరి రమణ తోట సాయిబాబు రజక నాయకులు వల్లూరు రాంబాబు నీలాపు సురేంద్ర వల్లూరు రమేష్ కాగితాల తిరుమలరావు తెలుగు నాని జోజీ జిల్లా మహిళా అధికార ప్రతినిధి మైనేని ఇందిర ఇడుపుగంటి లక్ష్మీ శ్రీ జుజ్జవరపు పద్మజ గోలి చిన్ని చలసాని దివ్య నేతాజీ డొక్కు శివ శంకర్ చిన్నారి లీగల్ సెల్ దగాని సత్యనారాయణ వల్లూరు అశోక్ షేక్ సలాం పాము లంక గ్రామ అధ్యక్షులు పాముల ప్రకాష్ ఉయ్యూరు సురేష్ వల్లూర్ అశోక్ గారు ఉయ్యూరు చిట్టిబాబు శ్రీనివాసరావు జనసేన మండల ఉపాధ్యక్షులు తోట గోపీనాథ్ ఈడుపుగంటి భార్గవ్ గ్రామ అధ్యక్షులు వినయ్ గ్రామ నాయకులు పాగోల రాజేష్ దేవరపల్లి అనిల్ నాగేశ్వరరావు తదితరు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రంలో ఇక వైకాపా పనైపోయింది

**- రాష్ట్రాభివృద్ధి... నగరాభివృద్ధి కూటమితోనే సాధ్యం**

**- 36వ డివిజన్ ప్రచారంలో ఆదిరెడ్డి... హితేష్**

రాజమహేంద్రవరం (చైతన్యరథం) : జగన్ నియంత పాలన కారణంగా ప్రజల్లో గతంలో ఎప్పుడూ చూడని అసహనం కనిపిస్తోందని.. ఇక వైకాపా పనైపోయిందని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ – జనసేన – బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి తనయుడు దగ్గుబాటి హితేష్ చెంచురామ్ పేర్కొన్నారు. స్థానిక 36వ డివిజన్ తుమ్మలోవలో మాజీ కార్పొరేటర్ తంగెళ్ళ బాబీ ఆధ్వర్యంలో నగర టీడీపీ ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య తదితరులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆ ప్రాంతంలోని ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సూపర్



సిక్స్ మ్యానిఫెస్టో, రాజమండ్రి అభివృద్ధి కోసం ఇటీవల విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రజలకు అందచేసి తనను ఎమ్మెల్యేగా, దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలిపించాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏపీని దారుణంగా దెబ్బతీసిన వైసీపీకి ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాకూడదని వ్యాఖ్యానించారు. ఐదేళ్ల పాలన మొత్తం చేదు, కారంతో జగన్ నింపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల తర్వాత సమాజంలో జగన్‌కు స్థానం లేకుండా పోతుందని... కూటమి ప్రభుత్వం విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చరిత్రలో బకాసురుడిని చూశామని.. జగన్ పాలన అంతకుమించి ఉందని మండి పడ్డారు.

అధికారంలోకి వచ్చిన తరువాత ఈ గడ్డపై పుట్టిన ప్రతీ ఒక్కరికీ మేలు చేస్తామన్నారు. మన ప్రాచీన నగరాన్ని టూరిజం హబ్ తీర్చిదిద్దుతామన్నారు. నేరాల నియంత్రణ కు ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేస్తామన్నారు. క్రీడా కారుల కోసం మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు వచ్చేలా చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రానున్న ఎన్నికలలో ప్రజలు ఓటు అనే ఆయుధంతో వైసీపీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.


జగన్ బాదుడే...
బాదుడు!
APCPDCL
ELECTRICITY BILL
CUM NOTICE
ఈ నెల మీ కరెంట్ బిల్లు ఎంత వచ్చింది?
బిల్లు ముట్టుకుంటే షాక్ కొట్టిందా?
షాక్ కొడితే మీ కరెంట్ బిల్లును సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ పై
#NakuShockKottindhi
హ్యాష్ ట్యాగ్ తో షేర్ చేయండి.